తెలుగులో
వెలువడుతున్న
ఏకైక హాస్య
మాస పత్రిక

# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక


జూలై-2022
వెల: రూ.20




ముళ్లపూడి
సింగిల్ పేజీ హాస్య కథల పోటీలో
గెలుపొందిన కథలతో
అనుబంధం

నవ్వులాట

నఖే నఖే సరస్వతీ...








# బాపు బొమ్మల కొలువుకి 60 ఏళ్లు

బాపు చిత్రకళాప్రదర్శనలు మన తెలుగు రాష్ట్రాల్లోని..
కొన్ని కొన్ని మహానగరాలు, మారుమూల గ్రామాలూ...
లండన్ లాంటి విదేశీ కళా సంస్థల్లోనూ జరిగాయి...
ఆ మాట కొస్తే 'ప్రతీ తెలుగులోగిలీ.. బాపు బొమ్మలకొలువే' అన్నారు
శ్రీరమణగారు.
ఇలా బాపు గారి మొదటి బొమ్మల కొలువు షష్టిపూర్తి అయింది...
అంచేత...

**జూలై 22-23-24 తేదీలలో హైదరాబాద్, రవీంద్రభారతిలో (కళాభవన్)**
**60 ఏళ్ల పండుగ చేసుకుందాం!!**

ఆ సందర్భంగా... టీవీలో ప్రసారమైన బాపు గారిపై లఘుచిత్రాలు, బాపుసినిమాలో
చిత్రాల్లోని సుందరమైన ఘట్టాలు, ఎందరో ప్రముఖులకి వేసిన ముఖచిత్రాలు,
కవులకి వేసిచ్చిన కళాత్మకచిత్రాలు, నవలా ముఖ చిత్రాలు... ఆయా పబ్లికేషన్
సంస్థల, కవుల సౌజన్యానుమతులతో.. మళ్లీ బొమ్మలకొలువు పెట్టుకుందాం!

**హాస్యానందం , అక్షజ్ఞ పబ్లికేషన్స్ , తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ**
**సంచాలకులు శ్రీమామిడి హరికృష్ణ గారి సహకారంతో**

ఈ బొమ్మల కొలువు నిర్వహించబోతున్నందుకు ఆనందిస్తున్నాం!
శ్రీ బాపు గారి కుటుంబ సభ్యుల నుంచి కూడా బొమ్మలు సేకరించి
ఈ బొమ్మల కొలువు నిర్వహిస్తాం!
ఈ సందర్భంగా ఇంకా మిత్రులు ఎవరికైనా బాపుగారు వేసి ఇచ్చిన
బొమ్మలు, ఇచ్చిన ఒరిజినల్స్ గానీ ప్రింట్ అయిన బొమ్మలు గాని అందించి
సహకరించవలసిందిగా బాపు గారి అభిమానులందరినీ కోరుతున్నాం!

Contact Details:
8341450673, 8712729057,9849630637

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్యమాస పత్రిక

# హాస్యానందం

నవ్వుకు కారణం
ఆనందం!

**జూలై-2022**

**20వ సంవత్సరం**

**217 వ సంచిక**

*Publisher& Editor-*
*Ramu.P*

*Full Pillar* :
Bnim

*Cartoon Feature Editor*:
Bachi

*D.T.P*:
P. Ramalakshmi, 9440304993

*Digital Media Director:*
Surya

*Well Wishers:*
Dr.K.V.Ramanachary, *(I.A.S.Retd)*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Dr.V.V.Rama Kumar
Gudibandi Venkata Reddy



ముఖచిత్రం: కృతిశెట్టి

కార్టూన్: రామ్‌శేషు

*Prize Sponsers*
K.V.V.Satyanarayana,
VisweswaraRao
*Cartonist* JSR
K.Sundaresayya&
Satyavathi
J.Nageswara Rao

**సంవత్సర చందా-రూ.300/-**
(పోస్టల్ చార్జీలతో)

**2 సంవత్సరాల చందా-రూ.500/-**
(పోస్టల్ చార్జీలతో)

**జీవిత చందా- రూ.5000/-లు**

*Creative Team*
Dayakar
Kandlakunta SarathChandra
Vadlamannati Gangadhar
Krishna
GopalKrishna
Venkat
Ramsheshu
Sangram
Nagisetty

Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**

email:
**hasyanandam.mag@gmail.com**
web:
**www. hasyanandam.com**

**Hyderabad & Secunderabad Distributor:**
M.Panduranga,
**Risingsun News Agency**
Abids, Hyderabad.
Cell. 9666680857.

గమనిక:

ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.

**Smile in Every Page...Satisfaction in Every Smile**

# ఎక్కడెక్కడ ఏమేమున్నాయి?...


## కథలు...

ఎక్కడమ్మా కోడలా? -డా॥చివుకుల పద్మజ -14

దొంగల్ని పట్టించిన బామ్మ -పసుమర్తి పద్మనాభం -36

ఫ్చ్.... -'అభిమన్యు' -40

## శీర్షికలు

ఈనెల ప్రోత్సాహక బహుమతులు -8

నవ్వించే రాగాలు -ఎన్.పి.ఎస్.రావు, విట్టుబాబు -10

నవ్వులాట -గాంధీ మనోహర్ -11

ఫన్‌పంచ్ -గుండు సుదర్శన్ -12

తర్కారావు కథలు -గంగాధర్ వడ్లమన్నాటి -18

'క్రోక్విల్' జర్నీ -శంకు -35

## సీరియల్

ఇందు చందు-నవ్వులవిందు -కండ్లకుంట శరత్‌చంద్ర -46

## కార్టూన్ శీర్షికలు

గీతలో సామెత -డా॥ పూతేటి -4

అబ్బాయి పెళ్ళి -జయదేవ్ -16

నెలనెలా నవ్వుల వెన్నెల -38

మాటల్లేవ్... -45

ఈ నెల ప్రత్యేకం
'నఖే నఖే సరస్వతి' -పి.పి.నాయుడు 42

వన్'వేలు...
వాట్సప్, ఫేస్‌బుక్- బిట్స్
కండ్లకుంట శరత్‌చంద్ర









## ఈ సంచికలో కార్టూనిస్టులు

- జయదేవ్
- రామకృష్ణ
- మల్లిక్
- సరసి
- గాంధీ
- శర్మ
- రామ్‌శేషు
- డా॥ పూతేటి
- తోపల్లి ఆనంద్
- సురేంద్ర
- ఉత్తమ్
- ప్రేమ్
- టి.ఆర్.బాబు
- శంబంగి
- ప్రసిద్ధ
- గౌతమ్
- రంగాచారి
- ఎమ్.ఎ.రవూఫ్
- డి.శంకర్
- సునీల్
- పెండేల
- ప్రసాద్ కాజ
- నాగిశెట్టి
- క్రిప్
- సీతారామ్
- వరప్రసాద్
- రవిశర్మ
- మోహన్ కుమార్
- భగవాన్
- వనజ
- బాలకృష్ణ
- ముత్యాలరావు
- దొరశ్రీ
- చక్రవర్తి
- శేఖర్‌బాబు

## గీతలో సామెత

Dr. Putheti






ముళ్లపూడి సింగిల్ పేజీ హాస్యకథల పోటీలో బహుమతి పొందిన కథలతో అనుబంధ పుస్తకం 19 నుండి 34 వరకు

## హాయ్...సానందంగా...



**హాస్యానందం అభిమానులకు...**
**ఆప్తులకు... హాస్యప్రియులకు**
**సన్నిహితులకు హాస్యాభివందనాలు!**

**కాలం!...** చాలా విలువైనదే కాదు... చాలా సమస్యలకు పరిష్కారం చూపేది కూడా! సమస్యలు, కష్టాలు, బాధలు ఇవన్నీ అందరికీ పరిచయమైన పరిస్థితులే... అయితే 'తమకి మాత్రమే ఈ కష్టాలు ఎందుకొస్తున్నాయిరా భగవంతుడా...' అని అనుకుంటూ, క్షణికా వేశంలో ఏ నిర్ణయాలు తీసుకోకూడదు! ఇక్కడే మనం విజ్ఞతతో ఆలోచించాలి! ఈ సమస్యలనేవి మనకొక్కరికే కాదు, లోకంలో అందరికీ ఎదురయ్యేవే... ఒకోక్కరికీ ఒకో విధంగా! అయితే అలాంటి పరిస్థితుల్లో మనం డీలా పడిపోకుండా మనోధైర్యంతో పరిష్కారమార్గం వెతుక్కుంటూ ముందుకెళ్లడమే మనం చేయాల్సిన పని! మనమేదైనా వాహనం మీద ప్రయాణం చేస్తున్నప్పుడు ఆ వాహనం చెడిపోవడం జరిగితే దాన్ని అక్కడే వదిలేయం కదా? రిపేరు చేయించి ముందుకు సాగుతాం! జీవితం అంతే! కాకపోతే ఏదైనా సమస్య వస్తే ముందుగా కావల్సింది సహనం, ధైర్యం, సమయం!... కష్టాలు, సమస్యలు రాగానే మనం చేసే రెగ్యులర్ పనులు పక్కన పడేయకుండా, మరింత ఉత్సాహంగా ఆ పనులు చేస్తూ, ఆ బాధలని మరుగున పడేయడానికి ప్రయత్నం చేయాలి... ఇక పరిష్కార మార్గాలు, మనకు ఆప్తులయిన వారితో చర్చించి సలహాలు, సహాయం తీసుకోవటం కొంత వరకు సేద తీరుస్తుంది. కొంతమంది 'నా బాధ నీకేం తెలుసు? నీకే ఇలా అయితే తెలుస్తుంది' అంటుంటారు. ఇదీ తప్పే! ఉపశమనం కోసం చెప్పే ఆ సాంత్వన మాటలు చేప్పేవారిని అవమానించటమే అవుతుంది.

చెప్పొచ్చేదేమిటంటే ఈ కష్టాలు, సమస్యలు మనకే కాదు... ఇంచుమించు అందరికీ ఉంటాయి... మనోనిబ్బరంతో ముందుకెళుతూ 'వాటి'ని అధిగమిస్తూ... రాబోయే మంచి కాలం కోసం ఆశతో ఎదురు చూద్దాం!
అందరూ హాయిగా... ఆనందంగా... ఆరోగ్యంగా...
ఉండాలని కోరుకుంటూ.....

Ramu.P



**✦ ఆర్.ప్రమిలారాణి, బెంగళూరు**

తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం సభలో జరిగిన బహుమతి ప్రదానోత్సవం ఫోటోలు చూస్తే ఏదో ప్రభుత్వం నిర్వహించే అవార్డుల సభలా అనిపించింది. ఇంత గ్రాండ్‌గా నిర్వహిస్తున్న మీకు, అండ దండలు అందించే అందరికీ అభినందనలు. హాస్యానందం కార్టూనిస్టులకు ఒక కల్పవృక్షం అన్న దాంట్లో ఏమాత్రం సందేహం లేదు! మీ కృషికి మరోసారి అభినందనలు!

**✦ ఎమ్.వి.గోపాల్, తిరుపతి**

హాస్యానందం జూన్ సంచికలో ప్రచురించిన 'కొస మెరుపు కథ' సూపర్! కొసమెరుపుకు కొత్త అర్థం చెప్పిన రచయిత సునిశిత దృష్టికి అభినందనలు. కథల ఎంపికలో న్యాయ నిర్ణేతల సమర్థింపు ఎలా ఉంటుందో కళ్లకు కట్టినట్లు రాసారు. అలాగే అక్షయ తృతీయ నాడు మనవాళ్ళు చేసే హడావుడి, దుకాణాలు చేసే ట్రిక్‌లు అక్షరాల్లో దృశ్యాన్ని చూపించారు రచయిత. ఇక ఈ సంచికలో ప్రముఖ కార్టూనిస్టు గోపాలకృష్ణగారి ఫన్ ప్రశ్నలకి గుండు'గారి పంచ్ సమాధానాలు సూపర్.







**✦ ఆర్.భార్గవ్, రాజమండ్రి**

**జూన్** హాస్యానందంలో హాయ్ సానందంగా'లో చెప్పినట్లు 'అనవసరమైన సలహాలు ఇవ్వకుండా, మన వ్యక్తిత్వాన్ని కాపాడుకుందాం' అన్న మాటలు నూరు శాతం నిజం! నేనూ చూస్తుంటాను. కొంతమంది మనం ఏ పని చేసినా ఇలా చేస్తే బాగుండేది కదా అంటారు. నా పని నాకనుగుణంగా నేను చేసుకుంటాను గానీ... ఎవరికో నచ్చినట్లు చేయడమేమిటండీ... ఈ పేజీ పది కాపీలు జిరాక్స్‌లు తీసి మావాళ్ళకందరికీ పంచాను. చూద్దాం ఏమైనా మారుతారేమో!

**✦ హెచ్.పద్మజ, నెల్లూరు**

**తె**లుగు కార్టూనిస్టుల దినోత్సవ చిత్రమాలిక బాగుంది. ఇంతమంది కార్టూనిస్టులు ఒకే వేదిక మీద బహుమతులు తీసుకోవటం కన్నుల పండుగగా అనిపించింది. ఈ యేడాది ఈ సభలో నేనూ పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఫీలయ్యాను. ప్రతి సంవత్సరం మే, 20న రావాలని నిర్ణయించుకున్నాను. ఇక పత్రిక నిర్వహణలో మీరు చేస్తున్న కృషి, కార్టూనిస్టులు, రచయితలకు మీరు ఇస్తున్న ప్రోత్సాహం అభినందనీయం! ఇంకొన్ని పేజీలు పెంచితే బాగుంటుందేమో చూడండి!

హాస్యానందం ఇలాగే మేము గర్వపడేలా మున్ముందు కూడా వెలువడాలని మా ఆకాంక్ష!



# హాస్యానందం సౌజన్యంతో కార్టూన్ పోటీలు

ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీబాచిగారు,
తమ తల్లిగారు
శ్రీమతి అన్నం భాగ్యవతి(బాచి)గారి
స్మారకార్థం
ఈ కార్టూన్ పోటీలు నిర్వహిస్తున్నారు.




శ్రీమతి అన్నం భాగ్యవతి స్మారక పురస్కారం

| | |
|---|---|
| మొదటి బహుమతి | రూ.5000/-లు+ మెమెంటో+ సర్టిఫికేట్ |
| రెండవ బహుమతి | రూ.3000/-లు+ మెమెంటో+ సర్టిఫికేట్ |
| మూడవ బహుమతి | రూ.2000/-లు+ మెమెంటో+ సర్టిఫికేట్ |

పాల్గొన్న వారందరికీ సర్టిఫికేట్లు.




హాస్యాభిమాని, కార్టూనిస్టులు
శ్రీఎస్.వి.రమణ,(హైదరాబాద్)గారు
తమ తల్లిదండ్రులు
శ్రీసోమయాజుల శివరామయ్య, శ్రీమతి హైమవతి గార్ల
స్మారకార్థం ఈ కార్టూన్ పోటీలు నిర్వహిస్తున్నారు.

| | |
|---|---|
| మొదటి బహుమతి | -రూ.2500/- & మెమెంటో+ సర్టిఫికేట్ |
| రెండవ బహుమతి | -రూ.1500/- & మెమెంటో+ సర్టిఫికేట్ |
| మూడవ బహుమతి | -రూ.1000/- & మెమెంటో+ సర్టిఫికేట్ |

**ముఖ్య గమనిక:**

- ఈ కింది మెయిల్‌కి కార్టూన్లు పంపవలెను!
  sreedhar.annam@yahoo.in
- రెండు పోటీలకు విడివిడిగా కార్టూన్లు పంపవలెను.

**ఒక ప్రముఖ కార్టూనిస్ట్‌కి సన్మానం**


ఆగష్టు 15న నిర్వహించబడే సభలో సగర్వంగా బహుమతులు అందజేస్తాం! తరువాత పోస్ట్‌లో పంపడం జరగదు!
వివరాలు హాస్యానందం ఆగష్టు సంచికలో తెలియజేస్తాం!

**కార్టూన్లు చేరవలసిన ఆఖరు తేదీ : 20-07-2022**

# ఈ నెల ప్రోత్సాహక బహుమతులు




మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో **కార్టూన్ ఇష్టులు శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు** ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి **ఒక మంచి కార్టూన్‌కి రూ.1000/-లు** బహుమతిగా ఇస్తున్నారు.




**ప్రముఖ చిత్రకారులు**
**శ్రీ జె.నాగేశ్వరరావు గారు** ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి **ఒక మంచి కార్టూన్‌కి రూ.500/-లు** బహుమతిగా ఇస్తున్నారు.









కార్టూన్‌ని ప్రాణంగా ప్రేమించిన **శ్రీమతి వాగ్దేవి జ్ఞాపకార్థం** కార్టూన్ కళని ఆరాధిస్తున్న కార్టూనిస్ట్‌లకు **వాగ్దేవి పురస్కారం**- ప్రతినెలా ఒక కార్టూనిస్ట్‌కి **1000 రూపాయలు & ప్రశంసాపత్రం** **శ్రీ వాగ్దేవి విశ్వేశ్వరరావు గారు** అందజేస్తున్నారు.


ఈ నెల పురస్కార గ్రహీత **–శేఖర్‌బాబు**







**కార్టూనిస్ట్ శ్రీ జె.ఎస్.ఆర్.**
(జె.శ్రీరామచంద్రమూర్తి గారు)
వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం
కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలని
హాస్యానందంకు వచ్చిన కార్టూన్లోంచి
**ఒక మంచి కార్టూన్‌కి**
**ప్రతినెలా 500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.







కార్టూనిస్టులపై ప్రేమతో, వాత్సల్యంతో
**శ్రీకుప్పచ్చి సుందరేశయ్య,**
**శ్రీమతి సత్యవతి వార్లు** (కోవూరు)
కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే
సదుద్దేశంతో హాస్యానందంకు వచ్చిన
కార్టూన్లోంచి ఒక మంచి కార్టూన్‌కి
**ప్రతినెలా 500 రూపాయలు**
**బహుమతిగా ఇస్తున్నారు.**






రామకృష్ణ ఫౌండేషన్
సమర్పించు కార్టూన్



# నవ్వించే రాగాలు

## RRR చిత్రంలోని నెత్తురు మరిగితే ఎత్తర జండా– పాటకు పారడి

**-ఎన్.పి.ఎస్.రావు, న్యూజిలాండ్**

**క్యా**టరింగులలో వంటలు చేస్తూ...
గరిటెలు విదిలించిన
పోటుగాళ్ళ లాంటి వంట వీరులను తలచుకుంటూ...
బియ్యం ఉడికితే దించర అండా
కూరలు నింపరా మూకుడు నిండా
బియ్యం ఉడికితే దించర అండా
కూరలు నింపరా మూకుడు నిండా
ఏ... అండా... కుండ... కత్తి పీట...
కొత్త చేట తేరా కోడి!
వంక లేని కోడి ఒంగోలు కోడి
రుసి గల కోడి సిరిసిల్ల కోడి
ఎల్లా పట్టావ్ కోడి హెచ్చైన కోడి
రాతి లాగా ఉంటది రాయలసీమ కోడీ...
**॥బియ్యం ఉడికితే దించర అండా॥**
సుయ్యా సుయ్యా... ఉల్లే వేగింది లే...
ఘాటూ ఘాటూ గుండెల కెగ తన్నేనే
ఉప్పూ కారం బాగా వెయ్యాలనే..
అరె కూరా కంతా సిద్ధంగా ఉందిలే
ఇప్పుడు కాకుంటే ఇంకెప్పుడు ఉడకాలా?
నోట్లో నీళ్ళయితే మహా తప్పక ఊరాలా?
మోతా మోతా... తిరగా మోతా...
పోరా పోయి తేరా కోడి...
కస గల కోడి కలకత్తా కోడి
మజా అయిన కోడి గుజరాతీ కోడి
కత్తి పెట్టి కొయ్యరా చిత్తూరు కోడి
తీరుగా ఉన్నదీ తిరునల్వేలి కోడీ...
**॥బియ్యం ఉడికితే దించర అండా॥**
పట్టూ..పట్టూ.. పట్టూ.. పట్టూ
పట్టూ..పట్టూ.. పట్టూ.. పట్టూ
పట్టూ..పట్టూ.. పట్టూ.. పట్టూ
పట్టూ..పట్టూ.. పట్టూ.. పట్టూ
పట్టర పట్టూ గరిటే చేపట్టరా
కట్టర కట్టూ లుంగీ ఎగ గట్టరా..
చొక్కా చేతులు మడిచీ పై కెత్తరా
మన ఒక్కో చెయ్యీ వంటను చేసిపెట్టురా
చూడర సుబ్బయ్య గెస్టు లోచ్చీనారయ్యా
కమ్మగ వంటంతా చేసి పెట్టంగ రారయ్యా..
ఆశ దోశ..అప్పడం..వడా..గారే కూరే.. కోడీ
పందెమేసే కోడి పంజాబీ కోడి
తక్కువుడుకు కోడి టంగుటూరి కోడీ
పర పర కొయ్యీ పలనాటి కోడీ..
విందు గ మారదా వీర మరాఠా కోడీ..
బియ్యం ఉడికితే దించర అండా
కూరలు నింపరా మూకుడు నిండా
ఉడుకు..ఉడుకు..ఉడుకు.
ఉడుకు..ఉడుకు..ఉడుకు.

# టీశతకం

**-విట్టుబాబు**

నీలో ఫ్లోరైడు గలదు
నీలో ఫ్లైవనాయిడుండు నిలుపును గుండెన్
'ఫ్లూ'లిక దరి జేరవులే
నీలోన గల థియనైను నెచ్చెలి లే 'టీ'. **48**

నీచే నామ్లత పెరుగున్
నీచే నిక క్రుంగుబాటు, నిద్రయు రాదే!
నీచే నాకలి తగ్గును
నీచే నష్టములు గలవు నిజమేలే 'టీ'. **49**

స్త్రీసాంగత్యము, సారా
సీసా, జూదమ్ముఁ బోలుఁ జిన్నెల కన్నన్
నీసాంగత్యము ధరలో
వేసారిన వారికిచ్చు వే మరులే 'టీ'. **50**

కూలీలున్ యామికులున్
పాలేరుల్, బనులవాంఛ్రు ఫలితము గొనుచున్
జాలదు లెండని జీతము
జాలిగ టీ కాసులడిగి జూరెదరే 'టీ'. **51**

అత్తల మనములు గెలువగఁ
గ్రొత్త రకపు రుచులు గోరు కోమలులంతా
యుత్తమమౌ రీతినిఁ జెలి
కత్తెగ నినుఁ జేతఁ బెట్టి కాచెదరే 'టీ'. **52**



# నవ్వులాట

గాంధీ మనోహర్, 98490 51846

## చిరిగిన నోటు

**కా**దేది కవితకనర్హం- అని శ్రీరంగం శ్రీనివాసరావు గారు... అదేనండీ మహాకవి శ్రీశ్రీ గారు అన్నట్టే కొంతమంది జీవితాల్లో ఆఫ్టాల్ చిరిగిన పది రూపాయల నోటు కూడా దిమ్మ తిరిగేట్టు చేసి మైండ్ ఫ్రీజ్ అయ్యేట్టు చేస్తుందని నేనంటాను. అది ఎలాగో తెలియాలంటే ఈ కథని చివరి వరకు 'స్కిప్' చేయకుండా చదవండి.

సంధ్య భర్త మాధవరావ్. అందరి భర్తల్లాగే భార్య అంటే మాధవరావుకీ భయమే. ఇకపోతే ఆ కాలనీలో వున్న జనాల్లో ఒక వర్గం సంధ్యాను 'పిసినారి' అని అంటే మరొక వర్గం 'తెలివైన పొదుపరి' అని కితాబు ఇస్తుంటారు.

సంధ్య ఇంటికి ఎవరైనా చుట్టాలు వస్తే మిరపకాయ బజ్జీలు చేస్తుంది. వాళ్ళు మిరపకాయలు తినకుండా వదిలేస్తే వాటిని మళ్ళీ కూరలోకి వాడేస్తుందనీ, అందుకే ఆమెను ఒకవర్గం వారు పిసినారి అని అంటుంటారు.

మార్కెట్‌కు రాత్రి పది గంటల టైంకి వెళ్తే అమ్మేవాళ్ళు తమ కూరగాయల్ని తిరిగి వెనక్కి తీసుకుని పోలేక తక్కువ రేటుకు ఇచ్చేస్తారని సంధ్య చెప్పింది... ఇది కరెక్ట్ అని కాలనీలో అనుభవ పూర్వకంగా తెల్సుకున్న వాళ్ళు సంధ్యని 'తెలివైన పొదుపరి' అని స్టేట్‌మెంట్ ఇస్తుంటారు.

సంధ్య పని మనిషిని పెట్టుకోదు. ఇంటిలో ఎలాంటి పనులైనా తనే స్వయంగా చేసుకుంటుంది. చూసి చూసి ఎవరికీ ఓ రూపాయి ఇవ్వడానికి తన మనసు ఒప్పుకోదు... ప్రతి రూపాయనీ వెయ్యి రూపాయలతో సమానంగా చూసుకుంటుంది.

ఒకవేళ మాధవరావ్ కూరగాయలు తెస్తే వాటి ధరను సగం తగ్గించి సంధ్యతో అబద్ధం చెబుతాడు. లేకపోతే ఇలాంటి వాటికి ఇంత రేటు పెట్టి తెచ్చావా?' అని వీలు చిక్కినప్పుడల్లా సతాయిస్తుంది.

ఇలా వుండగా ఒకరోజు సంధ్య పుట్టింటికి వెళ్ళింది. అందరి భర్తల్లాగా మాధవరావ్ సెలబ్రేట్ చేసుకుంటూ కూర్చోలేదు. భార్య వచ్చాక ఏదో ఒకటి చేసి ఆమె చేత ఇంప్రెస్ కొట్టేయాలని ఆ దిశగా ఆలోచించాడు.

వారంక్రితం బాత్‌రూమ్ క్లీన్ చేయించడానికి ఒకతన్ని తీసుకొచ్చాడు మాధవరావ్. అందుకు వాడు వెయ్యి రూపాయలు అడిగాడు.

యాభై రూపాయలు ఐతే ఇద్దామనుకున్న సంధ్య, వాడు చెప్పిన రేటుకు దిమ్మ తిరిగిపోయి ఆవేశంగా 'బిగ్ నో' చెప్పి కిచెన్‌లోకి వెళ్ళి- 'నేను మా పుట్టింటికి వెళ్లి వచ్చిన తర్వాత నేనే క్లీన్ చేసేస్తాను.' అని అంది.

దాంతో అర్ధాంగితో ఆర్గ్యుమెంట్ అనవసరమని అర్థం చేసుకున్న మాధవరావ్ సైలెంట్ అయిపోయాడు. మాధవరావ్‌కు ఈ ఇన్సిడెంట్ గుర్తుకు వచ్చింది.

ఏదో చేయాలని డిసైడ్ అయినట్టు అతని ముఖ కవలికల్ని బట్టి తెల్సింది.

మాధవరావ్ భార్య పుట్టింటి నుండి మూడు రోజుల తర్వాత వచ్చింది. ఇల్లంతా బాగా సర్ది వుంది. బాత్‌రూమ్ చక్కగా కడిగి వుంది. ఈ మూడు రోజులు తనే స్వయంగా ఈ పనులన్నీ చేసినట్టు చెప్పాడు మాధవరావ్.

'ఇదే పని వాళ్ళచేత చేయించుంటే గ్యారంటీగా రెండు వందల రూపాయాలైనా అడిగే వాళ్ళు... నేను మా పుట్టింటికి వెళ్లి బస్సు చార్జీలకు ఐదు రూపాయలు తగలేసి వచ్చాను. అందులో మీరు ఇక్కడ రెండు వందలు సేవ్ చేశారు' అని భర్త అని కూడా చూడకుండా మాధవరావుని సంధ్య పొగిడి అయనకు ఇష్టమైన క్యారట్ హల్వా చేసి పెట్టింది.


మరుసటి రోజు మాధవరావ్ ఆఫీస్‌కు వెళ్ళాక... ఒకతను వచ్చి సంధ్యతో-

"మేడం! సారు వున్నారా? నిన్న నేను వచ్చి ఇల్లు సర్ది... బాత్‌రూములు కడిగినందుకు వెయ్యి రూపాయలు ఇచ్చారు! అందులో ఈ పది రూపాయలు చిరిగింది ఇచ్చారు... ఇది తీసుకుని వేరేది ఇవ్వమని చెప్తారా?" అని ఆ నోటుని ఇవ్వబోతే, దాన్ని సంధ్య తీసుకోకుండా కోపంగా చేతిలో వున్న గిన్నెను నేలకేసి కొట్టింది.

దాంతో వాడు 'ఫర్లేదులే మేడం! నేను దీన్ని వైన్‌షాప్‌లో మార్చుకుంటాలే...' అని అక్కడి నుండి భయంతో వెళ్లిపోయాడు.

ఈ ఇన్సిడెంట్ తెలీని మాధవరావ్ ఆఫీస్ నుండి ఇంటికి వస్తూ వస్తూ రెండు మూరల మల్లెపూలు కొనుక్కొని, రొమాంటిక్ ఆలోచనలతో ఇంటికి చేరాడు.

భార్య సంధ్య కోపంతో రగిలిపోతూ వుంది. నాకు వయలెన్స్ రాయడం ఇష్టం లేదు. అంచేత ఇక ఏమి జరుగుతుందో మీ ఊహకు వదిలేస్తున్నా.










ప్రముఖ కార్టూనిస్టు
గోపిశెట్టి.. ఫన్ ప్రశ్నలకు-
**సుదర్శనమ్ పంచ్** సమాధానాలు

*Cartoons: Samgram*




✦ హాస్యానికి ఆస్కారో... నోబులో మరో అంతర్జాతీయ బహుమతిలాంటిది ఎప్పుడొస్తుంది?

**హాస్యాన్ని 'సిల్లీ'గా కాకుండా సీరియస్‌గా తీసుకున్నపుడు!**



✦ మీ పుట్టిన రోజుకి ఓ మాంచి దువ్వెన బహుమతిస్తా...మరి నాకేం రిటర్న్ గిఫ్ట్ ఇస్తారు?

**'గిఫ్ట్' కాని వాటికి రిటర్న్ గిఫ్ట్‌లుండవు!**



✦ ఇంటికి తిరిగొచ్చాక మీ భుజం మీద పొడవాటి వెంట్రుక కనిపిస్తే మీ యావిడగారి రియాక్షన్ ఎలా ఉంటుంది?

**పెరిగిన ఒకటీ రాలిపోయిందేమో పాపం అని జాలి పడుతుంది! (అంత పొడ వాటిది... ఏ పడతిదో అని ఆవిడ డౌటు పడి నన్ను టార్చర్ పెట్టాలన్న రియాక్షన్ మీరు ఎక్స్‌పెక్ట్ చేస్తున్నట్టున్నారు... ఛాన్సే లేదు!!)**



✦ ఎదుటివాడికి ఈజీగా టోపీ వేయాలంటే మనమేమి చేయాలి?

**ముందు మనం టోపీ పెట్టుకోవాలి!**




✦ అంబానీ ఖాతాలోని డబ్బంతా మీ ఖాతాలోకి మారిపోతే ఏంచేస్తారు?

**వెంటనే 'స్విస్ బ్యాంక్'లో జమ చేస్తాను.**



✦ దొంగతనం చేసే అవకాశం వస్తే మీరేమి దొంగతనం చేస్తారు?

**అవకాశం ఇచ్చిన వాళ్ళనే అడుగుతా... ఏం చేయమంటారని!!**



✦ ప్రశ్నలు అడగడం తేలికా?... జవాబులు చెప్పడం తేలికా?

**కష్టమయిన(?) ప్రశ్నలకి 'తేలికైన' జవాబులు చెప్పటం అంత తేలికేం కాదు!**

✦ బాహుబలి సినిమాలో కట్టప్ప పాత్రకి మీరు కరెక్ట్‌గా సూట్ అవుతారు అని రాజమౌళిగారు మిమ్మల్ని సంప్రదించలేదా?

**దామినేట్ చేస్తానని ప్రభాస్(?) అడ్డుపడ్డాడంట...! దాంతో రాజమౌళిగారు వెనక్కి తగ్గారంట!!**







✦ ఆకాశాన్నంటుతోన్న ధరల్ని దించడానికి ఏమి వ్రతం చేస్తే బావుంటుంది?


**ఈ వంటలు వ్రతాల ప్రశ్నలన్నీ ఇంట్లోనూ, వంటింట్లోనూ నాగ దేవిగా మారే నాగిశెట్టిగారివని తెలుస్తోంది... మంత్రాలకు చింత కాయలు, వ్రతాలకు చుక్కలు దిగి రావు బ్రదర్!**



✦ నేను నెలంతా పక్కింటావిడ దగ్గర అప్పుకి తీసుకున్న వస్తువుల్ని సూపర్ బజార్ లోపలకి పిలిచి అక్కడే తిరిగిచ్చేసా... అయినా నన్ను తిడుతుందేమిటి?

**ఆవిడ వస్తువులు ఇచ్చింది... తిరిగి ఇస్తారని కాదేమో... మీ వంట రుచి చూపిస్తారనేమో!! కోపం రాదా మరి!!**



✦ మీరెన్ని జోకులు వేసినా, మొహం మీద ఏమీ ఎక్స్‌ప్రెషన్లు లేకుండా, ఎవరైనా మీ వంక చూస్తూ వుంటే మీకెలా ఉంటుంది?

**‘ఫస్ట్ జోక్’ తరువాతే ఆపి ఉండాల్సింది... అనిపిస్తుంది!!**

✦ కొందరు వేసే పిచ్చి పిచ్చి ప్రశ్నలకి సమాధానాలు తట్టనప్పుడు మీరు ఏం చేస్తుంటారు?

**పీక్కుంటుంటాను...జుట్టు! అంతా ‘అలా’ పోయిందే మరి!! ఇప్పుడు మీ ప్రశ్నకి ఏం పీక్కోవాలో తెలియటం లేదు!!**




✦ జూలోంచి తప్పించుకొచ్చిన సింహం మీ ఇంట్లోకి వస్తే ఏమి చేస్తారు?

**నేనేం చేయక్కర్లేదు.... అదే నన్ను చూసి జాలి పడుతుంది! ఆ తర్వాత పరారౌతుంది... ఇంటి సివంగిని(?) చూస్తే ఎంతటి అడవి సింహమైనా గజ గజే!! ఆఫ్ట్రాల్ జూ దెంత?!**



✦ నీ ఆన్సర్ షీట్స్ ఒక్కసారిస్తే కాపీ కొట్టుకుని ఇచ్చేస్తా అని తీసుకుని, మీ ఫ్రెండ్ తన పేరు రాసేసుకుని ఇన్విజిలేటర్‌కి ఇచ్చేసిపోతే?



**కాలేజీలో నేనూ ఈ పనే చేసాను... మరి అప్పుడు నా ఫ్రెండ్ ఏం చేసాడో గుర్తు లేదు! ప్చ్!!**

# ఎక్కడమ్మా కోడలా?

డా॥చివుకుల పద్మజ,9949979660



**ఓ ఆహ్లాదకరమైన ఉదయం... బాల్కనీలో కూర్చుని వేడి వేడి కాఫీ సేవిస్తూ చలి తెరల్ని చీల్చుకుంటూ పైకి వస్తున్న సూర్యోదయాన్ని ఆస్వాదిస్తున్నాను.**

**"ఇదిగోండి! ఇవ్వాళ ఏకాదశి. మంచి రోజు... పని మొదలు పెట్టండి!" లాప్ టాప్ తెచ్చి నా ముందు పెట్టింది శ్రీమతి. మా ఆవిడ అని అనలేదండోయ్... తన పేరే శ్రీమతి.**

"శుభం! అవిఘ్నమస్తు!!" అనుకుంటూ మాట్రిమోనీ వెబ్ సైట్ ఓపెన్ చేశాను.

దీని గురించి నా చిన్నప్పటి నుంచి ఫ్రెండ్, ఇప్పుడు కొలీగ్ అయిన సుధాకర్ చెప్పాడు.

పోయినవారం "మా వాడికి ఏమన్నా మంచి సంబంధాలుంటే చెప్పరా! ఈ ఏడు పెళ్లి చేసేస్తాం!" అడిగాను సుధాకర్‌ని.

వాడిక్కూడా ఒకడే కొడుకు... కాకపోతే అయిన సంబంధమే వుంది కనుక వాడు వెతకక్కర్లేదు.

"నాకు చెప్పావుగా, ఇంకా వదిలేయ్!" అన్నాడు. అనటమే కాదు మూడోరోజు నా సీట్ దగ్గరకి పరిగెత్తుకొచ్చాడు.

"మా షడ్డకుడి కూతురుంది రా!" వివరాలన్నీ ఫోన్ మెసేజ్ రూపంలో ఇచ్చాడు.

మా వాడి వివరాలన్నీ కూడా ఇచ్చాను.

తర్వాతి వారం నింపాదిగా చెప్పాడు, వాళ్ళు చూపిస్తే జాతకాలు కలవలేదట.

"ఇదేమిట్రా!... మొదటిదే ఇలా అయ్యిందేంట్రా?" మొహం వేలాడేసాను.

"ఏం కాదులేరా!... నువ్వసలు వాళ్ళతో మాట్లాడలేదు కాబట్టి... ఇదసలు లెక్కలోకే రాదు!"

"అంతేనంటావా?"

"అంతే! అయినా మా వాళ్ళందరూ ఇలా విడిగా చూడట్లేదు రా! మాట్రిమోనీ సైట్‌లు చాలా వున్నాయి. దీని తాత లాంటి సంబంధాలు ఉంటాయి అందులో. మా ఎంక్వయిరీ బాక్స్‌కి చెప్పానంటే అసలు ఇంటర్నెట్ ఎప్పుడు మొదలైంది, మాట్రిమోనీ వెబ్ సైట్స్ ఎప్పుడు వచ్చాయి... ఇత్యాది వివరాలన్నీ నీ చేతిలో పెడుతుంది!" గొప్పగా హామీ ఇచ్చాడు.

ఎంక్వయిరీ బాక్స్ అంటే వాళ్ళ ఆవిడ అన్న మాట. దాని ఫలితమే ఇవ్వాల్టి ఈ కార్యక్రమం.

అన్ని వివరాలు ఎంటర్ చేసి, కాస్సేపు కనిపించిన కొన్ని ప్రొఫైల్స్ చూసి, కాస్సేపు శ్రీమతితో ముచ్చటించాను.

"అమ్మో తొమ్మిది ఐంది! నా టిఫిన్?"

"ఏమంత తొందర? ఆదివారమేగా. కాస్సే పాగండి!" ఎన్నో సంబంధాలు వచ్చినట్లు, అందమైన కోడలు దొరికినట్లు ఊహించుకుని మురిసిపోతున్న శ్రీమతి విసుక్కుంది.

మర్నాడు ఆఫీస్‌కి వెళ్ళగానే కళ్లన్నీ ఫోన్ మీదే. దాని దుంప తెగ... రోజూ చేసే కాల్ సెంటర్ల వాళ్ళు కూడా మొరాయించారు.

ఇంటికి రాగానే శ్రీమతి ఆత్రంగా "ఎవరైనా చేసారా?" అడిగింది. తల అడ్డం గా వూపాను.

"చేస్తారు లెండి! నిన్నేగా రిజిస్ట్రేషన్ చేసాం. ఇవ్వాళ ద్వాదశి, ఎవ్వరూ చెయ్యరు! రేపు వస్తాయి చూడండి!" విశ్లేషించింది.

ఆ సంబడం కూడా అయింది.


మూడోరోజు ఉండబట్టలేక సుధాకర్‌కి ఫోన్ చేశాను.

"ఆర్నీ ఆత్రం గూలా! కాస్త ఆగరా!! ఈ రెండ్రోజులు కాస్త పని వుంది... ఆదివారం



## వన్'వేలు

వాట్సాప్ మెసేజుకు
మెసేజుకు మధ్య ఉన్నదే
జీవితం !





"ఈ రోజుల్లో అలాంటివి పట్టించుకోకూడదు... ముందుకెళ్లిపోవటమే!"

నలుగురం లాప్‌టాప్ చుట్టూ చేరాం! మా అభిరుచికి తగినట్లున్నవన్నీ సెలెక్ట్ చేసాం. మొదటి నెంబర్‌కి ఫోన్ చేశాను.

ఉత్సుకతగా చూస్తున్నారు శ్రీమతి, సుధాకర్ దంపతులు.

"హలో..." అటునుంచి.

"నమస్తే... నా పేరు వెంకటరమణ!"

"ఆఁ!... అయితే..."

వామ్మో ఏంటిది అనుకుంటూ "మీ అమ్మాయి ప్రొఫైల్ చూసాం మాట్రిమోనీలో. మా అబ్బాయి వున్నాడు. కనుక్కుందామని చేశాను" చెప్పాను.

"ఆహా... మీ అబ్బాయి రిజిస్ట్రేషన్ నెంబర్ చెప్పండి! చూసాక చేస్తాం!" ఇంక మాట్లాడేమి లేనట్లు చెప్పాడాయన.

నెంబర్ చెప్పి పెట్టేసాను.

"ఏంట్రా! కాస్తన్నా మంచి మన్ననా లేకుండా!" అసంతృప్తి గా అన్నాను.

"ఏం కాదులే... ప్రొసీడ్. నెక్స్ట్ నెంబర్ చూడు!"

"హలో!" ఆడ గొంతు.

నా పరిచయం చేసుకుని– "మీ వారికిస్తారా!...మాట్లాడతాను!" అన్నాను.

"నేనే మాట్లాడతా మా ఇంట్లో! మీ అబ్బాయి ఏం చేస్తున్నాడు?... ఎక్కడా? " ప్రశ్నలు వరసగా సంధిస్తోంది.

"ఒక్క నిముషమమ్మా. మా ఆవిడ మాట్లాడుతుంది!" నాకు ఆవిడతో ఇబ్బంది అనిపించి శ్రీమతికి ఇచ్చాను.

ఇంటికొస్తా తీరికగా" ఫోన్ పెట్టేసాడు.

'వీడికే పెద్ద పని ఉన్నట్టు ఫోజు' మనసులో తిట్టుకుంటూ... 'టిఫిన్లకే వచ్చేయండి నువ్వు, చెల్లమ్మా' అని మెసేజ్ పెట్టాను.

చిద్విలాసంగా సతిసమేతంగా విచ్చేశాడు తొమ్మిది గంటలకల్లా. వాళ్ళావిడ శ్రీమతికి మంచి ఫ్రెండ్. వేడి వేడి ఇడ్లి, పెసరట్టు ఉప్మా చేసింది శ్రీమతి.


"బాగా మెక్కావుగా! చెప్పు ఇంక!" కసిగా అన్నా.

"ఉండరా! అక్కడికే వస్తున్నా!" ఉయ్యాల బల్ల మీద సర్దుక్కూర్చున్నాడు.

"విషయం ఏంటంటే... ఆడపిల్ల వాళ్ళు చెయ్యకపోతే మనమే చెయ్యాలి!" ఉపదేశిస్తున్నాడు వేడి వేడి అల్లం టీ చప్పరిస్తూ.

"మరీ మనమే చేస్తే ఏం బాగుంటుంది రా!" సందేహించాను.






ఇంటర్వ్యూలో ప్రశ్నలకి సమాధానాలు చెప్పినట్లు చెపుతోంది శ్రీమతి.

అయ్యాక... "ఏమిటండీ! పెళ్ళైతే మన అబ్బాయి నోరు కుట్టేసేటట్లు వున్నారు. వద్దు!" ఏవగింపుగా చెప్పింది.

"ఇలాగే చూడరా! మంచిది సెట్ అయ్యే వరకు. ఇక వస్తాం!" చెప్పి వెళ్ళిపోయాడు సుధాకర్ భార్యను తీసుకుని.

ఆ రోజు నుంచి ఫోన్ నెంబర్ తీసుకోవటం... చెయ్యటం నిత్యకృత్యమై పోయింది.

ఒకరోజు "మొన్న మీరు ఫోన్ చేసారు కదండీ? అమ్మాయిని చూసుకోవటానికి వస్తారా?" కాస్త మర్యాదగానే అడిగారు.

తర్వాతి వారం మా అబ్బాయి అభిషేక్‌ని తీసుకుని పెళ్ళిచూపులకి వెళ్ళాం. ముగ్గురం ఎందుకని సుధాకర్‌ని కూడా రమ్మన్నాను.

అమ్మాయి తరపు వారు బాగానే మర్యాదగా ప్రవర్తించారు. పిల్ల కూడా బాగుంది. నాకు, మా ఆవిడకి నచ్చింది.

అభిషేక్ కేసి చూసాను, నాకిష్టమే అన్నట్లు చూసాడు.

"ఒకసారి పిల్లలు మాట్లాడుకుంటే బాగుంటుంది." అన్నాడు పిల్ల తండ్రి.

మాకు అదే నయం అనిపించింది. ఇంకా స్పేపు పిచ్చాపాటి మాట్లాడి వచ్చేస్తుండగా అన్నాడు మా అబ్బాయి– "తాను బాగానే మాట్లాడింది డాడీ! నేను యూ.ఎస్. వెళ్లే అవకాశముందా అనడిగింది. నేను ఒక్కడినే కనుక అక్కడ సెటిల్ అయ్యే ఉద్దేశ్యం లేదు, ప్రాజెక్ట్ మీద అయితే వెళ్లి వచ్చేస్తాను అన్నాను."

నా శ్రీమతి, కొడుకు అంగీకారం తెల్పాక మర్నాడు ఫోన్ చేశాను వాళ్ళకి నచ్చింది అని చెప్దామని.

"సారీ అండి! యూ.ఎస్. వెళ్లనన్నారని వెనకాడుతోంది అమ్మాయి!" నసుగుతూ ఫోన్ పెట్టాశారు ఆయన.

నిర్ఘాంతపోయాను. శ్రీమతి నిట్టూర్చింది.

సరే... ఇది కాకపోతే ఇంకొకటి.. అనుకుంటూ లిస్ట్ ముందేసుకున్నాము.

ఆ తర్వాత ఒక్కొక్కటి ఎదురు దెబ్బ తగులుతూ వచ్చింది.

"ఒక్కడే కొడుకున్న సంబంధం వద్దనుకున్నామండీ!" ఒక తల్లి దీర్ఘం తీసింది.

ఎక్కువ మంది ఐతే బాధ్యతలు అంటారు. ఒక్కడైతే శొంఠికొమ్ము అంటారు. ఎలా వేగాలి వీళ్ళతో!


"అబ్బాయి జాబ్ చేసేది మరీ పెద్ద కంపెనీ కాదు కదా!" ఒక డిటెక్టివ్ తండ్రి.

"ఆల్రెడీ నాలుగు, ఐదు సంబంధాలు లైన్‌లో వున్నాయి. అవి కాకపోతే అప్పుడు చెప్తాం!" మరొకరు... ఇదేమైనా టికెట్ క్యూనా!?

"మీ అబ్బాయి తన భావాలకు మ్యాచ్ కాలేదు అంటోందండి మా అమ్మాయి!" ఒక పుత్రికావిధేయుడైన తండ్రి.

మరొక సంబంధం వాళ్ళైతే ఫోన్ చేస్తూనే



"అత్తగారు వున్నా సంబంధం చెయ్యం!" మొహం మీద కొట్టినట్లే చెప్పారు.

"వీళ్ళ దుంప పిలక బెట్ట! వాళ్ళ కోసం నేను పోవాలా?" ముక్కు చీదింది నా శ్రీమతి.

ఇంకా ఎన్ని తమాషాలు విన్నానంటే...

"మీది పిత్రార్జితం ఇల్లు అంటున్నారు, అంటే పాతది, చాకిరీ ఎక్కువ, ఫెసిలిటీస్ తక్కువ... అమ్మేసి ఫ్లాట్ తీసుకుంటారా?" తన కూతురి చేత చాకిరీ చేయిస్తామన్నట్లు ఫీల్ అయ్యాడు ఒక మహానుభావుడు.


ఇవ్వన్నీ విని పిచ్చెక్కింది నాకు.

పాతకాలంలో అమ్మాయిలదే రాజ్యం. పూర్వం రాజుల కాలంలో స్వయంవరం ప్రకటించి మరీ ఎన్నుకునేవారు రాజకుమార్తెలు. తర్వాత కూడా కన్యాశుల్కం ఇచ్చి మరీ ఆడపిల్లలని చేసుకునేవారు. తర్వాత నుంచి కాలం మారింది. కన్యాశుల్కం స్థానంలో వరకట్నం మొదలైంది. ఒక సగటు తండ్రికి కూతుళ్ళు గుండెల మీద కుంపటిగా మారారు. ఎక్కడ చూసినా ఆడపిల్ల పెళ్లి చేయలేని తల్లిదండ్రులు, వరకట్నం పేరుతో పీక్కుతినే అబ్బాయిల తల్లి తండ్రులు. 90వ దశకం దాకా ఇదే పరిస్థితి.

ఎవరిదాకో ఎందుకు? తన తల్లే ఉదాహరణ. కట్నం ఇవ్వలేకపోయారని పీటల మీద పెళ్లి ఆపేసిందట నాన్నమ్మ. నచ్చ చెప్పి పెళ్లి జరిపించారట తాతగారు.

అలాంటి పరిస్థితులు ఈ రోజు లేవు.

2000 నుంచి కాలం మళ్ళీ మారింది. ఆడపిల్లల ఛాయిస్ మళ్ళీ వచ్చింది. చాలా పారామీటర్స్ చూసి మరి ఎన్నుకుంటున్నారు. ఎలాంటి అమ్మాయిలు దొరుకుతారో అని భయపడటం అబ్బాయిల వంతయింది.




మా కోడలు ఎక్కడ వుందో... ఎప్పుడు బయటికొస్తుందో... ఆలోచనల్లో ఉండగానే ఫోన్ మోగింది. కొత్త నెంబర్.

"హలో!" అన్నాను అనాసక్తంగా.

"నమస్కారమండీ. నా పేరు పరంధాము. మీ అబ్బాయి పెళ్ళికి వున్నాడని తెలిసి మా అమ్మాయికి అడుగుదామని చేశాను... ఇందాకే రిజిస్ట్రేషన్ చేసాం వెబ్ సైట్‌లో. మీ అబ్బాయి వివరాలు చూసి ఫోన్ చేస్తున్నాను!" అన్నాడు.

ఇద్దరి తరపున వివరాలు మాట్లాడుతుంటే తెల్సింది అతను అమ్మ తమ్ముడి కొడుకని. అంటే నాకు బావ.


నా ఆనందానికి అవధులు లేవు.

వెంటనే చెప్పేసాను– "బావా!... మీ సంబంధం మాకు అంగీకారమే. మేం పిల్లని చూడనక్కరలేదు. కాకపోతే మీరు అబ్బాయిని చూడాలి కాబట్టి రేపు మీరు రండి! మీకందరికీ ఇష్టమైతే మీ అమ్మాయే నా కోడలు!"

పక్కనుంచి శ్రీమతి ఆశ్చర్యంగా వింటోంది.

ఫోన్ పెట్టేసి– "చూసావా! ఇంత దగ్గర సంబంధం పెట్టుకుని నానా తంటాలు పడ్డాం! అందుకే అంటారు– సమయం వస్తే అన్నీ సమకూరుతాయని!" నా శ్రీమతి తో చెప్పాను సంతోషంగా.

ఆ తర్వాత మా ఇంటి పెళ్లి సందడి చెప్పాలంటే కథకాదు, నవలే అవుతుంది!









## గ్రేట్ టెక్నిక్

**తర్కారావు ప్రింటింగు ప్రెస్సు ఓనరు. జీతం పెంచమని అతని కింద పనిచేసే సుబ్బారావు ఎప్పుడొచ్చినా... అతనికి ఓ కథ చెప్పి... దాని ముగింపు చెప్తే జీతం పెంచుతానంటుంటాడు. ఇప్పుడు కూడా ఓ కథ చెప్పడం ప్రారంభించడంతో... సుబ్బారావు వినసాగాడు–**

**త**ర్కారావ్ గొంతు సవరించుకుని– "ఎప్పటిలానే ఆఫీసు అయిపోగానే అరనిమిషం కూడా ఆలస్యం చేయకుండా, ఆఘమేఘాల మీద ఆవురావురంటూ అలంకార్ బారులో దూరాడు వెంగళరావ్.

అతన్ని చూడగానే, అక్కడే ఉన్న సర్వరు సుందర్రావ్, పరుగులాంటి నడకతో గబ గబా వచ్చి, అతనికి ఏం కావాలంటూ వినయంగా వంగి మరీ అడిగాడు.

దానికి వెంగళరావ్ ఓ క్షణం ముక్కు గోక్కుని మరీ ఆలోచించి... మొదట ఆఫ్ బాటిల్ చెబుదామనుకుంటూనే... తర్వాత మనసు మార్చుకుని, ఫుల్ బాటిల్ తీసుకురమ్మని ఆర్డర్ వేసాడు.

ఆ ఆర్డర్ విన్న సర్వర్, దేబ్యపు మొహంతో అక్కడే బుర్రగోక్కుంటూ నిలబడిపోయాడు. అతన్ని చూసిన వెంగళరావ్, కాస్త అసహనంగా ఏవిటీ అన్నట్టు చూసాడు.

ఆ సర్వర్, ఇంకా అలా అయోమయంగా చూస్తూనే, ఒక్కరే అంత బాటిల్ తాగలేరనీ, అనుభవంతో చెపుతున్నాననీ... కనుక ఆఫ్ బాటిల్ తీసుకు తాగి, నిదానంగా కొంపకి వెళ్ళమని సలహా ఇచ్చాడతను.

వెంగళరావ్, అతని మాటలు వింటూనే ఆటం బాంబులా పేలిపోయాడు. మతాబులా మండిపడ్డాడు. చిచ్చుబుడ్డిలా చెలరేగిపోయాడు. చివరికి వెన్నముద్దలా చల్లబడి, చెప్పింది చెయ్యమని హెచ్చరించాడు.

సరే అని ఆ సర్వర్ చేసేది లేక, వెంగళరావ్ అడిగిన ఫుల్ బాటిల్ మందు తీసుకువచ్చి అతని టేబుల్ మీద పెట్టాడు.

వెంగళరావ్ ఉత్సాహంగా ఫుల్ బాటిల్ తాగడం మొదలెట్టాడు.

అలా తాగీ, తాగీ సగం వరకూ తాగాక, కిక్కు ఎక్కువైనట్టు అనిపించింది. ఇంతలో ఏదో గుర్తొచ్చినట్టు, తన స్మార్ట్ ఫోన్ బయటికి తీసి చూసుకోవడం మొదలుపెట్టాడు.

ఆ తర్వాత వెంగళరావ్, ఆ మొత్తం బాటిల్‌ని కొబ్బరిబొండాం తాగినంత సునాయాసంగా తాగేసి, సర్వర్‌ని పిలిచి బిల్ పే చేసి తొణక్కుండా బెణక్కుండా నడిచివెళ్ళిపోతుండటం గమనించిన సర్వర్‌కి మతిపోయినంత పనైంది. కళ్ళు నులుముకుని మళ్ళీ చూసాడు. భ్రమ కాదని అర్థమైంది. అతనిలా అనుకోవడంలో అర్థం ఉంది. ఎందుకంటే, వెంగళరావ్ ఇది వరలో ఆఫ్ బాటిల్ తాగడానికే నానా ఇబ్బందులూ పడేవాడు. పోనీ ఎలాగోలా ఆ ఆఫ్‌బాటిల్ తాగినా, పడుతూ లేస్తూ... పాకుతూ, దేకుతూ... ఇలా నా నా రకాల ఇబ్బందులూ పడ్డాక, బారు బయటకి వచ్చి, చెట్టు నుండి పండు రాలిపడిపోయినట్టు, ఒక్కసారే డబక్ అని పడిపోయేవాడు. దాంతో ఆ సర్వరే అతన్ని ఆటో ఎక్కించి పంపేవాడు. అలాంటివాడు ఈ రోజు ఇలా ఫుల్ బాటిల్ తాగడం, తాగాక కనీసం తూలకుండా ఇలా తిన్నగా స్కేలుబద్దలా నడుచుకుంటూ వెళ్ళడం అతనికి బోలెడంత ఆశ్చర్యం కలిగించింది. దాంతో ఇక ఆగలేక, సందేహం ఆపుకోలేక అతని దగ్గరకి వెళ్ళి విషయం అడిగాడు.

దానికి వెంగళరావ్ చిన్నగా నవ్వేస్తూ... అంత తాగాక కూడా తనకి కిక్కు తలకెక్కకుండా చేసిన ట్రిక్కు గురించి వివరంగా చెప్పాడు.

అది విన్న ఆ సర్వర్, కరెంటు షాక్ తిన్న కాకిపిల్లలా, కళ్ళు పెద్దవి చేసి కొయ్యబొమ్మలా నించుండి పోయాడు.

"ఇప్పుడు నీ బుర్రకి పదును పెట్టు! అతను అంత తాగినా పెద్దగా కిక్కెక్కకపోవడానికి గల కారణం ఏమై ఉంటుంది? సర్వర్‌కి అతను చెప్పిన ఆ ట్రిక్కు ఏవిటీ?" అడిగాడు తర్కారావ్.

"సింపుల్ సార్! పీకలవరకూ పీతలా మందు తాగినా, కిక్కెక్కకుండా ఉండాలంటే ఏం చేయాలో గూగుల్‌లో చూసాడేమో... అంతేనా సార్!" అడిగాడు నమ్మకంగా.

"నీ గెస్ తుస్సుమంది! అక్కడే తప్పులో అడుగేసావ్! అసలు విషయం ఏవిటంటే... అలా పూటుగా తాగాక, ఫోన్‌లో అతని భార్య ఫోటో చూసాడు. తాగి ఇంటికెళ్ళాక, ఆమె అనే మాటలూ, పెట్టే శాపనార్థాలూ, తిట్టే భయంకరమైన తిట్లూ గుర్తుకురావడంతో... ఒళ్ళంతా వణుకు పుట్టి, అప్పటి వరకూ వెంగళరావ్ తాగిన దాంట్లో సగం మత్తు దిగిపోయింది. దాంతో మిగిలిన మందు తేలికగా తాగేసి, ఆ బారు నుండి చక్కగా వెళ్ళిపోయాడు. అదీ జరిగింది. నువ్వు చెప్పలేక పోయావు కనుక ఈ సారి కూడా నీ జీతం పెంచడం జరగదు!" అని తర్కారావు చెప్పగానే...

"మీ తర్కం మీదే కానీ నా తరపు అర్థం చేసుకోరు కదా!..." అనుకుంటూ అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు సుబ్బారావ్.

**ముళ్ళపూడి హాస్యకథల పోటీలో బహుమతి పొందిన కథలతో అనుబంధ పుస్తకం**

**19వ** పేజీ నుండి **34వ** పేజీ వరకు పేజీలు బయటకు లాగి **34వ** పేజీలో గుర్తు పెట్టిన దగ్గర లోపలకు మడత పెట్టండి. మడిచిన దగ్గర పిన్ కొట్టి పైన కట్ చేస్తే, 32 పేజీల ఒక పుస్తకం తయారవుతుంది.

మోనని భయపడ్డాడు. వణికాడు. కానీ సుందు నోరు విప్పలేదు. దెప్పలేదు. దాంతో తను నిజంగానే గ్రేట్ హీరో కాబోలని విశ్వసిస్తూ, మరింతగా ఫోజు కొట్టసాగాడు సుబ్బు.

ఒక ఆదివారం అరడజనుమంది సుబ్బు ఫ్రెండ్స్... 'పేకాడుకుందాం' అంటూ ఇంటి కొచ్చి పడ్డారు. "సుబ్బూ! నీ ముఖానికి పేకాట ఏమొచ్చు గాని... నీ బదులు నేను ఆడతాన్లే! భయపడకు!" అంది సుందు. సుబ్బుతో సహా అంతా కనుగుడ్లు మిటకరించి చూశారు.

"ఆ పిచ్చి చూపులేంటి సుబ్బూ! పెరట్లోని అంట్లన్నీ అలాగే ఉండి పోయాయి. వెళ్ళి ఆ పని చూడు. తర్వాత బాత్రూం కడగటం మర్చిపోకు సుమా! చాలా కంగాళీగా ఉంది!"

బిక్క చచ్చిపోయాడు సుబ్బు. ఏదో అనబోతే ఆమె పెట్టిన ఒట్టు కాళ్లకు అడ్డం పడింది... అయోమయంగా చూస్తున్న ఫ్రెండ్స్‌తో అంది సుందు– "మీకో రహస్యం చెప్పనా? నలుగురిలో తను అన్నది భరించకపోతే బట్టలు చించుకుని చిందులేస్తాడు సుబ్బు. అందుకనే అతడు ఏమన్నా సరే సైలెంటుగా భరించమని సైకియాట్రిస్ట్ చెప్పాడు!" ముక్కు చీదింది.

'పాపం' అన్నట్టు చూసి... వెళ్ళిపోతే మంచిదా ఉంటే లాభమా అన్న మీమాంసలో పడ్డారు మిత్రులు.

అది గమనించింది... "అరె! మా ఆతిథ్యం తీసుకోకుండా ఎలా వెళతారు?... మా సుబ్బు వెర్రి వెంగళప్పలా కనిపిస్తాడు కానీ కాకరకాయతో టీ, చికెన్తో సాంబారు, పప్పుతో ఫిష్‌కర్రీ అమోఘంగా చేస్తాడు. ఒకసారి రుచి చూస్తే ఈ జన్మలో మర్చిపోలేరు!"

ఆమె మాటలు వినలేక సుబ్బు జుట్టు పీక్కున్నాడు.... తల గోడకేసి కొట్టుకున్నాడు...

'ఇద్దరూ కలిసి జాంబియాల్లా మీద పడి కరిచేస్తే... బొడ్డు చుట్టూ ఎన్ని ఇంజక్షన్లు చేయించుకోవాలి?' అన్న ఆలోచన రావడం ఆలస్యం గాయబ్ అయి పోయారు!

'ఎలా ఉంది నా దెబ్బ?' కళ్ళెగరేస్తూ కళ్ళతోనే అడిగింది సుందు.

ఆ దెబ్బకి కుదేలైపోయాడు సుబ్బు. ఆ రాత్రి పడకెక్కగానే–"మనం మన ఒప్పందాన్ని రద్దు చేసుకుందాం సుందూ!" అన్నాడు సుబ్బు.

"అయితే ఒట్టు తీసి గట్టు మీద పెట్టేద్దాం!" ఉత్సాహంగా అంది.

"గుడ్ ఐడియా! ఎక్కడికెళ్ళినా ఇక నేను నిన్ను గౌరవిస్తాను. నువ్వు ఇతరుల ముందు నా మర్యాద కాపాడు!"

"డబుల్ ఒకే!... మీరు పర్ఫెక్ట్ హస్బెండ్ సుబ్బూ!" నవ్వింది.

"యా! నువ్వు పర్ఫెక్ట్ వైఫ్‌వి సుందూ!" వాటేసుకున్నాడు సుబ్బు.

అల్లుకుపోయింది సుందు.

ఆ తర్వాత వారిది వెన్నెల్లో గోదావరి మీద హంస పడవ ప్రయాణమే అయ్యింది !



హాస్యానందం
అనుబంధం



# శ్రీ ఏ.వి.కృష్ణమూర్తి గారి సౌజన్యంతో హాస్యానందం నిర్వహించిన ముళ్లపూడి సింగిల్ పేజీ హాస్య కథల పోటీలో బహుమతి పొందిన కథలు

## బహుమతి పొందిన కథలు

| | |
|---|---|
| **పోతునైనా కాకపోతిని** | –సరసి |
| **పుత్తడి ధరాఘాతం** | –కోనే నాగ వెంకట ఆంజనేయులు |
| **మనసే మజ్జిగ పులుసైన వేళ** | –గంగాధర్ వడ్లమన్నాటి |
| **ఎంత ఘాటు ప్రేమయో!** | –ఉప్పలూరి మధుపత్ర శైలజ |
| **రూలు మారింది** | –జి. రంగబాబు |
| **ఆఖరి సీటు** | –పి. వి. ఆర్. శివకుమార్ |
| **వీలునామా** | –'గంటి రమాదేవి' |
| **మహా పిసినారి** | –ఆదోని బాషా |
| **ఈవెంట్** | –శింగరాజు శ్రీనివాసరావు |
| **ఒట్టు కథ** | –సింహప్రసాద్ |



**ము**ళ్ళపూడి సింగిల్ పేజీ హాస్య కథల పోటీ ఈ సంవత్సరం కూడా చేస్తే బాగుంటుందని అనుకున్నాను. హాస్యానందం పత్రిక చక్కగా నిర్వహిస్తుంది అన్న ధైర్యం పెద్ద కారణం. ఈసారి కూడా కథలు బాగానే వచ్చాయి... దాదాపు 200 దాకా కథలు వచ్చాయి. ఇందులో ఎక్కువమంది కార్టూనిస్టులు ఉండటం...హాస్యానికి శోభ కలిగింది. ఈసారి న్యాయనిర్ణేతగా ముళ్ళపూడి వెంకటరమణ గారి అర్ధాంగి శ్రీమతి శ్రీదేవి గారు అంగీకరించి వ్యవహరించటం కథల పోటీకి నిండుతనం వచ్చిందని భావిస్తున్నాను.

పోటీకి వచ్చిన కథల్లో ఎన్నో కథలు చాలా బాగున్నాయి. కానీ పది కథలకి మాత్రం బహుమతి ఇవ్వాలి కదా!...

మిగిలిన కథల్లో బాగున్న కథలు మరుగున పడిపోకుండా హాస్యానందం తదితర పత్రికల్లో ప్రచురింపబడితే రచయిత కన్నా... ఈ కథను రాయించినందుకు నేను ఎక్కువ ఆనందిస్తాను.

**-ఏ.వి.కృష్ణమూర్తి,**
**నిర్వాహకులు**






దాంతో ఎక్కడలేని ధైర్యం వచ్చేసింది. మెల్లగా తన ఆధిక్యత ప్రదర్శించడం మొదలుపెట్టాడు.

ఒక ఫ్రెండ్ వెడ్డింగ్ యాన్నివర్సరీ పార్టీకి వెళ్లారు. ఆ ఫ్రెండ్‌ని అతడి భార్య అన్ని విధాలా డామినేట్ చేస్తూ ఉండటం అంతా గమనించారు. అతని వంక సానుభూతిగా చూశారు.

'పాపం' అని జాలిపడ్డారు. తన భార్య కుక్కిన పేనులా పడుంటుందని, ఇంటా బయట తనదే డామినేషన్ అని అందరికీ చాటి చెప్పాలని ఉత్సాహపడ్డాడు సుబ్బు. వెంటనే రెండు పెగ్గులు లాగించి రెచ్చి పోయాడు –"మా సుందుకి నేనే దేవుణ్ణి... ఏ రోజూ ఐలవ్యూ చెప్పక పోయినా... ప్రతి పూటా ఆమె అందాన్ని పొగడక పోయినా ఏమీ అనుకోదు... తన మీద కుళ్ళు జోకులు వేసినాసరే దులిపేసుకుంటుంది తప్ప ఎదురు మాట్లాడదు. ఇప్పుడే మీకు శాంపిల్ చూపిస్తాను!" లేచి భార్య దగ్గరికెళ్ళాడు.

"చూడండి! మా సుందు ముఖం సరిగ్గా చూడండి. ప్రాయం వచ్చిన పంది పిల్ల పోలికల్లేవూ?"

అంతా బిగ్గరగా నవ్వేశారు.



"మా సుందు నాకేమైనా టెండర్ పెట్టాలనుకుంటే చాలు, డబ్బు అవస రాలు ఏకరువు పెడతాను. అమాయకంగా నమ్మేసి తను దాచుకున్న డబ్బు తెచ్చిచ్చేస్తుంది!"

నవ్వులు పెరిగేసరికి మరింతగా విజృంభించాడు.

"సుందుని కొట్టినా తిట్టినా ఏ మాత్రం రియాక్ట్ అవ్వదు చూడండి!" అంటూ ఉంగరం వేలితో నెత్తి మీద మొట్టాడు. కంట్లో నీళ్లు గిర్రున తిరిగినా నవ్వేసింది సుందు.

షర్ట్ గుండీలు తీసి మరీ జబ్బలు చరుచుకున్నాడు సుబ్బు.

"నువ్వు అసలు సిసలు హీరోవి. యమ లక్కీవి!" అంటూ పొగిడేశారు.

ఇంటికి తిరిగి వచ్చారు.

అది ఆమె గ్రౌండ్ గనుక బంతాట ఆడేస్తుందే

బహుమతి పొందిన కథ

# ఒట్టు కథ

సింహప్రసాద్, 9849061668



**సుం**దరి సుబ్బారావులకు కొత్తగా(?)పెళ్లయింది. జాతకాలతో పాటు పేర్లూ భలేగా కలిశాయని చంకలు గుద్దుకున్నారు.

శోభనం రోజు రాత్రి– "అంతా నిన్ను పిలిచినట్టు గాక నిన్ను 'సుందు' అని వెరైటీగా పిలుస్తాను" గొప్పగా అన్నాడు సుబ్బారావు.

"పిలుపు కొత్తగా ఉంది. నాకు యమగా నచ్చేసింది. మిమ్మల్ని సుబ్బు అని పిలవ్వొచ్చా?"

"భేషుగ్గానూ! మన అభిప్రాయాలు పిచ్చ పిచ్చగా కలుస్తున్నాయిలే. చాలా మంది దంపతుల్లా మనం చిర్రు బుర్రు లాడుతూ, కస్సుబుస్సు మంటూ వుండకూడదు. అందుకు నేను ఓ మహత్తర చిట్కా కనిపెట్టాను!" మెరుస్తోన్న కళ్ళతో అన్నాడు.

"చెప్పండి! చెప్పండి!! వెంటనే అమలు చేసేద్దాం... మేడ్ ఫర్ ఈచ్ అదర్ అనే బిరుదు కొట్టేద్దాం!"

"యా! ఇంటి బయట నేను నిన్ను ఏమి అన్నా, తిట్టినా, కోప్పడ్డా, ఎలా ప్రవర్తించినా సరే నువ్వు రియాక్ట్ అవకూడదు... ఇంటి లోపల నువ్వు ఏం చేసినా, ఎలా ప్రవర్తించినా నేను మౌనంగా భరిస్తాను... డీల్ ఓకేనా?"

"డబుల్ ఓకే!.. కానీ ఒప్పందాన్ని దాటకూడదు సుమా!"

"పొరపాటున కూడా దాటను. మా అమ్మ మీద ఒట్టు!"

"నేనూ దాటను!... మా ఆయన మీద ఒట్టు!"

ఉలిక్కిపడి... మిర్రి చూసి, ఆపైన వెర్రిగా నవ్వేశాడు సుబ్బు.

వేరు కాపురం పెట్టారు. చెట్టాపట్టాలు వేసుకుని సినిమాలకూ పార్టీలకూ తెగ తిరుగుతున్నారు.

'ఆ అమ్మాయి అదిరింది కదూ! టూ హాట్!' అని రోడ్డు మీద కనిపించిన అమ్మాయిల మీద సుబ్బు కామెంట్ చేసినా ఆమె ఉడుక్కోవడం లేదు.

'నీ ఫేసు అచ్చం ఈ దోశలా ఉంటుంది కదూ?' అన్నా నవ్వేస్తోంది.

అలా కామెంట్ చేసిన రోజున ఇంటికొచ్చాక సుందు విరుచుకుపడుతుందేమోనని మొదట్లో చాల భయపడి పోయాడు. కానీ ఆమె ఎన్నడూ పడలేదు. కనీసం తలంటే ప్రయత్నమూ చెయ్య లేదు. ఏమీ జరగనట్టే ఉండిపోయింది.







**హా**స్యానందం కథల పోటీలో వర్ధమాన రచయితలతోపాటు ప్రసిద్ధ రచయితలుకూడా పాల్గొనడం బాగుంది.

హాస్యకథలనగానే కేవలం హాస్యమే కాకుండా సామాజిక విషయాలను, సమస్యలను ప్రస్తావించడం ఇంకా బాగుంది. మంచి సెటైర్‌తో, వైవిధ్యం కల వస్తువులతో కథలన్నీ చాలా బాగున్నాయి.

అధికారం కోసం, పదవులకోసం పాకులాడే ఛోటా, బడా నాయకులు సామాన్యులకు కలిగించే ఇబ్బందులు చెప్తుంది ఒక కథ.

వయసులో చిన్నవాళ్ళు పెద్దవాళ్ళను జాగ్రత్తగా, బాధ్యతగా ఎలా చూసుకోవాలో చెప్తుంది ఒక కథ.

పెళ్ళికి లక్షలు ఖర్చు పెడుతూ... పిగ్గీబాత్ అని ఫ్యాషన్ పేరుపెట్టి, పందుల్లాగా బురదలో పొర్లుతూ మురిసిపోయే 'ఈవెంట్' కథ.

ఆస్తి కోసం భార్యని చంపేసి, పోలీసుల నుంచి తప్పించుకోలేక పట్టుబడి వెర్రిమొహం వేసిన పిసినారి కథ.

ప్రేమించుకుని, పెళ్ళి నిశ్చయించుకున్నాక, అప్పుడు కట్నం, ఆస్తి అడిగిన అబ్బాయిని చెప్పుతో కొట్టినట్టు తిరస్కరించి, బుద్ధి చెప్పిన నవతరం అమ్మాయి కథ.

నాణ్యతలేని సరుకుతో బిల్డింగ్ కట్టిన బిల్డరును ఆ బిల్డింగ్‌లోనే నివసించి తీరాలని రూలు పెట్టడం ఒక కథ.

తనకి ప్రియమైన దున్నపోతు పొట్టమీద తన బొమ్మ పెయింటింగ్ వేయించుకుని మురిసిన అమాయక పల్లెటూరి పచ్చిరౌడి ఆసామి కథ.

అన్నీ వెరైటీ కథలు... సరదాగా బాగున్నాయి. రచయితలకు, హాస్యానందం పత్రికవారికి శుభాభినందనలు.

**–శ్రీమతి ముళ్లపూడి శ్రీదేవి**
**న్యాయనిర్ణేత**

బహుమతి పొందిన కథ

# పోతునైనా కాకపోతిని...

సరసి, 9440542950



**“బా**బ్జీ గారు ఉన్నపళంగా రమ్మన్నారండి” అన్నాడు తలుపు తట్టిన మనిషి.

అదిరిపడ్డాడు బోసు!

“బాబ్జీ గారా? ఎందుకు?” అంటూ ఉండగానే “బయల్దేరండి” హుకుం జారీ చేసాడు వచ్చినవాడు. అతని పేరు దేవయ్య.

బాబ్జీ గారు పచ్చి రవుడీ! తేడాలొస్తే లేపేస్తాడు! వూళ్ళో సగం పొలాలు ఆయనవే.

‘తన వల్ల ఏం తప్పు జరిగిందో..’ వణుకుతూ వెళ్ళాడు బోసు.

“ఏం పంతులూ! బొమ్మలు దించుతావంటగా! నాదీ, మా బార్యా గారిది పేంటు ఎయ్యాలి.







అక్కడి దృశ్యం చూసి నోట మాట రాక కొయ్యబారిపోయాడు భజగోవిందం.

ఇక వరదయ్యకైతే చెమటలు పట్టాయి.

అక్కడొక బురదగుంట. అందులో పడి పొర్లాడుతున్నారు శిఖరి, నీరూ. ఒకరి మీద ఒకరు బురద చల్లుకుంటున్నారు. నిలబడడం, మరల దొర్లడం చేస్తున్నారు. ముద్దులు పెట్టుకుంటున్నారు. కుర్రకారంతా చేరి వాళ్ళను ఎంకరేజ్ చేస్తున్నారు.

“నీరూ అంటే వాటర్ కాదు షూటర్...అరేయ్..తగ్గేదేలే...కొట్టు” అని మగపిల్లలు, “శిఖరి అంటే టవర్ కాదే పవర్...కొట్టు” అని ఆడపిల్లలు కేరింతలు కొడుతున్నారు.

ఆ దృశ్యం చూసి జుగుప్స వేసింది భజగోవిందానికి. ఆవేశం పట్టలేక ఈవెంటు మేనేజరు చొక్కా పుచ్చుకుని– “ఏమిటయ్యా! ఈ ఛండాలం. బురదలో పందుల్లాగా పొర్లాడడం. ఎటు పోతున్నాయయ్యా సంప్రదాయాలు?” కసురుకున్నాడు.

“ముందు చొక్కా వదలండి సర్. ఇది లేటెస్ట్ ట్రెండ్. దీన్నే ‘పిగ్గీబాత్’ అంటారు. మీ కాలంలో మంగళస్నానాలంటారే అలాంటివే ఇవి!” కాలరు ఎగరేశాడు.

“చెప్పుచ్చుకొడతా! ఈ బురద పంది పొర్లికింతలు మంగళస్నానాలా? చంపేస్తాను వెధవపోలిక చెప్పావంటే!” కొట్టబోయాడు భజగోవిందం.

“సర్! సంసారం అంటే బురద. ఆ రొచ్చులో పడి పొర్లాడడం ఇప్పటినుంచే నేర్చుకోవాలని మా యూత్ నిర్ణయం. మీ పాత చింతతొక్కు భావాలను వదిలిపెట్టి ఎంజాయ్ చెయ్యండి సార్. ఎంతయినా మీ కుటుంబ ఆనందమే మా ఆనందం కదా!” అంటూ పాదరసంలా జారుకున్నాడు ఈవెంట్ మేనేజర్.

‘మన ఊరు చుట్టుపక్కలా ఇంతవరకూ ఎవరూ పెట్టని ఈవెంటు పెడతాను. పదిలక్షలు అవుతుంది అంటే... ఏదో సినీ తారల భరతనాట్యమో, సంగీతవిభావరో అనుకున్నాడు కానీ... ఇంత ఛండాలపు ఈవెంటు అనుకోలేదు. ఖర్మ! ఖర్మ!!’ అని మనసులో మథన పడసాగాడు భజగోవిందం.

“అంకుల్! అదిరిపోయింది మీరు అరేంజి చేసిన కొత్త ఈవెంట్!! వావ్... మీ టేస్టే వేరు అంకుల్. పేరు కూడ ఫన్నీగా వుంది. పిగ్గీబాత్... సూపర్... అందరు తండ్రులూ మీలా వుండాలి అంకుల్! కంగ్రాట్స్...” అని భజగోవిందం చేతులు పట్టుకుని ఊపి పోయారు వచ్చిన కుర్రకారంతా.

కక్కలేక, మింగలేక అక్కడే చతికిలపడి పోయాడు. ఇంతకూ టేస్ట్ లేనిది నాకా, వాళ్ళకా... అర్థంగాక అయోమయంగా తల గోక్కున్నాడు పూర్ భజగోవిందం.

"దేవరకొండ కాదే వాడు అనకొండ! అసలు వాడి ముఖం సరిగ్గా చూడనిచ్చి చస్తేగా వాడు. మాసినగడ్డం... చింపిరిజుత్తు... అతుకులు వేసిన పాంటు... మోకాళ్ళు తాకేలా ఉండే జుబ్బా... రెండు చెవులలో చెవిటి మిషన్లు... వాడికంటే మనింటికి ముష్టికొచ్చేవాడే నయం! నడుము కిందికి జారిపోతున్నా పద్ధతిగా టక్ చేసుకుని వచ్చి మరీ అడుక్కుంటాడు. వీడిని చూస్తేనే ముష్టివాడనే భావన కలుగుతున్నది నాకు!" కుండబద్దలు కొట్టాడు భజగోవిందం.

"మీరు శీర్షాసనమేసి గిరికీలు కొట్టినా నేను నీరూను మాత్రమే పెళ్ళి చేసుకుంటాను!" అని ఢంకా బజాయించి మరీ చెప్పి వెళ్ళిపోయింది శిఖరి.

ఇక చేసేదిలేక, భార్య పోరు పడలేక 'సరే' అన్నాడు భజగోవిందం.

✦✦✦

ఎంగేజిమెంటుకు భారీగా ఏర్పాట్లు చేశాడు.

ఎంత ఇష్టంలేని అల్లుడు అయినా తన లెవల్ తగ్గకూడదని ఇరవై లక్షలు కాంట్రాక్టుకు మాట్లాడి అన్నీ సిద్ధం చేయమన్నాడు భజగోవిందం.

ఆహ్వానించిన వారందరూ దాదాపుగా వచ్చేశారు. ముహూర్తం దగ్గరపడుతున్నా కూడ వధూ వరులు కనపడడం లేదు. కొంచెంకూడ వీళ్ళకు సమయపాలన లేదని విసుక్కుంటూ వధువు గది దగ్గరకు వెళ్ళాడు భార్యను తొందరపెడదామని.

"సరసూ! ఇంకా ఎంతసేపే పిల్లను తయారుచేసేది. అవతల ముహూర్తం సమయమవుతున్నది. అక్కడ పంతులు గారు, అతిథులు అంతా ఎదురుచూస్తున్నారు" హడావుడి చేశాడు.

"ఏడ్చినట్టే ఉంది. ఇక్కడ అందరం పిల్ల కనపడక టెన్షన్‌తో చచ్చిపోతున్నాం. ఇప్పుడే వస్తానని అరగంట క్రితం వెళ్ళింది. ఇంతవరకూ రాలేదు!" తలపట్టుకుంది సరస్వతి.

"బావగారూ! మా అబ్బాయేమైనా వచ్చాడా ఇక్కడికి?..." అంటూ వచ్చాడు నీరూ తండ్రి వరదయ్య.

"అంటే మీ అబ్బాయి కూడ కనిపించటం లేదా? ఎక్కడికి పోయారండీ ఇద్దరూ ఒకేసారి. ఇష్టంలేకపోయినా పెళ్ళికి ఒప్పుకున్నాం కదండీ! ఇప్పుడు తలెక్కడ పెట్టుకోవాలి!" బోరుమన్నాడు భజగోవిందం.

"సార్..సార్...మీరంతలా దిగాలుపడి ఏడవకండి. వాళ్ళెక్కడికి పోలేదు... నాతో రండి చూపిస్తాను. అక్కడొక కొత్త ఈవెంట్ ప్లాన్ చేశాను. అందరినీ అక్కడికి రమ్మన్నాను. మీరూ రండి" అని ఏడవబోయిన భజగోవిందాన్ని తీసుకుని మండపం వెనుక వైపుకు తీసుకెళ్ళాడు ఈవెంట్ మేనేజర్. అందరూ వాళ్ళను అనుసరించారు.





దసరాలకి రెడీ అయిపోవాల. ఎంతిమ్మంటావ్? ఇదుంచు. తర్వాత చూద్దాం!" అంటూ బాబ్జీ గారు వంద నోటొకటి చేతిలో పెట్టి, సెల్లు మాట్లాడుతూ వెళ్ళిపోయారు లోపలికి.

నోటు అటూ ఇటూ తిప్పి చూసి, "ఎక్కడ వెయ్యాలి?" గొణుక్కున్నాడు బోసు.

"రండి" అంటూ తీసికెళ్ళాడు దేవయ్య.

తోట చివర పెద్ద రేకుల షెడ్డు. లోపల నేలంతా గచ్చు. రెండు స్టాండు ఫ్యాన్లు, ఏసీ, పెద్ద ఎల్ఈడీ టీవీ, ఫ్రిజ్జు, మినరల్ వాటర్ డబ్బాలు, ఆరేసిన టర్కిష్ తువ్వాళ్ళు! సువాసనల స్ప్రేలతో ఘుమఘుమ లాడుతోంది షెడ్డంతా!

గోడల మీద అనుష్క, తమన్నాల రంగుల పోస్టర్లు!

'బాబ్జీ గారి విడిదేమో' అనుకున్నాడు బోసు.

ఇంతలో వెనకనించి, నల్లగా నిగనిగలాడుతూ, ఏపుగా ఐరావతంలా బలిసిన ఓ భారీ దున్నపోతు అడుగులు వేస్కుంటూ వచ్చింది ఠీవీగా. తిన్నగా షెడ్డులోకి దారి తీసింది.

పక్కనే ఇద్దరు జమాజట్టీల్లాంటి సెక్యూరిటీ గార్డులు.

"పోతురాజు గారు వాకింగ్ నించొచ్చారు! మీరు పేంటు వెయ్యాల్సింది ఈయన మీదే! ఇటు అయ్యగారు, అటు అమ్మగారు' అన్నాడు దేవయ్య.

బోసు కళ్ళు తిరిగి పడబోయి నిభాయించుకున్నాడు!

'నేను బొమ్మలు వెయ్యాల్సింది దున్నపోతు వొంటి మీదా?? గోడ మీద కాదా??'

మర్నాడు అదే సమయానికి బఱ్ఱె ముందు ఉన్నాడు బోసు రంగు డబ్బాలు, బ్రష్షులు పట్టుకుని! 'ఎముకలు తగలకుండా నున్నటి కేన్వాస్ బావుంది' అనుకుంటూ టెస్టింగ్ కోసం టర్పెంటాయిల్ని బ్రష్షుతో తీసి కాస్త పావేడు బఱ్ఱె పొట్ట మీద.

అంతే! 'వాంయ్' అంటూ చెవ్వులదిరేలా ఘీంకరించి రెండు కాళ్ళూ గాల్లోకి లేపి ఊగిపోయిందది!! బోసు వెనక్కి పడిపోయాడు వెర్రి కేకొకటి పెట్టి! దేవయ్య ఒక్క అంగలో దూకి పట్టుకుని కంట్రోల్ చేసాడు పోతురాజుని.

పడిపోయిన తనను లేపకుండా దేవయ్య బఱ్ఱెకి ప్రాధాన్యత నిచ్చి వెళ్ళినందుకు తన బతుకు విలువ ఏపాటిదో తెలిసింది బోసుకి!

ఈలోగా ఓ లారీలో యాపిల్సూ, కేరట్లు, అరటిపళ్ళు వచ్చేయి పెద్ద బుట్టల్లో. వాటిని దింపి, ముందు పెట్టగానే పోతురాజు గారు నిర్లక్ష్యంగా వాటి వైపోసారి చూసి భోంచెయ్యసాగేరు.

తరవాత జీడిపప్పులూ, బాదాం, పిస్తాలు బస్తాల్లో తెచ్చి పక్కన పేర్చారు గోడ వార.

"ఇవన్నీ పోతురాజు గారికేనాండీ?" అడిగేడు బోసు.

ఆ మాత్రం తెలియదా అన్నట్టు చూసేడు దేవయ్య.

బట్టె పొట్ట మీద పెయింటు వర్క్ స్టార్ట్ అయింది.

"ఎర్ర రంగు సారుకి కనబడనియ్యకండి. చూస్తే తిక్కరేగుద్ది" అన్నాడు దేవయ్య సెల్ ఫోనులో పోతురాజు గారికి ముమైత్ ఖాన్ డాన్సు చూపిస్తూ, చేత్తో దువ్వుతూ.

రెండ్రోజులు గడిచేక మూడోనాడు– "ఇయ్యాల పేంటింగు కుదరదండి. సారు మూడ్ బావులేదు!" అన్నాడు దేవయ్య.

"ఏం? ఎవరన్నా వీరి మనోభావాలు దెబ్బ తినేలా మాట్లాడేరా?" అడిగేడు బోసు.

"రాజు గారికి రఫీ పాటలంటే చెడ్డిష్టం. ఎవరో వీధిలో లవుడు స్పీకర్లో కిషోర్ కుమార్ పాట పెట్టారు" అన్నాడు దేవయ్య. ఆ మర్నాడు కూడా సెలవే. "పోతురాజు గారు 'విత్తుపోతు' కదండీ. ప్రతి బుధవారం యెదకొచ్చిన పెయ్యలొస్తాయి. ఆటి కోసం ఆత్రంగా ఎదురు చూస్తా వుంటారండీ సారు" అన్నాడు దేవయ్య.

'ఆహా, ఈ సౌకర్యం కూడా ఉందా? ఈ బొమ్మల కోసం వారం సెలవు పెట్టా ఆఫీసుకి. ఎప్పటికవుతుందో?' నిట్టూర్చాడు బోసు.

బట్టె వైభవం గురించి భార్య కావేరికి కథలు కథలుగా చెప్పేవాడు బోసు.

'నేను స్వయంగా చూస్తే కాని నమ్మను' అంది కావేరి.

ఓ రోజు చక్కగా ఎర్రటి పట్టు చీర కట్టుకుని బోసు స్కూటరెక్కి వచ్చింది. షెడ్డులో పోతురాజు గారు కునుకు మీదున్నారు.

"యావండీ బర్రెతో ఓ సెల్ఫీ తీసుకుంటానండీ' అంటూ కాస్త దగ్గర కెళ్ళి వెనక్కి తిరిగింది. అప్పుడే కళ్ళు తెరిచిన పోతురాజు గారు ఎదురుగా ఎర్ర రంగు చీర కనబడేసరికి వెర్రెత్తిపోయి ఒక్క కుమ్ముతో కావేరిని గాల్లోకి ఎత్తి పడేశారు!!

"పొడిస్తే పొడిచింది గానీ సెల్ఫీ బాగా వచ్చిందండీ" అంది కావేరి నడుం నొక్కుకుంటూ.

"బతుకంటే ఆ బర్రెదే బతుకు! ఎంత గొప్ప జీవితం! మనమూ ఉన్నాం. ఛీ! ముష్టి బతుకులు! వచ్చే జన్మలోనైనా మనం దున్నపోతులుగా పుట్టాలని దేవుణ్ణి వేడుకుందామండీ..." అంది ఇంటికెళ్ళాక.

"నేనెప్పుడో నిర్ణయించుకున్నా దున్నపోతుగా పుట్టాలని! గిరీశం గారు 'కన్యాశుల్కం'లో చెప్పేరు కదా 'పొగ తాగనివాడు దున్నపోతై పుట్టున్' అని....

అందుకే నేను నాల్రోజుల్నించి సిగరెట్లు మానేసా!" అన్నాడు బోసు తనకి దున్నపోతు జన్మ ఖాయం అయిపోయిందన్న అమితానందంతో!!








# ఈవెంట్

శింగరాజు శ్రీనివాసరావు, 9052048706



"నువ్వు గొంతు చించుకుని అరిచినా... చచ్చి గీపెట్టినా ఆ అంబాజీపేట ఆముదం ముఖంగాడికిచ్చి పెళ్ళి చెయ్యనుగాక చెయ్యను!" నూనెలో వేసిన ఆవగింజలా చిటపటమన్నాడు శిఖరి తండ్రి భజగోవిందం.

"ఆయనకు ఏం తక్కువయింది డాడీ? ఎంచక్కా దేవరకొండలా ఉంటాడు. ఆయనస్టైల్ నాకు చాలా ఇష్టం!" వంపులు తిరిగింది శిఖరి.



కూడా దొరకదు. లక్ష్మి ఏమరపాటుగా వున్నప్పుడు రాజు హఠాత్తుగా ఆమెను లోయలోకి తోసేశాడు. లక్ష్మి ఆర్తనాదం చేస్తూ అగాధంలోకి పడిపోయింది.

అప్పుడు అక్కడెవరూ లేరు. రాజు పరిగెత్తుకుంటూ టూరిస్టులు ఉన్న చోటుకొచ్చి తన భార్య ప్రమాదవశాత్తు లోయలోకి పడిపోయిందని ఏడుస్తూ చెప్పాడు.

✦✦✦

రాజు మాటల్ని పోలీసులు కూడా నమ్మేశారు. జరిగినదాన్ని ఒక ప్రమాదంగా కేసు నమోదు చేసుకొని రాజు వద్ద స్టేట్‌మెంట్ తీసుకున్నారు. తర్వాత వారం రోజులు గాలించినా లక్ష్మి శవం దొరకలేదు. చివరికి రాజు ట్రైన్ లో తన వూరికి తిరిగొచ్చాడు.

రెండ్రోజుల తర్వాత మహారాష్ట్ర పోలీసులు నేరుగా రాజు ఇంటికొచ్చారు.

"నీ భార్యను లోయలోకి తోసి చంపినందుకు నిన్ను అరెస్ట్ చేస్తున్నాం!" అంటూ రాజు చేతులకు బేడీలు వేశారు.

రాజు నివ్వెరబోయాడు.

"ఆమె ప్రమాదవశాత్తు లోయలో పడిపోయింది కదా! నేను తొయ్యలేదు!" రాజు మొండిగా అన్నాడు.

"నువ్వు ఆమెను లోయలోకి తోస్తుండగా చూసిన ప్రత్యక్ష సాక్షి వున్నాడు!" ఎస్సై ధీమాగా అన్నాడు.

"నో!! నేను తోసినప్పుడు అక్కడెవరూ లేరు!" ఆవేశంలో అనేసి అంతలోనే నాలుక్కరచుకున్నాడు రాజు. ఎస్సై విజయగర్వంతో నవ్వాడు.

"నువ్వు చెప్పింది నిజం! ఆ సమయంలో అక్కడ ఎవరూ లేరు. మేం చీకట్లో బాణం వేశాం. అది సూటిగా తగిలింది. నీ అంతట నువ్వే నేరం ఒప్పుకున్నావ్" అన్నాడు ఎస్సై.

"నాపైన మీకు అనుమానం ఎందుకొచ్చింది?" అడిగాడు రాజు.

"దానికి కారణం నీ పిసినారితనమే! మా విచారణలో భాగంగా నువ్వు ఆన్‌లైన్‌లో చేసిన ట్రైన్ రిజర్వేషన్లను పరిశీలించాం. అప్పుడు నీ పైన మాకు అనుమానం కలిగింది. నీ వూరి నుండి ముంబైకి రెండు టికెట్లు బుక్ చేశావ్... కాని రిటర్న్ టికెట్ ఒక్కటే బుక్ చేశావ్. నీ భార్యను చంపాలని ముందే నిర్ణయించుకున్నావ్ కాబట్టి డబ్బు వృథా అవుతుందని ఆమెకు రిటర్న్ టికెట్ తీసుకోలేదు. నీ పిసినారితనమే నిన్ను చట్టానికి పట్టిచ్చింది!" అన్నాడు ఎస్సై.

ఆ మాట విని రాజు అసహనంగా జుట్టు పీక్కున్నాడు.





బహుమతి పొందిన కథ

# పుత్తడి ధరాఘాతం

కోనే నాగ వెంకట ఆంజనేయులు,
9290660220



**2000...**

"ఏమండోయ్ బంగారం ధర మళ్లీ పెరిగిందండీ" పేపర్‌లో వార్త చదువుతూ గొల్లుమంది మా ఆవిడ.

ఆ కేకకి తాగుతున్న కాఫీ – చొక్కా మీద ఒంపేసుకుని "ఎంత?" అని అడిగేను.

"పది గ్రాములు నాలుగు వేలు పై మాటేనండోయ్!" ఎప్పుడూ నయగారాలొలికించే కళ్ళు నయాగరాలు అవుతుండగా చెప్పింది వెక్కుతూ.

"సరే ఏం చేస్తాం? బాధ పడకు!" ఊరడించాను కప్పులో మిగిలిన ఆ నాలుగు చుక్కల కాఫీ గొంతులో ఒంపేసుకుని.

"బాధ పడకుండా ఎలాగండీ! ఎనభై వేలు నష్టం" కలకంఠి కంట కన్నీటి ప్రవాహం.

**2010...**

"యావండీ!" పెరట్లోంచి వస్తునే అరిచి బొబ్బ పెట్టింది నా శ్రీమతి.

"ఏమయిందే? పామేమైనా వచ్చిందా పెరట్లోకి?" గాబరా పడుతూ కర్ర అందుకున్నాను.

"పామైనా బావుండేదండీ! అంతకంటే ఘోరం!"

"కొంపతీసి కొండచిలువా?" కర్ర పారేసి గునపం కోసం వెదుకుతూ అడిగేను.

"కాదండి... బంగారం ధర మళ్లీ పెరిగిందండీ!!"

"ఉదయం పేపర్లో ఏం రాలేదు కదే అలా అని?"

"ఇప్పుడే పెరిగిందంటండీ. పది గ్రాములు పద్దెనిమిది వేలు దాటిందటండీ. పెరట్లో పిన్ని గారు చెప్పేరు!" ధరాపాతం విన్న మా ఆవిడ కళ్ళు ధారాపాతాలయ్యాయి.

"అంటే మూడు లక్షల అరవై వేలు లాస్ అంటావు. అంతేగా?" లెక్క వేసి చెప్పేను.

"అవునండోయ్... దేవుడోయ్..." ఆమె రోదన మా యింటి స్లాబ్‌ని చీల్చుకుని మిన్ను ముట్టింది.

**2020...**

"ఏమం....బంగా.....మళ్ళీ.... దండోయ్"

గత ముప్ఫై ఏళ్లుగా బంగారం ధర పెరిగిన ప్రతీ సారీ నాకు ఈ గోల లేక గోష అలవాటే కాబట్టి మా ఆవిడ 'ఏమండీ!' అని అక్రందించిన వెంటనే నా నోటెమ్మట–

"ఎంత?" అని వచ్చేసింది ఆటోమేటిక్‌గా.


"నలభై ఎనిమిది వేలు క్రాస్ చేసేసిందండోయ్!"

"అంటే తొమ్మిది లక్షలు అరవై వేలు నష్టం ఈ సారి!" నాలో గణిత మేధావి రామానుజం ఆవహించి లెక్క వేయించాడు.

"ఇంత దారుణమా? దేవుడా నీకు యిది న్యాయంగా ఉందా? రోజూ నీకు పూజ చెయ్యందే నోట్లో చుక్క నీరైనా పోసుకోనే? నా పూజలకు యిదా ఫలితం?" గోడు వెళ్లబోసుకుంటోంది గోడల మధ్యే ఉండిపోయిన వాడికి.

**2022...**

"యావండోయ్. ఈ మాయదారి రష్యా యుద్ధం కాదు గానీ బంగారం రేటు – ఆ రష్యా వాడు వదులుతున్న బాంబుల విమానాల కంటే పైకి వెళ్లిపోయిందండోయ్. పది గ్రాములు యాభై నాలుగు వేలు దాటేసింది నాయనోయ్. పది లక్షలు పైగా గోవిందా...గోవిందా" అంది








హాలీవుడ్ సిన్మా చూశాడు. అందులో హీరో భార్యను ఓ కొండపై నుంచి నెట్టి చంపి దాన్నొక ప్రమాదంగా పోలీసుల్ని నమ్మిస్తాడు.

రాజు కూడా అలాగే చేసి భార్యను వదిలించుకోవాలనుకున్నాడు. అలా చేస్తే ఒకే దెబ్బకి రెండు పిట్టలన్నట్టు భార్య పీడ విరగడ కావటమే కాకుండా ఆమె ఆస్తి అంతా తనకే వస్తుందనుకున్నాడు. నెట్‌లో బాగా సెర్చ్ చేసి తన పథకం అమలు చెయ్యటానికి ముంబై దగ్గరున్న ఖండాలా హిల్ స్టేషనే అనువైన ప్రదేశమని నిర్ధారణకొచ్చాడు.

హనీమూన్‌కి ఖండాలా వెళదామని రాజు చెప్పగానే లక్ష్మి ఎగిరి గంతేసింది.

రాజు వెంటనే ఆన్‌లైన్‌లో ముంబైకి రెండు ట్రైన్ టికెట్లు బుక్ చేశాడు. వారం తర్వాత తిరిగి రావటానికి రిటర్న్ టికెట్ కూడా బుక్ చేశాడు.

✦✦✦

ముంబైలో ట్రైన్ దిగిన రాజు, లక్ష్మి ట్యాక్సీలో ఖండాలా కెళ్ళి ముందే రూమ్ బుక్ చేసుకున్న హోటల్లో దిగారు. సాయంత్రం ఇద్దరు సరదాగా కొండలపై విహరించసాగారు.

రాజు ముందే నెట్‌లో చూసిన ఓ పెద్ద కొండ అంచుకి లక్ష్మిని తీసుకెళ్ళాడు.

అదొక నిర్జన ప్రదేశం. అక్కడి నుంచి అగాధం వంటి లోయలోకి పడిపోతే మనిషి శవం



బహుమతి పొందిన కథ

# మహా పిసినారి

ఆదోని బాషా,9440239828



రాజు పేరుకు మాత్రమే రాజు.

స్వభావరీత్యా మహాపిసినారి. ఎంగిలి చేత్తో కాకిని తోలడు. అందుకే అతని ఇంటిపై కాకులు కూడా వాలవు. రాజు పిసినారి అని వాటికి కూడా తెల్సిపోయింది.

పిసినారితనం అనేది రాజుకి వంశపారంపర్యంగా అంటిన జబ్బు. రాజు తండ్రి కూడా పిసినారే! పెళ్ళి చేసుకుంటే భార్యను జీవితాంతం పోషించాల్సి వుంటుందనే భయంతో ఆయన అసలు పెళ్లే చేసుకోకూడదనుకున్నాడట. కాని కట్నకానుకలకి ఆశపడి ఓ గొప్పింటి అమ్మాయిని పెళ్ళి చేసుకున్నాడు. పిల్లలు పుడితే ఖర్చు పెరుగుతుందని పెళ్ళికి ముందే వ్యాసెక్టమీ ఆపరేషన్‌కి సిద్ధమయ్యాడట. కాని పెద్దలు మందలించటంతో ఆ ప్రయత్నం మానుకున్నాడు. కాని రాజు పుట్టగానే ఆపరేషన్ చేయించుకుని పిల్లలకు శాశ్వతంగా ఫుల్ స్టాప్ పెట్టేశాడు.

రాజు పెరిగి పెద్దయ్యాక తండ్రిని మించిన పిసినారి అయ్యాడు.

డబ్బుకు లోటు లేకపోయినా అతను ఏడాదికి రెండు జతల దుస్తుల కన్నా ఎక్కువ కుట్టించు కోడు. పొడుగు చేతుల చొక్కాకి ఎక్కువ బట్ట అవసరమౌతుందని పొట్టి చేతుల చొక్కానే కుట్టించుకుంటాడు...చెప్పులు త్వరగా అరగకూడదని సుకుమారంగా నడుస్తాడు. టూత్ పేస్ట్ అయిపోతే అప్పడాల కర్రతో అదిమి లోపలున్న పేస్టును బలవంతంగా బయటికి తీసి వాడు కుంటాడు. టూత్ బ్రష్ ను ఏడాది వాడిన తర్వాత దాన్ని పారవేయ్యకుండా అంట్లు తోమటానికీ, రంగు కొట్టడానికి వాడుతుంటాడు. ఇలా రాజు చేసే ప్రతి పనిలో పిసినారితనం కొట్టొచ్చినట్టు కన్పిస్తుంది.

రాజు కూడా తండ్రి లాగే కట్నకానుకలకి ఆశపడి ఓ ధనవంతుల ఏకైక కూతురు లక్ష్మిని పెళ్ళాడాడు. లక్ష్మికి విలాసంగా జీవించటం అలవాటు. దుబారా ఖర్చులు చేసేది. భర్త ఎంత చెప్పినా విన్పించుకొనేదికాదు. పైగా హనీమూన్ కి తనను ఏదైనా హిల్ స్టేషన్ కి తీసుకెళ్లమని రోజూ భర్తతో పోట్లాడేది.

ఇలా ఏడాది గడిచింది.

లక్ష్మి రానురాను గయ్యాళిగా మారింది. రాజు ఆమెతో విసిగిపోయాడు. అప్పుడే అతనొక





నా శ్రీమతి గొంతు అని మీకు ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు కదా.

పాఠక మహాశయులారా – ఏమిటీ వీడి గోల అనుకుంటున్నారు కదూ? అయితే కింది పేరా కథ మొదటికి షిఫ్ట్ చేసుకుని మళ్లీ చదవండి.

**1990...**

"అయ్యో! వాడి చేతులు పడి పోను. మాయదారి సచ్చినోడు. పది గ్రాములు బంగారం మూడు వేలు పై మాటే. మొత్తం అరవై వేలు హుష్ కాకి!" మా ఆవిడ ఏడుపుని రైలు శబ్దం అధిగమించలేక పోతోంది.

అసలు సంగతేమిటంటే – 1990 లో మా పెళ్లి కి మా ఆవిడకు వాళ్ళ అమ్మగారు పెట్టిన చంద్రహారం, మామిడి పిందెల గొలుసు, తాళి బొట్టుతో సహా మొత్తం బరువు రెండు వందల గ్రాముల పై మాటే.

మా హనీమూన్ ప్రయాణంలో – ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో రైలు బయలు దేరి స్పీడ్ అందుకుంటూ ఫ్లాట్ ఫామ్ దాటుతోంది.

కిటికీ ప్రక్కనే కూర్చున్న మా ఆవిడ మెడలోంచి ఆ మూడు బంగారు వస్తువులూ అతి లాఘవంగా కత్తిరించుకుని క్షణాల్లో మాయమైపోయాడో చోర మహాశయుడు.

మొత్తం రెండు వందల గ్రాముల బంగారం.

అప్పుడు పది గ్రాముల బంగారం విలువ మూడు వేల రెండు వందలు. అప్పుడు అరవై నాలుగు వేల రూపాయలు పోయాయని దొర్లి దొర్లి ఏడ్చింది.

అప్పటినుంచీ.... ఆ బాధ మరిచిపోతున్నప్పుడల్లా ఏటేటా బంగారం ధర పెరిగినప్పుడు మళ్లీ ఆ విషయం గుర్తుకు తెచ్చుకుని అప్పటి ధరతో యిప్పటి రేటు పోల్చి చూసుకుని పెరిగిన నష్టం తలుచుకుని మళ్ళీ మళ్ళీ శోకండాలు పెట్టడం అలవాటై పోయిందావిడకు.

ఇహ... అప్పటి నుంచి మా ఆవిడ నోటి నుండి 'ఏవండోయ్' అన్న కేక ఎప్పుడు వెలువడుతుందోనని ప్రతీ క్షణం భయపడి చస్తున్నా.

అయ్యా అదీ కథ!– అదే కథ!! నా వ్యధ!!!

మరి ఈ కథకి ముగింపు ఏదీ గురూ గారూ అంటారా?

శిష్యా! యిది అనంతం!



బహుమతి పొందిన కథ

# మనసే మజ్జిగ పులుసైన వేళ

గంగాధర్ వడ్లమన్నాటి, 9908445969



"**అ**దేవిటి గిరీ! మరీ చిత్రంగా మాట్లాడుతున్నావ్! మనం గత నాలుగేళ్ళుగా ప్రేమించుకున్నాం. ఆ విషయం మనిళ్ళలో చెబితే... నా మెళ్ళో ముళ్ళేయడానికి గాను మన పెద్ద వాళ్ళు కళ్ళెర్రజేసి ముళ్ళల్లా అడ్డుపడకుండా... పళ్ళన్నీ బయటపెట్టి మరీ సరే అని సమ్మతించారు. పెళ్ళుమని నిశ్చితార్థం కూడా అయిపోయింది. కానీ పెళ్ళికి ముందు నువ్వూ, మీవాళ్ళు ఇలా పది లక్షల కట్నం అడగడవేవిటీ?!" అడిగింది మానస ఆశ్చర్యంగా.

"ఏం చేయను చెప్పు! నిశ్చిత్తార్థానికి ముందు నువ్వు సాఫ్టువేరు ఎంప్లాయ్‌గా పనిచేసేదానివి...







ముప్ఫై కోట్ల ఆస్తి ఇస్తున్నాను. ఇక మిగిలినది నా మనవలు. పెద్ద మనవరాలు నిక్కీ. అదే నిఖిత. విశ్వం కూతురు. 'నేను 'టీ' అడిగిన మూడు నాలుగు గంటల్లోనే తెచ్చేసేది! అప్పటికి నేను మరచిపోతే, పాపం! గుర్తు చేసేది. ఆమె 'టీ' అమోఘం. చల్లపరచుకునే అవసరమే లేదు! మిఠాయి తినే అవసరం కూడా రాదు. ఆ 'టీ' తాగితే ఇక ఏదీ తాగాలని అనిపించదు. అలా..'అమోఘంగా, తొందరగా' 'టీ' కాచే చాతుర్యం గల ఆమెకు పదిహేను కోట్ల ఆస్తి ఇస్తున్నాను. మిగిలినది-నా రెండో మనవరాలు- స్వరూప్ పెద్ద కూతురు, పద్మావతి. ఇది నన్ను సతాయించేది. 'తాతయ్యా! టీ ఎలా వుంది? చక్కర వెయ్యాలా?' అంటూ ప్రశ్నలతో చంపేసేది. వేడి వేడిగా వుండే 'టీ' 'వూ వూ' అంటూ వూదుకుని తాగేవాడిని. ఈ 'వూ... వూ...' గర్ల్‌కి పాతిక లక్షలే ఆస్తి! దానికదే శాస్తి! నా పెద్ద మనవడు విశ్వం సుపుత్రుడు-'హేరీ'! వీడిది, నా పేరే హరిశ్చంద్ర ప్రసాద్! వీడు నన్ను పార్క్‌లో వాకింగ్‌కి తీసుకు వెళ్ళి, నా 'స్వేచ్ఛ' భంగం కలగకుండా నా మానాన నన్ను వదిలేసేవాడు. నేను ఎంతో తెలివిగా ఇంటికి చేరుకునేవాడిని. నా తెలివిని గుర్తు చేసి, నా పేరు రెండక్షరాలకి కుదించేసి ఘనకార్యం చేసిన వీడికి పదిహేను కోట్లు! ఇక నాలుగో మనవడు స్వరూప్ కొడుకు, ప్రసాద్! వాకింగ్‌కి వెళ్ళినప్పుడు నా తోకలాగా నా వెంట వుండేవాడు. వాడు నాకు ఎక్కడా పడే అవకాశం ఇచ్చేవాడు కాదు. 'వాకింగ్ స్టిక్'లా వుండే వీడికి 'పనిష్మెంటు' గా ఇరవై లక్షలు ఇస్తున్నాను."

చిత్రమైన హరిశ్చంద్ర ప్రసాద్ వీలునామా చూసి అందరూ అయోమయానికి గురయ్యారు.

లాయర్ చదవడం ఆపి అన్నాడు...

"ఇంత దారుణం నేను కూడా ఊహించలేదు. ఇదంతా హరిశ్చంద్ర ప్రసాద్ గారి స్వార్జితం! అందుకని దీనిలో వాదోపవాదాలకి తావు లేదు." అని...

"ఒక్క నిమిషం... చివరలో ఇంకో పేరా వుంది. అది చదవడం మరచి పోయాను. 'స్వరూప్‌కీ, ప్రసాద్‌కీ, పద్మావతికీ డబ్బు వెంటనే అందుతుంది! విశ్వం, హేరీకీ, నిక్కీకి రావలసిన మొత్తం వంద కోట్లు, నా 'నూట పదహారో' పుట్టిన రోజునాడు అందుతాయి! అంతవరకూ ఈ ఆస్తి అంతా స్వరూప్ అధీనంలో వుంటుంది... దానిపై వచ్చే ఆదాయం మాత్రమే స్వరూప్‌కి దక్కుతుంది!" లాయర్ చదవడం ఆపి, వీలునామా మళ్ళీ కవరులో పెట్టి సూటు కేసులో పెట్టాడు.

విశ్వం, హేరీ, నిఖితా అయోమయంలో పడ్డారు.

'తాత నూట పదహారో పుట్టిన రోజు ఎప్పుడు? ఎన్నాళ్ళు ఆగాలి!' నిఖిత అడిగింది లాయర్‌ని.

"మొన్ననే వెయ్యిపున్నములు అయ్యాయి. ఇంకా నూట నలభై నాలుగు పున్నములు ఆగాలి! అంటే ఓ ముప్ఫై ఆరు సంవత్సరాలు!" అన్నాడు లాయర్!

లాయర్ అతనికేసి కొరకొరా చూసి– "నా వివరాలు కాదు నాయనా! మీ నాన్న రాసిన విల్లులో వున్నది వున్నట్టు చదువుతున్నాను! ఇవి మీ వివరాలే!" అన్నాడు.

'ఏడిచావ్ లే! ఎదవ సచ్చినోడ! ఇక చదువు!" అన్నది ఇంతకు ముందు 'బే' అన్న గొంతు.

లాయర్ ముఖం జేగురు రంగులోకి మారింది.

'సంతోషం బాబూ! ఇక పెద్దాయన రాసినది నాకూ ఆ రాతలకీ ఏమి సంబంధం లేదు. నేను చదువుతాను... అంతే! ఇక తిట్లు ఆపండి!"

"నా పెద్ద కొడుకు విశ్వం! రెండో కొడుకు స్వరూప్! కూతురు అనన్య! నేను లేకపోవడం వాళ్ళకి ఎంత బాధ కలుగుతుందో నేను ఊహించగలను!" అప్పుడు అనన్య పెద్దగా ఏడుస్తూ వుంటే.. 'ఇక ఆపు నీ ఓవర్ యాక్షన్! ఇప్పుడు నాన్న లేడు! నీ నటన వేస్ట్!" అన్నాడు విశ్వం అనన్యని చిరాగ్గా చూసి!

"ఇక ఆపండి!" అని లాయర్ ఓండ్ర పెట్టి... అందరికేసి చూసి–" మీరు ఆపితే, నేను మొదలెడతాను!' అన్నాడు. అందరూ సైలెంట్ అయిపోయారు.

"నాకు తెలుసు మీరు నా గురించి ఎంత ఏడుస్తూ వుంటారో! నాకు నూరు కోట్ల పైన ఆస్తి వుంది. అది అంతా మీకే! ఇక నవ్వండి!" అని లాయర్ అందరికేసీ చూశాడు. అనుకున్న రియాక్షన్ వచ్చింది. ఫెళ్ళున అందరూ విరగబడి నవ్వారు. లాయర్ చదవడం మొదలుపెట్టాడు.

'ఇక వినండి. విశ్వం...నా పెద్ద కొడుకు. వీడు నాకు ఎంతో ఇష్టం! పై చదువులు చదువుతానని ఎప్పుడూ డబ్బు అడిగేవాడు కాదు. ఏదో సంసార పక్షంగా నాకు తెలీకుండా తీసుకునేవాడు! వాడు 'ఇంటర్' పూర్తి కాకముందే చదువు మానేసి, వాడికి నచ్చిన దారి చూసుకున్నాడు... ఎప్పుడూ ఇంట్లో ఉండేవాడు కాదు. అందుకు నాకు బాగా డబ్బు మిగిల్చిన విశ్వానికి యాభై కోట్ల ఆస్తి ఇస్తున్నాను."

విశ్వం ముఖం వెలిగిపోయింది. చదువంటే తనకి ఇష్టం లేదు. స్కూల్ వెనక 'తాటి'చెట్లు, ఆ పక్కనే మర్రిచెట్టుకింద 'పేకాట' అంటే తనకి తెలియకుండానే ఇష్టం ఎక్కువై పోయింది.

'ఇక రెండోవాడు స్వరూప్... వీడు విశ్వానికి వ్యతిరేకం. 'చదువు... చదువు' అంటూ వేలకివేలు తగలేసే వాడు. వీడికి 'హాటు'గా ఓ కోటి ఇస్తున్నాను!' స్వరూప్ విద్యాధికుడు. ఓ ప్రైవేటు కంపనీలో 'ఎక్జుక్యూటివ్'గా పని చేస్తున్నాడు. స్వరూప్ చిన్నబుచ్చుకుని మౌనంగా వుండి పోయాడు. అన్నకి యాభై కోట్లు! తనకి ఒకటే!

'ఇక అనన్య! నాకు చాలా మేలు చేసింది. తనకి వివాహం చేసే 'పెద్ద గండంనుంచి' నన్ను కాపాడింది. మతాంతర వివాహం చేసుకుని, మా కుటుంబం పేరు పైకి తీసుకు వచ్చింది! అనన్య పెళ్లి ఎక్కడైందో, ఎప్పుడైందో, కూడా తెలియకుండా జాగ్రత్త పడింది! అందుకే ఆమెకు





కానీ నిశ్చితార్థం తర్వాత నీ ఉద్యోగం పోయింది. పైగా ఇకపై ఉద్యోగం చేయనంటున్నావ్!... అందుకే కొంత సెక్యూర్డ్ లైఫ్ కోసం..." అన్నాడు నేల చూపులు చూస్తూ.

"అంటే నా ఉద్యోగం చూసే నువ్వూ, మీ వాళ్ళు 'ఊ' అన్నారన్నమాట... లేకపోతే 'ఉ,ఊ' అనేవారన్నమాట!"

"అలా అని కాదు...పెళ్ళయ్యాక మనకంటూ కొంత అమౌంట్ ఉంటే మంచిదని, మనకది సెక్యూరిటీగా ఉంటుందనీ అడగడం. నాదీ ప్రవేటు ఉద్యోగమే, నీకు తెలుసు కదా! అందుకే మా అమ్మ నాన్నా అడిగింది కూడా నాకు సబబే అనిపిస్తోంది."

"అదేంటి గిరీ! ఖండించాల్సిన నువ్ కూడా గోడమీద గండుపిల్లిలా మాట్లాడుతున్నావ్! అసలు దీని గురించి మా నాన్న..." అని ఆమె ఇంకేదో చెప్పేంతలోనే...

"తప్పేం ఉంది చెప్పు! రేపు మనకి లైఫ్‌లో ఓ భరోసా పడి ఉంటుంది. ఇక్కడివరకూ వచ్చాక మీ వాళ్ళు కూడా కాదనలేరు. ఒకవేళ కాదూ, కూడదూ అని చేదుగా మాట్లాడితే, నలుగురిలో మీకే కొండంత బాధ, అవమానం. కనుక చచ్చు పుచ్చు ఆలోచనలు మాని, మీ వాళ్ళకి గుచ్చి గుచ్చి మరీ నచ్చ జెప్పి ఒప్పించు...ఏదైనా నువ్వు అడగడంలోనే ఉంది. మీ నాన్నకి కూడా నువ్వొక్క దానివేగా కూతురివి. ఎలాగో నీకో తమ్ముడు ఉన్నాడు కనుక... ఈ డబ్బుకి మూడింతలు మీ తమ్ముడి పెళ్ళప్పుడు వసూలు చేసుకోవచ్చులే...ఏమంటావ్?" అడిగాడు తేలిగ్గా.

"గిరీ! నువ్వన్నది విన్నాక నిన్ను తన్నాలన్నంత కోపం వస్తోంది...కానీ నువ్వన్నదీ లాజిక్కే! కనుక ఓసారి బాగా ఆలోచించి ఓ నిర్ణయం తీసుకుంటాను." అంటూ అక్కడినుండి వెళ్ళిపోయింది మానస.

మరుసటి రోజు కాళ్ళూపుతూ ఖాళీగా కూర్చుని టి.వీ చూస్తున్న సమయంలో...

మానస దగ్గర నుండి ఫోన్ వచ్చింది. ఆ ఫోన్ వంక చూస్తూ, తనలో తను చిన్నగా నవ్వుకుని–

'ఇప్పుడు ఫోన్ ఎత్తగానే, మానస ఏడుపు స్వరంతో, మీరడిగిన డబ్బు మా నాన్న ఇస్తానన్నాడూ, దయచేసి ఈ పెళ్ళి మాత్రం ఆగకుండా చూడమన్నాడూ అంటూ కళ్ళు తుడుచుకుని ఏడుపుగొట్టు రాగాలు తీస్తుంది.' అని మనసులో అనుకుని, ఫోన్ లిఫ్ట్ చేసి... "మానసా చెప్పు!" అన్నాడు కొంచెం నిర్లక్ష్యం పోతూ!

"నువ్వు చెప్పింది బాగా ఆలోచించాను గిరీ! నా మనసుని కూడా అడిగి చూశాను... చివరిగా నువ్వు చెప్పిందే నిజం అనిపించింది. ఎప్పుడూ సెక్యూర్డ్ లైఫ్ ఉండాలి. అందుకే ఓ నిర్ణయం తీసుకున్నాను. నీ వాట్సప్ చూడు!" అంటూ ఫోన్ పెట్టేసింది.

"నా ఆన్‌లైన్ అక్కౌంట్‌కి డబ్బులు మొత్తం ట్రాన్స్‌ఫర్ చేసి, ఆ స్క్రీన్ షాట్‌ని వాట్సాప్‌లో పెట్టినట్టుంది" అనుకుంటూ తన వాట్సాప్ ఓపెన్ చేసి చూసి–

"నో!" అని అరిచి...

నెత్తి బాదుకుని కళ్ళు తుడుచుకున్నాడు. ఆ వాట్సాప్‌లో మానస తన బావని రిజిస్టర్ ఆఫీసులో పెళ్ళి చేసుకున్న ఫోటోలున్నాయ్.

వెంటనే మానసకి ఫోన్ చేసి– "ఏవిటి నువ్వు చేసిన పని! అది కూడా మనకి నిశ్చితార్థం అయిపోయాక..." అడిగాడు మండిపోతూ.

"తియ్యటి గడ్డ పెరుగులాంటి నా మనసు, నిన్న నీ మాటలతో పులుపెక్కి మజ్జిగ పులుసులా పలచబడిపోయింది... భవిష్యత్తులో మన సెక్యూరిటీ కోసం ఆ డబ్బు అడిగానన్నావ్...అది ఇపుడు ఇచ్చినా మళ్ళీ అడగవని గ్యారంటీ లేదు. పోనీ నిన్ను బ్రతిమాలి ఆ డబ్బు ఇవ్వకుండా నన్ను పెళ్ళాడటానికి నిన్ను ఒప్పించినా... రేపు నీ ఉద్యోగానికి ది ఎండ్ పడితే, కథ మళ్ళీ టైటిల్స్ నుండి మొదలు కావచ్చు...

అన్నిటికంటే ముఖ్యంగా, నిశ్చితార్థం అయిపోయాక నువ్ ఇలా అడగడంతో, నీ మీద నేను పెట్టుకున్న నమ్మకం మొత్తం పెంటకుప్ప పాలయింది. ఇప్పుడే ఇలా అంటున్నావ్! రేపు పెళ్ళయితే నీ బుద్ధి ఇంకా ముళ్ళపందయిపోయి, కుళ్ళు కోర్కెలడిగి నా మనసుని తూట్లు పొడిచి జల్లెడ చేసేయొచ్చు... అందుకే అన్నీ ఆలోచించాను, ఆనక నా లైఫ్ లో మన ప్రేమ పేజీని చించాను... నా జీవితం సెక్యూర్‌గా ఉండాలంటే మా బావే కరెక్ట్ అనిపించి, నీ ప్రేమకి కర్టెన్ దించాను. మన విషయం మొత్తం చెప్పి మా బావని పెళ్ళి చేసుకున్నాను. అతను గవర్నమెంట్ ఎంప్లాయ్ కూడా." అని ఊపిరి పీల్చుకుని...

"అసలు విషయం చెప్పడం మరిచిపోయాను. మా నాన్న ఎప్పుడో ఆస్తిలో నాకూ మా తమ్ముడికీ సమాన హక్కు అని వీలు వ్రాసారు... అలాగే నీకు మన పెళ్ళిలో, నాన్న రిటైర్మెంట్ అమౌంట్‌లో సగం, అంటే ఇరవై లక్షలు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు కూడా. అది చెబుదావనే నిన్న నేను నీ దగ్గరకి వచ్చాను. కానీ నువ్వు తొండ బుద్ధితో తొందరపడి... నీ అసలు రంగు నువ్వే బయట పెట్టుకున్నావ్!... దాంతో నేను ఒడ్డున పడ్డాను!!" అని ఆమె చెప్పి ఫోన్ పెట్టేయడంతో...

"ఇప్పుడు నా మనసు మజ్జిగపులసయిపోయిందిరా దేవుడో!!" అని మరోసారి తలబాదుకుని కళ్ళు తుడుచుకున్నాడు.





బహుమతి పొందిన కథ

# వీలునామా



'గంటి రమాదేవి', 9490190908

సహస్ర చంద్రోదయదర్శనం పూర్తి చేసుకున్న హరిశ్చంద్ర ప్రసాద్, బంధువులకి, కొడుకులకి, మనవలకి ఇరవైఒక్క రోజుల నోటీస్ ఇచ్చి, 'పై వాళ్ళు నన్ను పిలుస్తున్నారు' అని ఆఖరిసారి అరచి కన్ను మూసాడు.

పద్నాలుగో రోజు... 'ఆస్తుల పంపకం తాలూకు వీలునామా వివరాలు ఈ రోజు వెల్లడి అవుతాయి.' అని కబురు పెట్టాడు హరిశ్చంద్ర ప్రసాద్ ఫ్యామిలీ లాయర్.

విశాలమైన ఇంటి ఆవరణలో అందరూ ఆసీనులయ్యారు. ముసలాడు తన కోట్ల ఆస్తిని 'ఎవరికి ఎంత ఇస్తాడు?' అన్న ఉత్కంఠ అందరిలోనూ వుంది. హరిశ్చంద్ర ప్రసాద్ మనసులో ఏముందో ఇంత వరకు వెల్లడి కాలేదు. లాయర్ తన సూట్ కేసు తెరిచి 'సీల్డ్ కవరు' అందరికీ చూపించి, 'ఓకేనా' అని అరిచి తెరిచాడు.

"మీరు సరే అంటే నేను ఇది చదువుతాను." అన్నాడు.

'తొందరగా చదువ్ బే!" అన్న మాట ఎవరు అన్నారో ఆ లాయర్ కనుక్కోలేకపోయాడు.

'నాకు ఇద్దరు కొడుకులు, ఒక కూతురు!' అని లాయరంటే.. "మీ కుటుంబ వివరాలు మా కెందుకు?" అన్నాడు విశ్వం!



అది ఆరంభం మాత్రమే. ఆ తరవాత వడ్డిస్తున్న వాళ్ళందరూ అదే ధోరణి. ఆనందరావు ముఖంలోకి జాలిగా చూడటం, పక్క వరసకి కదిలిపోవటం! ఆనందరావుకి ఏడుపొచ్చింది. ఆపుక్కూర్చున్నాడు – మొహమాటం వల్ల కొంతా, బాగుండదు గనక, కొంతా!

చివరికి, ముద్దపప్పు తప్ప మరే వంటకమూ అతడి ఆకు వైపు చూడలేదు. కనీసం పచ్చళ్ళు... ఊహుఁ వెయ్యలేదు. మొగమాటపు ఆనందరావు గోణిగినట్టు అడిగినా, వడ్డించేవాళ్లు ఓ జాలి చూపు అతడికేసి విసిరి, వెళ్లిపోసాగారు. అంతకన్నా అడగటం అతడికి చేతకాలేదు. ఓ లడ్డూలు లేవు, ఓ పూర్ణం బూరెలు రావు, బొబ్బట్లు కానరావు, పులిహోరకి గతిలేదు, పాయసం లేదు, నెయ్యికారుతూ ఊరిస్తున్న రవ్వకేసరి కూడా అతడిని దాటుకు వెళ్లిపోయింది.

అన్నం మాత్రం తగు మోతాదులో వడ్డించారు. నీరు గారే తోటకూర, నెయ్యి పడని ముద్దపప్పు, ఆదరంగా వడ్డించిన ముక్కల పులుసు, ఆఖర్న పోసిన మజ్జిగతో అన్నం తిన్నాననిపించి, నీరసంగా లేచిపోయాడు ఆనందరావు, 'ఇంతకన్నా హోటల్ తిండి వందరెట్లు నయం' అనుకుంటూ.

అందరికీ దక్కిన విందు భోజనం తనకెందుకు దక్కలేదో అతడికి అర్థం కాలేదు. భుక్తాయాసంతో త్రేపుతూ, పందిట్లో వచ్చి కలిసిన సుబ్బారావు...

"భోజనాలు అదిరిపోయాయి. ఇక వెళదామా! " అంటే... "ఊఁ!" అని మూలిగాడు.

✦✦✦

"మా ఆయనకి, బి.పి., సుగరు, కొలెస్టరాలు, థైరాయిడూ... సర్వ రోగాలూ ఉన్నా, అన్నిటినీ మించిన రోగం– జిహ్వా చాపల్యం ఉందే! నేను రావటం లేదు గనక, నువ్వు కాస్త శ్రద్ధ తీసుకుని, ఆయన విస్తట్లో, స్వీట్లు, అతి కారాలూ, నూనె వేపుళ్లూ పడకుండా చూడవే...అని చిలక్కి చెప్పినట్టు చెబితే, ఏం చేసావే నువ్వు? ఈయన, నవకాయ పిండివంటలు తిని వచ్చానంటూ లొట్టలేసుకుంటూ వర్ణిస్తున్నారూ?" ఫోన్ లోనే అరిచింది మహాలక్ష్మి, స్నేహితురాలిమీద.

"చివరి నిమిషంలో కొంప మునిగిందే తల్లీ! మీ ఆయన పంక్తి చివరన కూర్చున్న విషయం నేను గమనించుకుని, వడ్డన వాళ్ళకి గట్టిగా చెప్పి ఉంచాను, ఆ ఆఖరి సీట్లో వడ్డన విషయంలో స్ట్రిక్ట్ గా ఉండమని. వాళ్ళు అలాగే చేస్తున్నామని చెప్తూ వచ్చారు కూడా.

భోజనాల చివరలో, అరటి పండు, తాంబూలం కవర్లు నేను స్వయంగా ఇద్దామని వెళ్ళేసరికి, ఆఖరి సీట్లో మీ అద్దె కుర్రాడు కనబడ్డాడు. అప్పుడు తెలిసింది, ఇందాక నేను చూసి వెళ్ళాక, మా వారు వచ్చి, మీ వారిని చోటు మార్చి కూర్చోపెట్టారుట! పాపం, మీ అద్దె కుర్రాడికి పడింది పథ్యపు భోజనం." నవ్వాపుకోలేకపోయింది మిత్రురాలు.

ఏడుపు మొహం పెట్టింది మహాలక్ష్మి.





బహుమతి పొందిన కథ

# ఎంత ఘాటు ప్రేమయో!




ఉప్పలూరి మధుపత్ర శైలజ,
7032094260

**"కాం**తం! నాకు ఈరోజు ఆఫీసులో అర్జెంట్ మీటింగ్ ఒకటుంది. రాత్రికి కూడా ఆలస్యమౌతుందేమో! నా కోసం ఎదురు చూడకు!" అంటూ వంటింట్లోవున్న భార్య కాంతానికి, హాల్లో ఉన్న అమ్మానాన్నలకు ఒకేసారి వినిపించేలా గట్టిగా చెప్పి బయటకు వెళ్ళిపోయాడు గోపాలం.

"ఇదేమిటండి! ఆఫీసులో మీటింగులంటాడు. అలా పిచ్చిపిచ్చి పూల చొక్కాలు, జీన్స్‌పాంట్లు వేసుకుని వెడతాడు?" అని అనుమానంగా భర్త పరంధామయ్యను అడిగింది గోపాలం తల్లి పార్వతమ్మ.

"మనకెందుకు చెప్పు! వాడి గురించి వాడి పెళ్ళాం చూసుకుంటుంది. కోడలుపిల్ల వేడివేడిగా గారెలు వేస్తోందనుకుంట!" వస్తున్న కమ్మని వాసనలను ఆఘ్రాణిస్తూ భార్యతో అన్నాడు పరంధామయ్య.



ఇంతలో– "అత్తయ్యా! ఓసారిటురండి. ఈ గారెలను పట్టుకెళ్ళి మామయ్యగారికి ఇవ్వండి. వేడి చల్లారిపోతాయి!" అని అంటున్న కోడలి మాటలకు... వంటింట్లోకి వెళ్ళి ఓ ప్లేటులో నాలుగు గారెలు పెట్టుకొచ్చి భర్తకు ఇచ్చింది పార్వతమ్మ.

"అబ్బబ్బా! ఎండలు ముదిరిపోయాయి. ఎంత వేడిగా ఉందో? అత్తయ్యగారండి! మీకు

ఇవిగో గారెలు... నేను గుడికెళ్ళాల్సిన పనుంది. " అంటూ లోపలికెళ్ళి తయారయ్యి వచ్చింది కాంతం.

టీషర్ట్, ప్యాంట్, ఫుల్ మేకప్‌తో బ్యాగ్ తీసుకుని గుడికెళ్ళొస్తానని అత్తమామలకు చెప్పి బయటకు వెళ్ళింది కాంతం.

పార్వతమ్మకు కొడుకు, కోడలి ప్రవర్తనలు మింగుడు పడటంలేదు.

"ఇది దేనికి దారితీస్తుందో?" అని మనసులో అనుకుంటూ...

"ఏమిటీ పిల్లల వైఖరి?" అన్నట్లుగా దిగులుగా భర్తవైపు చూసింది పార్వతి.

ఇలా ప్రతిరోజూ పార్క్‌కో, గుడికో వెళ్ళాలని కోడలు బయటకు వెళ్ళిపోవటం, ఎప్పుడోగాని రాని పోస్ట్‌మాన్ దాదాపుగా ప్రతిరోజూ వచ్చి అందమైన కవర్లను కాంతానికి ఇవ్వటం... ఆ ఉత్తరాలను చదువుతూ 'గోపీ' అంటూ తన్మయత్వంతో ఫోనులో ప్రేమ కబుర్లను చెప్పుకోవటం కాంతానికి నిత్యకృత్యాలయ్యాయి.

ఆరునెలలుగా జరుగుతున్నా ఈ బాగోతాన్ని కొడుకుకు చెప్పినా పట్టించుకోకపోవటంతో విసిగి వేసారిపోయిన పార్వతమ్మ, వియ్యాలవారికి ఫోనుచేసి–

"అర్జంట్‌గా మీరు బయలుదేరి రండి! ఓ ముఖ్యమైన విషయం చెప్పాలి!" అంటూ పిలిచింది.

ముఖ్యవిషయమంటే, "కూతురు కాంతం కడుపు పండిందేమో?" అని తలచిన వియ్యాలవారు మరునాడు మధ్యాహ్నానికి, చలిమిడి చేసి, స్వీట్స్, హాట్స్, పళ్ళు, పువ్వులు పట్టుకొచ్చారు.

విషయం తెలియని పరంధామయ్యగారు వియ్యాలవారిని చూసి ఆశ్చర్యపోయి, సాదరంగా ఆహ్వానించారు. పార్వతమ్మగారు మాత్రం ఎదో మొక్కుబడిగా వచ్చినవారిని పలకరించారు.

దాంతో "ఏమయ్యిందో? ఏమిటో?" అని కాంతం తల్లి కంగుతింది.

"కాంతం ఏది వదినా?" అని అడిగింది.

"ఏ రాచకార్యం చేయటానికి వెళ్ళిందో? ఏమో? మీ అమ్మాయి. కాసేపట్లో వస్తుందిగా మీరే అడగండి!" అని నిష్టూరంగా బదులిచ్చింది పార్వతమ్మ.

బయటనుండి సెల్ మాట్లాడుతూ వచ్చిన కాంతం తల్లిని చూసి– "గోపీ! నీకు మరలా కాల్ చేస్తాను. సాయంత్రం నువ్వు తప్పక మా ఇంటికి రావాలి!" అని చెప్పి...

"అమ్మా!" అంటూ ఆనందంగా ఆలింగనం చేసుకుంది.

"నేనే ఫోను చేసి మిమ్మల్ని రమ్మనమని చెబుదామనుకున్నాను. మీరే నా మనసులో మాటను గ్రహించినట్లుగా వచ్చేశారు. మీకో మంచి మాట చెప్పాలి!" ఉబ్బితబ్బిబైపోయింది కాంతం.

సాయంత్రం కాగానే కాంతం మోడ్రన్ డ్రస్సులో అందంగా తయారయ్యింది.

పెద్దవాళ్ళు నలుగురు హాల్లో కూర్చునుండగా... "మీకో ప్రత్యేకమైన వ్యక్తిని పరిచయం





జాగా దొరక్క, ఇద్దరూ ఒక పక్కన నిలబడిపోయారు. మొదటిరౌండ్‌లో వడ్డనలు మొదలయ్యాయి. కూర్చున్నవారి ఆకుల్లో పడుతున్న లడ్డూలు, బొబ్బట్లు, పూర్ణం బూరెలు, పాయసం, బజ్జీలు, పులిహోర చూస్తున్న ఆనందరావుకి నోట్లో నీళ్లురుతున్నాయి.

ఊరుతున్న నీళ్ల మధ్య మాయబజార్‌లోని 'వివాహ భోజనంబు' పాట నానుతోంది. ఏం జరగనున్నదో తెలియదు గనుక, ఒకసారి సుబ్బారావు వైపు ఆరాధనాపూర్వకంగా చూశాడు.

అరగంట అతి కష్టం మీద గడిచాక, రెండవరౌండు మొదలయింది.

మొదటి పంక్తిలో ఒక చివరగా చోటు దొరికింది సుబ్బారావుకీ, ఆనందరావుకీ.


సమారాధన జరిపిన మిత్రుడి భార్య పంక్తుల మధ్య కలియ తిరిగి– "మొహమాటం లేకుండా భోం చెయ్యండి!" అని చెప్పి, వెళ్లింది. ఆ వెనకే వచ్చాడు సుబ్బారావు స్నేహితుడు...

"ఓ!... మీ టెనెంట్‌తో కూర్చొన్నావా! అవతలి వరసలో మన ఫ్రెండ్స్ నీ గురించి వెతుకుతున్నారు!" అన్నాడు.

'పోనీ అక్కడికే వెళ్ళండి' అన్నట్టు చూశాడు ఆనందరావు.

సుబ్బారావు లేచి, అవతలి వరసవైపు వెళ్లిపోయాడు. మరింత చివరికి జరిగి, విశాలంగా కూర్చున్నాడు ఆనందరావు. ఆకుపచ్చగా మెరిసిపోతున్న అరిటాకు మీద నీళ్ళు జల్లి, శుభ్రంగా తుడుచుకున్నాడు. ఆకలి ఆవురావురుమంటూ దంచేస్తోంది.


వడ్డన మొదలయింది. కూరలు వడ్డిస్తున్నారు. అక్కడిదాకా నాలుగు రకాల కూరలూ వడ్డిస్తూ వచ్చిన వ్యక్తి, ఆనందరావు దగ్గరకు వచ్చేసరికి, అతడి మొహం లోకి తేరిపార చూసి, బంగారు రంగులో నోరూరిస్తున్న చేమదుంపల వేపుడు, మసాలా కారం కూరిన నూనె వంకాయ, ఘాటుగా ఆవ పెట్టిన అరటికాయ కూర వేయకుండా, కేవలం తోటకూర ఇగురు వడ్డించి, వెళ్లిపోయాడు.



బహుమతి పొందిన కథ

# ఆఖరి సీటు

పి. వి. ఆర్. శివకుమార్,
9594 996 990



ఆదివారం ఉదయం తొమ్మిదింటికి ఆనందరావు తలుపు తట్టాడు ఇంటి ఓనరు సుబ్బారావు.

"ఇవాళ మా స్నేహితుడు కాశీ సమారాధన చేసుకుంటున్నాడయ్యా, సంతర్పణకి పిలిచాడు. తప్పనిసరిగా వెళ్ళాలి. మా ఆవిడకి వంట్లో బాగాలేదు, రానంటోంది. ఒక్కడినే, వెళ్ళటం నాకు ఇష్టం లేదు. నువ్వుకూడా నాతో రా! ఎలాగూ ఆదివారమే కదా!"

ఎగిరి గంతేశాడు ఆనందరావు... "అలాగేనండీ... తప్పకుండా!" అనేశాడు.

అనుకోకుండా కలిసి వచ్చిన అవకాశం. పెళ్ళాం ఊరెళ్లి పదిరోజులయింది. చేయి కాల్చుకోవటం చేతకాని ఆనందరావు రెండు పూటలా హోటల్ కి వెళ్ళి జేబు కాల్చుకుంటున్నాడు. ఏ పూటకా పూట నాలుక సహకరించనని సమ్మె కి సిద్ధపడుతోంది.

'నువ్వు సమ్మె చేసి, నన్ను మాడ్చకు తల్లీ!' అని, కడుపు బతిమాలుకుంటోంది. రెండింటికి సమన్వయం కుదుర్చలేక, ఆనందరావు సతమతమౌతున్నాడు. అటువంటి సమయంలో ఇటు వంటి అవకాశం!

'సెలవు పూట విందు భోజనం ఎదురొస్తోంది... ఒరే! ఆనందరావూ, నువ్వెంత అదృష్ట వంతుడివిరా!' అనుకున్నాడు.

సుబ్బారావు ఇంట్లోకి వెళ్ళి భార్యతో చెప్పాడు –"అతనొప్పుకున్నాడే. ఇద్దరం కలిసి వెళ్తాం. నువ్వుండిపో!"

రోషంగా మూతి మూడు వంకర్లు త్రిప్పింది మహాలక్ష్మి,

" మీ దిక్కుమాలిన పిసినారితనం నాకు తెలియదా! వెళ్ళండెళ్ళండి." అంది.

సమారాధన జరుగుతున్నది, ఊరికి పాతిక మైళ్ళ దూరాన ఉన్న తోటలో. పెట్రోలు ఖర్చు భరిస్తూ అంత దూరం బైకు మీద వెళ్లటం సుబ్బారావుకి ఇష్టం లేదు. అందుకే...

"నువ్వుండిపో! నేను ఆ ఆనందరావుని బరిలోకి లాగి, అతడి బైకు మీద వెళ్ళేసొస్తాను." అని పొద్దునే చెప్పేశాడు భార్యతో.

పదిగంటలు అవుతుండగా, ఆనందరావుతో కలిసి, అతని బైక్ మీద బయల్దేరాడు సుబ్బారావు.

పన్నెండుగంటలకి సమారాధన పూర్తయింది. భోజనాలకి పిలుపు వచ్చింది.





చేయబోతున్నాను. కాసేపట్లో అతను ఇక్కడకు వస్తాడు" అని చెప్పింది కాంతం.

ఆమె చెప్పినట్లుగానే ఇంటి ముందు ఆగిన ఖరీదైన కారునుండి 'రెబాక్' కూలింగ్ గ్లాసెస్ పెట్టుకున్న అందమైన యువకుడు సినీహీరోలాగా కారు దిగి లోపలకు వచ్చాడు.

అతణ్ణి చూడగానే 'గోపీ' అంటూ పరుగెత్తికెళ్ళిన కాంతం, లతలా అతన్ని అల్లుకుపోయింది.

"ఛా...ఛా...! ఇదా దీని నిర్వాకం!!" అంటూ పెద్దలందరు కోపంగా చూసారామెవంక.

"ఇతను, నేను గత ఆరు నెలలుగా ప్రేమించుకుంటున్నాం. రేపు రాబోయే ఉగాది నాడు మీ అందరి సమక్షంలో పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకున్నాం!" అంటూ చెప్పింది కాంతం.

"కాంతం! ఏమిటీ వేషాలు? అత్తమామల ముందు కొంచమైనా భయంలేకుండా ఎవరినో తెచ్చి ప్రేమించానని చెప్పటానికి నీకు సిగ్గులేకపోయినా, మాకు తలెత్తుకోలేని పరిస్థితిని కల్పించావు. ఏదో మంచి మాట చెపుతావంటే మనవణ్ణి చేతికందిస్తావనుకున్నాంగాని, ఇలా మరో పెళ్ళి చేసుకుంటావనుకోలేదు. ఇంతకీ మా అల్లుడుగారెక్కడ?" అన్నారు కాంతం తల్లిదండ్రులు.

"ఈ బాగోతం చూడటానికే మిమ్మల్ని రమ్మన్నది. మీరు రాగానే విషయం కదిలిద్దామన్నా నాకు నోరు రాలేదు. ఇప్పుడు మీరే చూశారుగా, మీ అమ్మాయి నిర్వాకం? అంది పార్వతమ్మ కోపంగా.

పరంధామయ్యగారైతే చేష్టలుడిగిపోయి కుర్చీలో కూలబడ్డారు.

పెద్దవాళ్ళ హావభావాలు, కోపతాపాలు చూసిన గోపి, కాంతంతో కలసి పక్కున నవ్వాడు.

ఇద్దరు లోపలికెళ్ళి మామూలు దుస్తులలో వచ్చి–

"మీరందరూ మమ్మల్ని క్షమించాలి... మాది పెద్దలు కుదిర్చిన పెళ్ళి కదా! అందుకే ప్రేమించు కోవటంలోని ఆనందాన్ని పొందటానికి గత ఆరునెలలుగా ప్రయత్నిస్తున్నాం. గోపాలం అనే నన్ను గోపిగాను, కాంతం అనే తనను కాంతిగాను పిలుచుకుంటూ, రేపు ఉగాది రోజున మీ అందరి ముందు దండలు మార్చుకుని మీ ఆశీర్వాదాలు పొందాలని అనుకున్నాం.

ఈలోపుగా అమ్మ కంగారుపడిపోయి, తన కోడలేదో దారితప్పి తిరుగుతోందని నిర్ణయానికి వచ్చి, మిమ్మల్ని పిలిచి మాకు బుద్ధిచెప్పించాలనుకుంది!" అన్నాడు గోపాలం.

"ఇదంతా నిజమేనా? మీ తిరుగుళ్ళు, వస్త్ర ధారణ, మాటలను చూసి నేను ఎంత దుర్మార్గంగా ఆలోచించాను? చిన్నతనపు నీ అల్లరి చేష్టలు ఇంకా మారలేదురా గోపాలం... నీకు తగిన భార్య దొరికింది. ఇద్దరు కలసి మమ్మల్ని కంగారుపెట్టేసారు. మీ మాటెందుకు కాదనాలి?! ఉగాదినాడు మరలా దండల పెళ్ళి చేసుకోండి!" అంటూ ఆనందంగా పిల్లలను దీవించింది పార్వతమ్మ.

బహుమతి పొందిన కథ

# రూలు మారింది

జి.రంగబాబు, 9440190669



**రా**జారావు సెల్ రింగవడంతో చూశాడు... బిల్డర్ కేశవరావు దగ్గరనుండి.

కాల్ లిఫ్ట్ చేశాడు..."హల్లో రాజారావ్! నేను కేశవరావుని. నీ కొత్త ఫ్లాట్స్ ఎంతవరకూ వచ్చాయి? ఎప్పుడు హేండోవర్ చేస్తున్నావు?"

"నెక్స్ట్‌మంత్! నెల రోజుల్లో మిగతా పనులన్నీ పూర్తయిపోతాయి. అవి అయిపోగానే హేండోవర్ చెసేయడమే!"

రాజారావు ఓ బిల్డర్. సిమెంటు, ఇసుక అన్నీ నాసిరకంవి వాడి లాభాలు గడిస్తూ వెంచర్ మీద వెంచర్ వేస్తుంటాడు.

"అయితే నెక్స్ట్ ప్రాజెక్ట్ రెడీ చేస్తున్నావా?"

"ఆఁ! చేద్దామనుకుంటున్నాను... ఈ కళాంజలి టవర్స్ పూర్తయిపోగానే కళాంజలి–2 మొదలు పెడదామనుకుంటున్నాను. సైట్ తీసుకోవడం, అగ్రిమెంట్ అన్నీ రెడీ అవుతున్నాయి..."

"నీకేంలే...ఎన్నయినా మొదలు పెడతావు! మంచి ప్రాఫిట్స్ వస్తున్నాయిగా! ఈసారి కట్టబోయే అపార్టుమెంట్స్ క్వాలిటీగా ఉండేలా కట్టాలి తెలిసిందా? నాసిరకం ఐరన్, చీప్ రకం సిమెంటు, తక్కువ రకం కలప వాడితే కష్టం..." అంటుండగా మరో సెల్ మోగింది.

రాజారావు ఆ ఫోన్ ఎక్కడినుండా అని చూశాడు.. బాల్ రెడ్డి! బిల్డర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్. ఎందుకు చేస్తున్నాడో అనుకుంటూ... "సరే..ఏదో కాల్ వస్తోంది..మళ్లీ మాట్లాడతాను.." అని కేశవరావు కాల్ కట్ చేసి బాల్ రెడ్డి కాల్ లిఫ్ట్ చేశాడు.

"హలో రాజారావ్..! నీ వెంచర్ పూర్తి కావొచ్చిందటగా! నీ నెక్స్ట్ వెంచర్ కొంచెం జాగ్రత్తగా వెయ్! ఫుల్ క్వాలిటీ మెంటైన్ చెయ్యి... తెలిసిందా!"

రాజారావు కి ఆశ్చర్యం వేసింది. ముందు మాట్లాడిన కేశవరావూ అదే మాట...ఇప్పుడు బాల్ రెడ్డీ అదే మాట్లాడుతున్నాడు. అంటే ఏదో కారణం వుండే ఉంటుంది...

"ఇంతకీ ఏమిటి విషయం? ఇందాక కేశవ్ కూడా ఇదే విషయం మాట్లాడుతుండగా నీనుండి కాల్ వచ్చింది. అతనూ సరిగ్గా ఇదే మాటన్నాడు. అసలు సంగతేంటి? నాకేం అర్థం కావటం లేదు!" అన్నాడు.

"మొన్న శాంతి నగర్‌లోని కొత్తగా కట్టిన అపార్ట్‌మెంట్ కూలిపోయింది తెలుసుగా! ఇంకా








ఎవరూ దిగలేదు కాబట్టి ప్రాణ నష్టం జరగలేదు. వాచ్‌మేన్‌కి మాత్రం దెబ్బలు తగిలాయి!"

"అవును! నాకూ తెలుసు!! అయితే? దానికీ దీనికీ సంబంధం ఏంటి?"

"సంబంధం వుందయ్యా! ఆ అపార్ట్‌మెంట్ కన్‌స్ట్రక్షన్‌లో క్వాలిటీ మెటీరియల్ వాడలేదు. ఐరన్ సెకండ్ క్వాలిటీ, సిమెంటు, ఇసుక కల్తీ... రిపోర్టులో తేలడంతో ప్రభుత్వం ఒక రూల్ ప్రవేశపెట్టింది... నీకు తెలీదా?"

"లేదే! ఎప్పుడు? ఏమని?" ఆదుర్దాగా అడిగాడు రాజారావు.

"ఇందాకే న్యూస్‌లో వచ్చింది. జి.ఓ.కూడా రెండు మూడు రోజుల్లో అయిపోతుందట."

"బిల్డర్లు లాభాలు గడించడం కోసం ఇలా క్వాలిటీ లేని మెటీరియల్ ఉపయోగించి అపార్టు మెంట్లు కడుతున్నారని... అవి కాస్తా కూలిపోయి జనం చనిపోవడానికి కారణం అవుతున్నారని నిబంధనను మార్చింది... అదేమిటంటే ఫ్లాట్స్ కడుతున్న బిల్డర్ కచ్చితంగా అతను కడుతున్న అపార్టుమెంట్స్ లో నివసించాలట... బిల్డరే స్వయంగా అందులో కాపురం ఉండటం అంటూ జరిగితే కచ్చితంగా క్వాలిటీ మెంటైన్ చేస్తారని వారి ఉద్దేశం. నిజం కూడా అంతే కదా..! మనమే స్వయంగా అందులో ఉండాలంటే అది కూలిపోయేంత దారుణంగా కట్టం కదా..! అదీ ప్రభుత్వం ఉద్దేశం..!" అన్నాడు బాల్ రెడ్డి చావు కబురు చల్లగా చెబుతూ.

రాజారావు చేతిలోని సెల్ జారి క్రింద పడిపోయింది.




Fold here

# 'క్రోక్విల్' జర్నీ

గత సంచికలో మనం మన తెలుగు కార్టూనిస్టులతో 'క్రోక్విల్' అనే ఐకాన్ ఎలా జతపడిందో గుర్తుచేసుకున్నాం కదా... ఐతే, ఆ తర్వాత క్రమ క్రమంగా ' క్రోక్విల్' మనకి ఎలా దగ్గరైందో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

అసలంతకు ముందొకసారి మన కార్టూనిస్టులంతా ఖమ్మం కళా పరిషత్ వారు స్పాన్సర్ చేసిన మొట్టమొదటి తెలుగు కార్టూనిస్టుల మీటింగ్‌లో 11.01.1976 న కలిశాం... అంటే నేటికి 46 యేళ్ళ పైమాటే. నేటి యువ కార్టూనిస్టుల్లో చాలామంది అప్పటికి పుట్ట లేదేమో. అందుకే, ముఖ్యంగా వారికోసమే ఈ సింహావలోకనం. దానికి దర్శకరత్న డా॥దాసరి నారాయణరావుగారు అధ్యక్షత వహిస్తే, ఆంధ్రపత్రిక వీక్లీ సంపాదకులు శ్రీ వీరాజీ, ప్రముఖ సినీ నటి శ్రీమతి విజయలలిత, శ్రీ తుర్లపాటి కుటుంబరావు గారు...ప్రత్యేక అతిధులుగా విచ్చేశారు. ఆ సభకు నా పిలుపునందుకున్న నాటి తెలుగు కార్టూనిస్టు లెంతోమంది, రాష్ట్రం నలుమూలల్నించి, స్వంత ఖర్చులమీద, వూహ కందనంత పెద్ద సంఖ్యలో హాజరై అబ్బుర పరచారు.

ఆ సందర్భంగా విడుదలైన సావనీర్‌కి పూజ్య బాపూగారు ముఖచిత్రా లంకరణ చేసారు. నిజానికి అదొక మీటింగ్ లాగా కాక పెద్ద ఫామిలీ ఫంక్షన్లా జరిగింది. మనకి సంబంధించిన ఎన్నెన్నో సంగతులు ముచ్చటించుకొని విడిపోయేముందు, చాలామంది... ఈ ఐక్యత, మన మధ్య ఈ అనుబంధం ఇలాగే కొనసాగాడనికి మనమో ఫామిలీగా, అంటే ఓ అసోసియేషన్‌గా ఏర్పడవచ్చు గదా అని కోరుకున్నారు... కానీ, అలాగనగానే ఓ ఎడ్మినిస్ట్రేటివ్ సెటప్ వగైరా లెందుకని, ఫార్మల్‌గా ఓ తెలుగు కార్టూనిస్టుల క్లబ్‌గా ఏర్పడాలను కున్నాం. సరిగ్గా ఆ సందర్భంలోనే బాపూగారినీ, ఆరుద్రగారినీ కలిసి ఈ విషయం చర్చించాక, వారి సలహాపై ' క్రోక్విల్ క్లబ్ 'గా, మార్చి-1976 లో ఏర్పడ్డాం.







తెలుగు కార్టూనిస్టుల సమావేశం!

శ్రీబాపూగారు క్రోక్విల్ లోగో తయారు చేసి ఇచ్చారు.

అక్కడితో ఆగకుండా, మనవాళ్ళందరూ వివిధ ప్రాంతాల్లో వున్నారు గనక, పరస్పరం తరచుగా టచ్‌లో వుండేందుకు తగ్గట్టుగా ఓ మంత్లీ న్యూస్ లెటర్‌ని 'క్రోక్విల్ న్యూస్ లెటర్' పేరుతో మొదలెట్టాం.

ఈ కార్యక్రమానికంతకూ నడుం కట్టింది నేనే ఐనా... మన కార్టూని స్టులందరి సహకారంతోనే అది కొనసాగించగలిగాను. అలా ప్రారంభిం చిన క్రోక్విల్ న్యూస్‌ని కేవలం మనవాళ్ళ వ్యక్తిగత విషయాలతోనే కాక, వాళ్ళందించిన చిన్న చిన్న హాస్య రచనలతో, కొత్త కొత్త కార్టూ న్లతో, సీనియర్ కార్టూనిస్టుల అనుభవ కథనాలతో రూపొందించాను. దాంతో అది 100 కాపీల నుంచి 1500 కాపీలు అచ్చేయించే స్థాయికె దిగింది. కాలక్రమాన అదింకా ఎదగడంతో, దాన్నొక హాస్య పత్రికగా మార్చి చూడమని మిత్రులు నవోదయా రామ్మోహనరావుగారు సూచించారు. దానికి ' హాస్యప్రియ ' అని పేరుపెట్టండని శ్రీ ముళ్ళపూడి వెంకటరమణగారంటే, శ్రీ బాపూగారు మాత్రం 'క్రోక్విల్ హాస్యప్రియ' అనే పేరు పెట్టమని సూచించారు.

ఆ విధంగా క్రోక్విల్ హాస్యప్రియ ఉద్భవించింది.

అక్కణ్ణుంచి దాదాపు 14 సంవత్సరాలబాటు ఏకైక తెలుగు హాస్య పత్రికగా విజయవంతంగా కొనసాగింది.

ఐతే, ఆ తదనంతరం నా దృష్టి టీవీ సీరియల్స్, డాక్యుమెంటరీల చిత్రీకరణపై మరలడంతో, పత్రికా ప్రచురణకు తగిన సమయం కేటాయించలేక, ఆ బాధ్యత తీసుకునేందుకు వేరెవరూ ముందుకురాక, నిరాసక్తతోనే పత్రికా ప్రచురణ నుంచి నిష్క్రమించాను.

క్రోక్విల్ హాస్యప్రియ నడిచిన కాలంలో వెలుగు చూసిన కొన్ని ముఖ్యాంశలను వచ్చే సంచికలో గుర్తు చేసుకుందాం

-శంకు.

# దొంగలను పట్టించిన బామ్మ

పసుమర్తి పద్మనాభం, 7780495754



**తన తల్లి గోవిందమ్మ బాధ్యతను కొడుకు సతీష్‌కు అప్పగించి... జాగ్రత్తగా చూసుకోమని చెప్పి... భార్య సుభద్రతో పాటుగా బావమరిది కాంతారావు కూతురు పెళ్లికి హాజరయ్యేందుకు... భీమవరం వెళ్ళాడు అర్జునరావు.**

తమతో పాటు తల్లిని కూడా తీసుకుని వెళ్ళాలని ఎంతో ఉబలాట పడ్డాడు అర్జునరావు!... కానీ ఆవిడ మాత్రం ససేమిరా రానంటే రానంది! ఎందుకంటే అర్జునరావు అత్తగారింటి వాళ్ళంటే ఆమెకు గొంతుదాకా కోపం వుంది! పెళ్ళైనప్పటి నుంచి తన కొడుక్కి గౌరవ మర్యాదలు బాగా జరుపలేదని, వాళ్ళ ప్రస్తాపన రాగానే ఆమె రుసరుస లాడుతుంది! ఆవిడకు కోడలంటే వల్లమాలిన ప్రేమ వున్నా, ఈ ఒక్క విషయంలో మాత్రం వాళ్లిద్దరి మధ్య తరచుగా వాగ్యుద్ధాలు జరుగుతుంటాయి!

✦✦✦

వాళ్ళు వెళ్ళిన రెండు రోజుల తరువాత, సతీష్‌కు ఒక సమస్య ఎదురయ్యింది!

సతీష్ సాఫ్టువేర్ ఇంజనీర్‌గా హైదరాబాద్ లో ఒక కంపెనీలో పని చేస్తున్నాడు. కరోనా మూలంగా, గత ఏడాది మార్చ్ నుంచి ఇంటి నుంచే పని చేస్తూ–విజయవాడలో వున్న, తన తల్లితండ్రుల దగ్గర వుంటున్నాడు.

ఏదో టెక్నికల్ ఇష్యూ రావడంతో వెంటనే హైదరాబాద్‌కు రమ్మని సతీష్‌కు కంపెనీ వాళ్ళ నుంచి మెసేజ్ వచ్చింది.

సతీష్ గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్ల యింది! ఏం చేయాలో తోచలేదు కాసేపు... కాసేపటి తర్వాత, అర్జున్రావుకి ఫోన్ చేసి... విషయమంతా వివరించి చెప్పాడు.

చివరకు గత్యంతరం లేని పరిస్థితిలో తాను వచ్చేదాకా బామ్మను కాస్త కనిపెట్టి వుండమని, చుట్టు ప్రక్కల ఉన్న వారందరికి మరీ మరీ చెప్పి, బామ్మకి కూడా వీలైనంత త్వరలో వచ్చేస్తానని చెప్పి... కారులో హైదరాబాద్‌కు వెళ్ళిపోయాడు.

సతీష్ అంతగా కంగారు పడటానికి కారణం– గత కొద్ది రోజులుగా ఒక దొంగల ముఠా విచ్చలవిడి దోపిడీలు, దొంగతనాలతో స్వైర విహారం చేస్తూ జనాలను భయాందోళ నలకు గురిచేయడమే కాకుండా పోలీస్‌లకు కూడా ఆచూకీ లభించట్లేదు! అది కారణం!

✦✦✦

ఆ రోజు రాత్రి–

గోవిందమ్మ ఇంటిని దోచుకోడానికి వచ్చింది ఆ దొంగల ముఠా!

ఆరుగురు ధృఢకాయులు... ప్రహరీ గోడ దగ్గర తచ్చాడడం, ఆమె గమనించింది! ఆ ప్రహరీగోడకి ...ఇంటికి మధ్య కొంత ఖాళీ స్థలం వుంది. ఆ దొంగలు, ప్రహరీ గోడ దూకి, ఖాళీస్థలం దాటి ఇంట్లోకి ప్రవేశించాలంటే కచ్చితంగా కొంత సమయం పడుతుంది!

ఈ లోపల గోవిందమ్మ... బాత్రూంలోకి వెళ్లి... రెండు బక్కెట్లు నీటితో నింపి, అందులో నూనె,ఆముదము,సర్ఫ్ పొడి కలిపి ముందు గది నిండా పోసింది.

తరువాత తన ముఖానికి గుడ్డ కట్టుకుంది. బాగా మగ్గి, మగ్గి, కుళ్ళు వాసన వస్తున్న మామిడి పళ్ళు, అరటిపళ్ళు ముఖ ద్వారం దగ్గర వేసింది. రెండు బొక్కెనల్లో ... సలసల మరిగేనీరు, బాణలిలో సలసల కాగే నూనె, సిద్ధంగా పెట్టుకుంది.

ఒక లావాటి కర్ర కూడా తన మంచం పక్కనే వుంచుకుంది.

ముఖద్వారం ముందు వున్న కటకటాల




వన్'వేలు

ఒకప్పుడు మీరు ఎవరితోనైనా గొడవపడితే, తిట్లతో ముగిసేది. ఇప్పుడు సింపుల్ గా ఫేస్ బుక్ ఫ్రెండ్స్‌లిస్ట్‌లో బ్లాక్ చేయండి చాలు


తలుపుకి కూడా గట్టి తాళం వేసింది.

కొద్ది సేపటికి సింహ ద్వారం దగ్గరకు వచ్చిన అర డజను మంది దొంగలు తలుపును గట్టిగా తోశారు... అయినా అది తెరుచుకోలేదు! మళ్ళీ మళ్ళీ ప్రయత్నించినా తెరుచుకోలేదు!!

ఆఖరి ప్రయత్నంగా శక్తినంతా కూడదీసుకుని అందరూ కలసి... బలంగా ఒక్క నెట్టు నెట్టారు!

భళ్ళున తలుపు తెరుచుకుంది... దబ్బున నేల పైన బడి... జర్రున జారిపోయి... ఎదురుగా వున్న గోడను బలంగా తాకి గోడకు తాకిన బంతి లాగా గిర్రున గింగిరాలు తిరుగుతూ వెల్లికిలా వెనక్కు పడి పోయారందరు!

దిమ్మ తిరిగి, సొమ్మసిల్లి పడిపోయారు ఇద్దరు దొంగలు!... మరో ఇద్దరి పరిస్థితి చూస్తుంటే దారుణంగా వుంది... భయంకరమైన ఆ కంపుకు కడుపులో తిప్పి, వాంతులు, కక్కులతో, నీరసంతో నేలపై వాలిపోయారు వారు!



"ఒరేయ్! బండ వెధవల్లార! ఆ ముసుగులు తీయండిరా! నేనసలే మొండిదాన్ని ఆట్టే విసిగిస్తే గుండు పగల గొడతాను" అన్నది చేతికర్రను గట్టిగా నేలపై తాకిస్తూ!

వాళ్లకు ఆమె చెప్పేది అర్థం కాక ... అయోమయంగా చూడసాగారు.

చప్పున తలుపు తీసి... మగ్గుడు వేడి వేడి నీళ్ళు జల్లింది... వాళ్ళు వెర్రిగా కేకలు పెడుతూ తడిసిన ముసుగులు తీసి పక్కకు విసిరేశారు.

"దెబ్బ మీద దెబ్బ" అన్నట్టుగా బామ్మగారు మరో అస్త్రం ప్రయోగించారు. గుప్పెళ్ల నిండా ఎర్రకారం తీసుకుని వాళ్లపై గుప్పించారు.

వెర్రిగా... పిచ్చిగా వారు పెట్టే కేకలు, అరుపులు.. గందరగోళం గమనించి చుట్టు ప్రక్కల వాళ్లంతా, అక్కడికి చేరుకున్నారు! అక్కడి దృశ్యాలు చూసి ఆశ్చర్యపోయారు! ఎవరో సమాచారం ఇవ్వడంతో పోలీసులు కూడా వచ్చేశారు. దొంగలను వ్యాన్‌లో వేసుకుని పోలీసులు వెళ్ళి పోయారు.

ఆ ఒక్క సంఘటనతో గోవిందమ్మ రాత్రికి రాత్రే 'స్టార్ మహిళ' అయిపోయింది. అందరూ ఆమెను ఆకాశానికి ఎత్తేశారు.

ఆరు రాష్ట్రాలలో అల్లకల్లోలం సృష్టించిన ఆ దొంగల ముఠాను పట్టిచ్చిన వారికి భారీ నజరానా ఇస్తామని కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటన చేశాయి.

కొందరైతే ఆమెకి పద్మశ్రీ అవార్డుకు సిఫార్సు చేయాలన్నారు... వట్టి చేతులతో గట్టి దొంగల ముఠా మట్టి కరిపించిన, ఆమెను పెట్టీ మూవీ తల పెట్టాలని సెట్టింగులు కూడా సిద్ధం చేసుకున్నారు కొందరు నిర్మాతలు.

మొత్తానికి ఆ రోజు జరిగిన సంఘటన వల్ల గోవిందమ్మ వార్తల్లో ప్రముఖ వ్యక్తి అయిపోయింది.

## వన్'వేలు


ధూమపానం...
మద్యపానం కన్నా
కష్టమైన వ్యసనం
ఫేస్బుక్!


# నెల నెలా నవ్వుల వెన్నెల





**ప్రపంచ తెలుగు కార్టూనిస్టులు** కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు **ప్రతి నెలా ఒక అంశం** మీద హాస్యానందంలో వేసే కార్టూన్ల సమాహారం.


## ఈ నెల అంశం- బడి ది స్కూల్!


























ఇవి మా డబ్బులే సార్! పిల్లల స్కూల్ ఫీజులు కట్టడానికి వెళ్తున్నా....
పెండేల



అమెరికా, అటు పక్క దేశాలన్నీ మనకంటే వెనక పడ్డాయా!! ఏ విషయంలో?!
కాలమానం ప్రకారం అవి మన వెనకే ఉన్నాయి కదా సార్!!


దీంట్లో చదూదామంటే టీచర్లు లేరు!.. దాంట్లో చదవడానికి డబ్బుల్లేవు..
CORPORATE SCHOOL



DEO గారేమడిగినా "పైకి" చూస్తావేంరా! అన్నీ తెల్సినవేగా..!? చెప్పూ..!? దేనికి భయం...!?
కిరణ్


ఈళ్ళకి హోం వర్కు ఇవ్వకండి సారూ!
దొంగల బడి సెక్షన్: B
పనిముట్లు


మా చిన్నప్పటి బడి దగ్గరకు రాగానే తెలుగు మాష్టారు నాకు చేసిన బడితె పూజ గుర్తొస్తుందిరా!


GRAMMAR SCHOOL
ఈజ్ దేర్ ఎనీ బడి....?
అక్కడ దూరాన కనిపిస్తుందే...అదే బడి బాబయ్యా....!


WINES
SCHOOL
స్కూల్ దగ్గర వైన్ షాపు ఉండకూడదట... స్కూల్ని వేరే చోటికి మార్చొచ్చుగా?



# ఛీ...

'అభిమన్యు', 9440204748

**భళ్ళున తెల్లవారింది... గతుక్కున నిద్రలేచాడు మన్మధరావు. కళ్ళు నులుముకుంటూ వంట గదిలోకి గబగబా వెళ్ళాడు. ఫిల్టర్‌లో కాసింత హాట్ వాటర్, మరి కాసింత కాఫీ పౌడర్ వేసి మూతపెట్టాడు.**

ఆ రోజు ఆదివారం. ఆదివారం చాలా మంది జాలీడే, హాపీడే అని ఎంజాయ్ చేస్తారు. ముఖ్యంగా ఉద్యోగస్తులు. అయితే మన్మధరావుకి ఆ అదృష్టం లేదు. ఎందుకంటే ఆదివారాలు వచ్చినా, వీక్లీ మధ్యలో శెలవులు వచ్చినా... మన్మధరావు గుండె గుభేలు మంటుంది. బెంగగా ఉంటుంది-ఎందుకంటే అతగాడు ఇంట్లో వంట చేయాలి. అది రూలు. మన్మధరావు భార్య సత్యవతి పెట్టిన కండీషన్.

మన్మధరావు బ్యాచలర్‌గా ఉండేప్పుడు సరదాగా వంట చేసేవాడు... అలా సరదాకి నేర్చుకున్న వంట తన కొంప ముంచుతుందని కలలో కూడా ఊహించలేదు.

పెళ్ళి అయ్యాక "ఈ కూర ఇలా చేయాలి... ఆ కూర అలా చేయాలి..." అని భార్యకు సలహాలు ఇస్తుండేవాడు. గొప్పకోసం ఇచ్చే సలహాలు తన మెడకు చుట్టుకుంటాయని అప్పుడు గ్రహించలేదు మన మన్మధరావు.

సరదాగా భార్యకి హెల్ప్‌గా ఉంటుందని వంట చేసేవాడు. భార్య పుట్టింటికి వెళ్ళినా... ఊరెళ్ళినా మన్మధరావు వంట చేసుకునేవాడు.

అలా ఆదివారాలు, శెలవు రోజులు మన్మధరావు వంట చేయడం తప్పనిసరి అయ్యింది. ఓ బలహీన పరిస్థితుల్లో... వర్షం కురిసిన ఓ రాత్రి మన్మధరావు తల వూపాడు - తర్వాత... తర్వాత మన్మధరావు చాలాసార్లు చింతించాడు. అయినా భార్యామణి వినలేదు.

"రూల్ ఈజ్ రూల్!" అంది.

ఫలహారాలు, కాఫీలు అయ్యాయి.

మధ్యాహ్నం లంచ్‌లోకి కూర వండడానికి ఫ్రిజ్ తెరిచాడు మన్మధరావు.

ఫ్రిజ్‌లో రెండు వంకాయలు, రెండు టమాటాలు, నాలుగు బెండకాయలు, ఆరు దొండకాయలు ఉన్నాయి.

"కూరలు లేవు... ఏం వండమంటావు?" చిరాకుగా అన్నాడు మన్మధరావు.

"రైతుబజారుకి వెళ్ళి తీసుకురండి. తమరు కూరలు తెచ్చి రెండు వారాలు అయ్యింది!" అంది సత్యవతి.

అసలే చిరాకుగా ఉన్న మన్మధరావు బ్యాగ్ తీసుకుని రైతుబజారుకి బయలుదేరాడు.

మన్మధరావుకి ఇంకా రెండు నెలలే సర్వీసు ఉంది. రిటైర్ అయిపోతున్నాననే బాధలేదు. బెంగలేదు. కానీ రిటైర్ అయ్యాక రోజూ వంట చేయాల్సి వస్తుందనే బెంగతో ఉన్నాడు.

రైతు బజారు నుండి భర్త తెచ్చిన కూరల బ్యాగ్ చూసి సత్యవతి అంతెత్తున తోక తెగిన పాములా లేచింది.


"ఏంటయ్యా! ఇవి కూరలా? వంకాయలు పుచ్చిపోయాయి! దొండకాయలు గిడసబారిపోయాయి. బీరకాయలు వాడిపోయాయి... బెండకాయలు ముదిరిపోయాయి. అరటికాయలు లేతగా ఉన్నాయి... స్టైల్‌గా డబ్బులిచ్చెయడం కాదు... కూరలు ఎంచుకోవాలి. ఆఫీసుల్లో ఉద్యోగాలు ఇలాగేనా చేస్తున్నారు!?"


"ఆఫీసులో పనులకి... కూరలకి ఏంటి సంబంధం..! నోరు ఉందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడకు!" చిరాకు పడ్డాడు మన్మధరావు.

"అయ్యో రామ! ఇప్పుడు నేను ఏమన్నాను?

### వన్'వేలు

ఓ తెలివైన వాడు వాట్సప్ కనిపెట్టాడు. పోస్ట్ చూసారో లేదో కనుక్కునే బ్లూ-టిక్కులను అతని భార్య కనిపెట్టింది.





డబ్బులు తగలేస్తున్నారు కూరలు ఎంచుకోవాలి అని అన్నాను...” అంది సత్యవతి.

“నాకు ఎంచుకోవడం రాదు... అయినా నిన్ను ఎంచుకున్నానుగా... ఈ జీవితానికి చాలు!” అన్నాడు.

“మీకేం బాబూ బంగారంలా ఉన్నారు. మీ జీవితం మూడు పువ్వులు ఆరు కాయల్లా వెలిగిపోతుంది. ” అంది సత్యవతి.

“వెలిగిపోవడమా! నా తలకాయ... నీకు వంట చేసి చేసి మసిబారిపోతుంది!” దీనంగా అన్నాడు మన్మధరావు.

“చాలామంది భర్తలు కన్నా మీరు నయం! అప్పుడప్పుడు చేస్తున్నారు వంట. ఎదురింటి వెంకట్రావు, పక్కింటి ప్రకాశరావు, వెనుక పోర్షన్‌లో ఉన్న వామనరావుని చూడండి ఒక్క వంటే కాదు పనులన్నీ కూడా చేస్తుంటారు.” అంది సత్యవతి.

“ఏమేవ్! రేపు రిటైర్ అయ్యాక కూడా వంట చేయాల్సిందేనా?” దీనంగా ఫేస్ పెట్టి అడిగాడు మన్మధరావు.

“ఓహో అదా మీ టెన్షన్! మనిషికి ఏదో ఒక వ్యాపకం ఉండాలండీ! రిటైర్ అయ్యాక రోజంతా ఖాళీగా ఏముంటారు!” అని ఆగి...

“అన్నట్లు మీకో శుభవార్త... గవర్నమెంటు వారు మీకు రెండు సంవత్సరాలు సర్వీసు పెంచారు. ఇదిగో పేపరు చూడండి!” అని అంది సత్యవతి.

పేపరు చదివాక మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు అయ్యింది మన్మధరావు పరిస్థితి. అసలే ఆరోగ్యం అంతంత మాత్రం. రెండు నెలల్లో రిటైర్ అవ్వబోతున్న మన్మధరావుకి గుండె గుభేలుమంది. రిటైర్ అయ్యాక ఏ చీకూ చింతా లేకుండా గడపడానికి ప్లాను వేసుకున్న మన్మధరావుకి అంతా తలకిందులైంది... ఫ్చ్...!!!

## వన్'వేలు

ఫేస్ బుక్ వాడకం :
అరనిమిషం తీరికలేదు...
దమ్మిడీ ఆదాయం లేదు

# 'నఖే నఖే సరస్వతి' పి.పి.నాయుడు

**కళ- దేవుడు ప్రసాదించిన వరం! దానికి కృషి తోడైతే ఆ కళాకారుడు సృష్టించే అద్భుతాలు ఎలా ఉంటాయో అన్న దానికి ప్రత్యక్ష సాక్షి- పల్లా పరిశినాయుడుగారు. చిత్ర రచన, వ్యంగ్య చిత్రరచన(కార్టూన్), కవితారచనలతో పాటు అనితరసాధ్యమైన నఖచిత్రాలతో అద్భుతమైన కళాఖండాలు సృష్టించిన నాయుడు గారి అనుభవాలను, కృషిని గురించి తెలుసుకుందాం!**



**ముందుగా మీ వ్యక్తిగత గతం గురించి చెప్పండి!**

నాపేరు పల్లా పరిశినాయుడు. కలంపేరు- పి.పి.నాయుడు. బి.ఎ., బి.ఎడ్ చేసి పాఠశాల ఉపాధ్యాయునిగా సుమారు 31సం॥లు పనిచేసి స్వచ్ఛంద పదవీ విరమణ చేయడం జరిగింది. చిత్ర, నఖచిత్ర, వ్యంగ్య చిత్ర(కార్టూన్), కవితా రచనలు నా హాబీలు. చిత్రలేఖనం నా ఊపిరి.

మా స్వగ్రామం, విజయనగరం జిల్లా, జియ్యమ్మవలస మండలం, గిరిజన ప్రాంత్రం చేరువలోగల 'చినకుదమ' గ్రామం. ప్రస్తుతం అదే జిల్లాలోని గరుగుబిల్లి మండలం 'నాగురు'లో నివాసం.


మా తల్లిదండ్రులు కీ॥శే॥ పల్లా జగన్నాథం నాయుడుగారు, కీ॥శే॥ పారమ్మగార్లు. నా తొలి విద్యాగురువులు కీ॥శే॥ బొబ్బిలి సత్యనారాయణ గారు. నా భార్యపేరు శ్రీమతి పార్వతమ్మ. కుమారులు- పల్ల రోహిణీ కుమార్, పల్ల ప్రవీణకుమార్, కుమార్తె-ద్వారపు రెడ్డి విమల.

నా ప్రాథమిక విద్యాభ్యాసం 1నుండి5 వరకు స్వగ్రామం చినకుదమలో, ఉన్నత విద్యాభ్యాసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావివలస గ్రామంలో, పార్వతీపురం S.G.B లో ఉపాధ్యాయ శిక్షణను పొంది, ఉపాధ్యాయునిగా బాసంగి, స్వగ్రామం చినకుదమ, నాగురు, చిలకాం గ్రామాలలో పనిచేసాను..

**మీకు కళల పట్ల ముఖ్యంగా చిత్రలేఖనం పట్ల ఆసక్తి కలగటానికి కారణం?**

మా నాన్నగారు శ్రీజగన్నాథం నాయుడుగారు సాధారణ రైతు కుటుంబానికి చెందినవారు. 'తాపీమేస్త్రీ'గా పనిచేస్తూ స్వతహాగా చిత్ర కారులైనందున సిమ్మెంట్‌తో గోడపై కార్వింగ్స్, లతలు, జంతువులు, పక్షుల బొమ్మలను అలవోకగా చెక్కేవారు. చిన్నప్పటినుండి వాటిని ఆసక్తితో గమనిస్తూ బొగ్గు, పెన్సిలు ఉపయోగించి చిత్రాలు గీసేవాడిని. మొదటినుండి ఇమేజినేషన్‌తో (కాపీచేయకుండా) బొమ్మలు







వేసేవాడిని. ఇలా నేను ఇష్టంగా గీసే ఈ బొమ్మలు భవిష్యత్‌లో నేను చిత్రకారుణ్ణి కావడానికి బాగా ఉప యోగ పడింది. తరువాత రావివలస ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ టీచర్‌గా పనిచేస్తున్న ప్రముఖ కవి, సినీరచయిత, జాతీయఅవార్డుగ్రహీత శ్రీజాలాది, శ్రీ అల్లు దాలినాయుడు మాస్టరు గార్ల వద్ద చిత్రలేఖన మెళకువలు తెలుసుకొనటం జరిగింది. వారి ప్రోత్సా హంతో చిత్రాలు గీస్తూ వివిధ సందర్భాలలో పండు గలకు సంబంధించి వివిధపత్రికలకు ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, ఈనాడు, వార్త, ఆంధ్రభూమి మొదలగు దిన, వార, మాస పత్రికలకు పంపించేవాడిని.

అదే సమయంలో ప్రముఖ చిత్రకారులు వెల్లటూరి పూర్ణానంద శర్మ గారి చిత్రాలు వివిధ పత్రికల్లో వస్తుండేవి. వాటిని స్ఫూర్తిగా తీసుకున్నాను.

**ముందుగా మీవేవి ప్రచురించబడింది? ఎందులో?**

ప్రథమంగా మా ఉపాధ్యాయ సంస్థ ఎపిటిఎఫ్ విజయవాడ నుండి ప్రచురితమవుతున్న ఉపాధ్యాయ పత్రికకు ముఖచిత్రాలుగా నాకార్టూన్స్ వేసేవారు. అల్లే లైన్ డ్రాయింగ్స్, నా యొక్క బాలగేయాలు, కవితలు ప్రచురించేవారు.

నాచిత్రలేఖనం ప్రారంభదశలో నాటి విశిష్ట మాస పత్రిక 'చందమామ' పైనున్న గురువుగారైన(తనకు ఏకలవ్య శిష్యుణ్ణి) శ్రీవడ్డాది పాపయ్య గారి వర్ణ చిత్రా లను పరిశీలించేవాడ్ని. అట్లే పత్రికలలో వచ్చిన 'శ్రీ బాపూ' గారి రేఖాచిత్రాలను కూడా ఆసక్తిగా గమ నించేవాణ్ణి. స్వంత శైలిని ఏర్పాటుచేసుకుని చిత్ర లేఖనాన్ని నేటికీ కొనసాగిస్తున్నాను. శ్రీ జయదేవ్, శ్రీబాలి, శ్రీవేటూరి గార్ల వ్యంగ్య చిత్రాలను గమనించి

**సోగసయిన నవ్వులు**

హాస్యానందం
బ్రహ్మానందం
మనోల్లాసం
మానసిక వికాసం.
రుగ్మత మాయం
నిరాశ నిర్మూలనం
మంచిని పెంచి,
చెడును హరించును
హాస్యానంద పఠనం.
కనులకు ఇంపు
కార్టూన్ల సోంపు
కథలల గుంపు
వెతలను తెంపు.
గుండుగారి చెణుకులు
లేతగులాబీ ములుకులు
గుచ్చుకుంటాయి ఎదను
మెచ్చుకోనే రీతిని.
హరివిల్లు సోగసులు
తోలకరి చినుకులు
సుతి మెత్తని పువ్వులు
సోగసయిన నవ్వులు.
ముచ్చటలెన్నో యున్న
ముద్దులోలుకు పుస్తకం
ప్రతి ఇంటా నుండదగిన
అతి విలువగు పుస్తకం.

**-పల్ల.పరిశి నాయుడు**

కార్టూన్లపై మక్కువ పెంచుకుని కొనసాగించడం జరుగుతుంది.

**మరి నఖ చిత్రానికి ప్రేరణ?**

1969వ సంవత్సరంలో రాయఘడ ట్రైనులో పయనిస్తున్నప్పుడు ప్రముఖకార్టూనిస్టు, నఖచిత్ర కారులు శ్రీ శంబంగిగారితో పరిచయమైంది. ఎటు వంటి పరికరములు లేకుండా కేవలం చేతి గోళ్ళతో, గీసే నఖచిత్రాలు చూసి ఆశ్చర్య పోయాను. అప్పుడే ఈ ప్రక్రియపై ఇష్టం పెరిగి, ఆయన ద్వారానే నఖ చిత్ర లేఖనం మెళకువలు, గీసే విధానం నేర్చుకో వటం జరిగింది.ముందుగా సిగరెట్ రేపర్లపై స్కూలు పిల్లల ప్రొఫైల్స్ గీసేవాడిని. ఎటువంటి పరికర ములు లేకుండా, ఎట్టి ఖర్చులు లేకుండా, కేవలం చేతిగోళ్ళతో గీసే నఖచిత్రాలు నాకెంతో ఆసక్తిని రేపి అవిరళ కృషితో వేలాదిచిత్రాలు గీయడం జరిగింది.

ప్రముఖ చిత్రకారులు శ్రీశిష్టా రామకృష్ణారావు గారి చిత్రాలను విశాఖ ఫోటోగ్రాఫర్ అప్పారావు గారు ఫోటోలుగా తీసి ప్రోత్సాహిస్తున్నారని తెలుసు కుని వెళ్ళగా... నా నఖచిత్రాలను కూడా ఫోటోలు తీసి ఎంతగానో ప్రోత్సహించారు. అలాగే విశాఖ సింథియాలోనున్న ఆర్ట్‌క్రిటిక్ ప్రముఖ- పాత్రికే యులు శ్రీ సుంకర చలపతిరావు గారు నా నఖచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేసి వివిధ పత్రికలలో నా పరి చయ వ్యాసాలు ప్రచురించి నాకెంతగానో గుర్తింపు రావడానికి కారకులయ్యారు. దశావతారాలు, అభిజ్ఞాన శాకుంతలం, భాగవతం నందలి కొన్ని ఘట్టాలను సామాజిక, ప్రకృతిచిత్రాలు, కవులు,







నాటి రాష్ట్రపతి శ్రీ శంకర్ దయాళ్ శర్మ గారిచే పురస్కారం(1996)



నాటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి ఆర్ గారిచే ఉగాది పురస్కారం (1989)

కళాకారులు, దేశనాయకుల చిత్రాలు వేలాదిగా గీయడం జరిగింది. ప్రముఖంగా ఎవరి ప్రొఫైల్ వారిది అప్పటికప్పుడు గీసి ఇవ్వడం ద్వారా వారు చెందే తృప్తి నాకెంతో ఆనందమనిపించేది.

**మీ ఈ కళ ప్రదర్శనలు ఎక్కడెక్కడ జరిగాయి?**

నా యొక్క నఖచిత్ర ప్రదర్శనలు దాదాపు యాభై జరిగాయి. వివిధ పట్టణాలలో ముఖ్యంగా విజయనగరం. విశాఖపట్టణం, సబ్బవరం, ఒంగోలు, చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్, బరంపురం, ఒరిస్సాలలో జరిగాయి.

**మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నవారు?**

నాయొక్క పరిచయాలు అన్ని తెలుగు పత్రికలలోను, ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ద హిందూ, ఆనంద్ వికటన్ (తమిళ్) ఒక ఒరియా మ్యాగజైన్‌లో ప్రచురితమైనాయి. అలానే ఈటివి, జెమిని, సప్తగిరి, ఎబిఎన్ మొదలైన మీడియాలలో ప్రసారం గావింపబడ్డాయి.

ప్రస్తుతం నాయొక్క నఖచిత్రాలు కౌముదిలో సిరీస్‌గా వస్తున్నాయి. అలాగే హాస్యానందం, విపుల, గో తెలుగు.కామ్ లలో నా కార్టూన్స్ పబ్లిష్ అవుతున్నాయి.

నా కవితలు, బాలగేయాలు, ఆంధ్రజ్యోతి, ఈనాడు, ఉపాధ్యాయ వార్త, భక్తి సమాచారం, బాలబాట మొదలైన పత్రికలలో ప్రచురింపబడ్డాయి.

నా యొక్క నఖచిత్రాలను పార్వతీపురం స్నేహ కళాసాహితివారు 'నఖచిత్ర రేఖ' పేరుతో ఒక పుస్తకాన్ని ప్రింటు చేయించారు.



హైదరాబాద్, సాలర్‌జంగ్ మూజియంలో పి.పి.నాయుడుగారి నఖ చిత్రాల ప్రదర్శన

**మీ మధుర జ్ఞాపకాలు కొన్ని చెప్పండి!**

నాటి ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధిగారు కరువు ప్రాంత పర్యటనలో భాగంగా 'నాగురు' గ్రామం వచ్చేటప్పుడు ఆ కొద్ది సమయంలోనే తన ప్రొఫైల్‌ను గోటితో గీసి బహూకరించగా చూసి ఎంతో ఆనందించి, ప్రక్కనున్న సోనియా గాంధీగారికి కూడా చూపించి ప్రశంసించారు. ఢిల్లీ వెళ్లిన వెంటనే ఒక ప్రశంసాపత్రాన్ని పోస్టు ద్వారా అందజేసారు. అది ఒక మరువరాని, ఆనందకరమైన అనుభూతి.

హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రముఖ నర్తకి శ్రీమతి శోభానాయుడు కూచిపూడి నృత్యం చూడడానికి వచ్చిన శ్రీ అక్కినేని గారు, శ్రీ సి.నారాయణరెడ్డి గార్ల ప్రొఫైల్స్ నఖచిత్రాలుగా గీసి ఇవ్వటం జరిగింది. వారిచే ప్రశంసలు పొందే భాగ్యం కల్గింది. ఆ సందర్భంలోనే నా గోళ్ళను చూసి సి.నా.రె.గారు **'నఖే నఖే సరస్వతి'** అని ఆశీర్వదించారు.

విజయనగరం సంస్కృత కళాశాల నాటి ప్రిన్సిపాల్ మధుర వాచస్పతి శ్రీ మానాప్రగడ శేషసాయిగారు- నీవు 'గోరంత పనిచేసి కొండంత కీర్తి' గడించగలవని ఆశీస్సులందించారు.

వివిధ ముఖ్యమంత్రులు-శ్రీ ఎన్.టి. ఆర్, శ్రీ వైఎస్ఆర్, శ్రీ చంద్రబాబు నాయుడు, శ్రీమర్రి చెన్నారెడ్డి మొదలైన వారితో బాటు కళాకారులు ఎందరో గొప్పవారి ప్రొఫైల్స్ గీసి ఆశీస్సులందుకున్న భాగ్యం కల్గింది.

నాటి అమెరికా ప్రధాని శ్రీ బిల్‌క్లింటన్ వాటికన్ సిటీ పోప్ జాన్‌పాల్2 గార్ల నుంచి ప్రశంసాపత్రాలు పొందటం జరిగింది.

**అవార్డులు, రివార్డుల గురించి...**

✦ పార్వతీపురం శారదా కళాస్రవంతి వారు 1985లో 'చిత్ర, నఖచిత్రకళా విశారద' బిరుదు ప్రదానం చేసారు.

✦ శ్రీ రాజీవ్‌గాంధీ ఎక్స్‌లెన్సీ అవార్డు (1987)

✦ నాటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి ఆర్ గారిచే తెలుగు యూనివర్సిటీ ఉగాది పురస్కారం (1989)

నాటి ముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి గారిచే ఉత్తమ రాష్ట్ర ఉపాధ్యాయ అవార్డు (1990)


ఢిల్లీ తెలుగు అకాడమీ అవార్డు (1994)


రాష్ట్రపతి శ్రీ శంకర్ దయాళ్ శర్మ గారిచే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు (1996)


వివిధచోట్ల శతాధికంగా సత్కార, సన్మానాలు పొందే భాగ్యం కల్గింది.



# మాటల్లేవ్! నవ్వులే!!



1
షేర్ మార్కెట్ కి
దారి →
2
షేర్ మార్కెట్ కి
దారి →
భగవాన్


మండుతున్న ఎండలు
మండుతున్న నిత్యావసరాల ధరలు
డి. శంకర్


పెండేల


Vanaja


TIGER CAGE


కిరాణా & జనరల్ స్టోర్స్
గమనిక
బి.పి, గుండె పోటు ఉన్నవారు దయచేసి ధరలు అడగవద్దు...
ప్రా॥ బాలకృష్ణ


MINING




**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డా బ్రహ్మచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి ఈమెయిల్ పంపిస్తాడు. అమ్మాయిని వెతికే పనిలో ఉంటాడు చందు. మెక్సికన్ కిడ్నాపర్ ఓలేకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం అయిపోయాక సౌమ్యను కిడ్నాప్ చేసి, ఒక గదిలో బంధిస్తాడు ఓలే!.... సౌమ్య ఓలేని నానా విధాలుగా ఇబ్బంది పెడుతుంటుంది. ఆమె పెట్టే ఇబ్బందులు భరించలేక ఆమెని విడుదల చేస్తాడు ఓలె. ఇందు నాన్న తెలంగాణ అబ్బాయికే యిచ్చి ఇందు పెళ్ళి చేయాలనుకుంటుంటాడు. ఆంధ్ర కుర్రాడు చందుని ఇష్ట పడుతుంది ఇందు. అయితే ఇందు నాన్న తెలంగాణ అబ్బాయికే ఇందునిచ్చి పెళ్ళి చేయాలనుకునేందుకు కారణం వంద సంవత్సరాల గతంలోకి వెళ్ళాల్సిందే... అలా వెళ్ళాక... సుబ్బారావు. అప్పన్నలు పోలీస్ ట్రైనింగ్ కోసం హైదరాబాద్ వెళతారు. ఖాళీ టైంలో ఒక గుర్రపు బండిని మాట్లాడి సిటీ చూడ్డానికి బయలుదేరుతారు...

**ప్రస్తుతం...**

**"ఆ అట్లాస్ సైకిల్ గాడు, సైకిల్ పార్క్ చేసి వస్తున్నాడు." చెప్పాడు అప్పన్న గుసగసగా.**

**"రానివ్వండి! చూసుకుందాం!" అన్నాడు సుబ్బారావు.**

**వీళ్ళిద్దరూ చార్మినార్ పైకి ఎక్కి, హైదరాబాద్‌ను చూడసాగారు.**

**ఓ వైపు దూరానా గోల్కొండ కోట కనిపిస్తోంది. మరో వైపు, పాత బస్తీ ఇళ్ళు, ఇంకో వైపు పురనాపూల్, నయాపూల్ వంతెనలు, ఎటు చూసినా పచ్చని తోటలు. తోటల మధ్యలో ఇళ్ళు.**

**సైకిల్ పార్క్ చేసి ఆ పొట్టి వ్యక్తి, వీరు మాట్లాడుకుంటే వినిపించేంత దగ్గరలో నిలబడి, అటు వైపు తిరిగి నగరాన్ని చూస్తున్నట్లు నటిస్తున్నాడు.**

అప్పన్న, సుబ్బరావు కోడ్ భాషలో మాట్లాడారు.

"ఈ రోజు సరదాగా... మూసీ నదిలో రెండు చేపలు పడదామా?"

"వద్దు!మనకు గోదావరి నది లోతు తెలుసు, బంగాళాఖాతంలో చేపలు ఎలా పట్టాలో తెలుసు. మూసీ నది లోతు తెలియదు కదా. అదే గోదావరి అయ్యుంటేనా..రెండు చేపలేం ఖర్మ... ఎర్రటి ఎండ్రకాయలు కూడా పట్టేవాళ్ళం." అన్నాడు సుబ్బారావు.

"మరి? ఊరుకుందామా?"

"ఔను!... ఇప్పుడు మూసీనది గురించి ఆలో

చించకు... అవసరం అనుకుంటే, తర్వాత చూద్దాం!" అన్నాడు సుబ్బారావు.

కోడ్ భాషకు దాని అర్థం ఇది.

"వీడి వీపు మీద రెండు గారెలు వడ్డిద్దామా?" అన్నాడు అప్పన్న.

"వద్దు. మన ప్రాంతం కాదు కదా! కాస్త జాగ్రత్తగా ఉండాలి. మన ప్రాంతం ఐతే...ఒక్క గారేలే ఏం ఖర్మ, అనకాపల్లి బెల్లం వేసి మరీ బూరెలు కూడా చెంపల మీద వడ్డించేవాళ్ళం." అన్నాడు సుబ్బారావు.

"మరి? వీడిని ఇలాగే వదిలేద్దామా?" అన్నాడు అప్పన్న.

"మనకు హాని చేయడం లేదు కదా! వాడిని పట్టించుకోవద్దు, వాడు ఎవడో ఏంటో కనుక్కుని ఆ తర్వాత ఆలోచిద్దాం!" అన్నాడు సుబ్బారావు.

ఐతే వీళ్ళు ఎటు కదిలితే అటు వైపు కదులుతూ, వాళ్లనే అనుసరిస్తున్నాడు ఆ పొట్టివ్యక్తి.

ఈ లోపు అక్కడికి ఒక గైడ్ వచ్చాడు.

పొడవాటి గడ్డం... ముస్లీంలు ధరించే జుబ్బా, క్యాప్ ధరించి ఉన్నాడు.

"షాబ్, మై గైడ్ హూఁ! మేరా నాం అహ్మద్!" అన్నాడు.


"ఎంత తీసుకుంటారు?" అడిగాడు సుబ్బారావు.

"ఓ! ఆంధ్రా నుండి వచ్చినారా షాబ్! ఇక్కడ తెలుగు మాట్లాడే గైడ్లు తక్కువ షాబ్! నేను తెలుగు మాట్లాడతా షాబ్... నేను నాలుగు అణాలు తీసుకుంటాను షాబ్!" అన్నాడు అహ్మద్.

"సరే, చెప్పండి!" అన్నాడు సుబ్బారావు.

అహ్మద్ పనే అది కాబట్టి, గడగడ మంచి నీళ్ళు తాగినంత సులభంగా చార్మినార్ చరిత్ర చెప్పేసాడు. అంతేకాదు, చార్మినార్ నుండి, నిజాం రాజు బంగళాలు కూడా చూపించాడు.






“నిజాం రాజు కూడా మధ్య మధ్యలో చార్మినార్ సందర్శిస్తుంటారా?” అడిగాడు సుబ్బారావు.

“లేదు షాబ్! ఎవరైన గెస్టులు వస్తే... వాళ్ళతో పాటు వస్తారు ఆ దినం!... వేరే విజిటర్స్‌కు పర్మిషన్ ఇవ్వరు షాబ్! నిన్ననే సమర్ఖండ్ నుంచి వాళ్ళ బంధువులు వచ్చింద్రు షాబ్. నిన్న జుమ్మా కదా షాబ్. ఈడనే మక్క మస్జీద్‌ల నమాజ్ చేసి, చార్మినార్ సూషి పోయింద్రు. చౌమహల్ల ప్యాలెస్ ల ఇయాల రాత్రి పెద్ద దావత్ ఉండాది షాబ్!”

అప్పన్న సగం అర్థం అయ్యి, సగం అర్థం కానట్లు సుబ్బారావు వంక చూసాడు.

“నిజాం రాజు బంధువులు ఉజ్బెకిస్తాన్ దేశంలోని, సమర్ఖండ్ అనే పట్టణం నుంచి, విజిటింగ్ కోసం వచ్చారట. నిన్న శుక్రవారం కదా! ఆ బంధువులతో కల్సి, నిజాం ప్రభువు ఇక్కడే దగ్గరలో ఉన్న మక్క మసీద్‌లో నమాజ్ చేసుకొని,చార్మినార్ చూసి వెళ్లారు. ఈ రోజు రాత్రి, చౌమహల్ల భవనంలో భారీ విందు భోజనం కూడా ఉందట.”

ఈ లోపు, పొట్టి వ్యక్తి వీళ్ళకు మరి కాస్తా దగ్గరగా వచ్చాడు.

“ఇంకా ఏమైన తెలుస్కోవాలి అంటే అడ గండి షాబ్!” అన్నాడు అహ్మద్.

సుబ్బారావు ఏమీ లేదనట్టు, అప్పన్న వంక చూసాడు.

“ఇక్కడి నుండి, మనం ఎవరినైనా కిందికి తోస్తే, వాళ్ళు చచ్చిపోతారా?” అడిగాడు అప్పన్న.

ఈ ప్రశ్న కు అహ్మద్ కాస్త ఖంగు తిన్నాడు.

వీరిని అనుసరిస్తున్న పొట్టివ్యక్తి, భయం భయంగా వీళ్లకు కాస్త దూరం జరిగాడు.

“4 అడుగుల 9 అంగుళం ఉన్న వ్యక్తులు, ఇక్కడి నుండి పడిపోతే...ముందు తలకాయ పగులుతుందా?... లేకపోతే కాళ్లు చేతులు విరుగుతాయా?” అడిగాడు అప్పన్న.

వీళ్ళను అనుసరిస్తున్న పొట్టి వ్యక్తి ఎత్తు అది.

పొట్టి వ్యక్తి భయంభయంగా, ఏదో పని ఉన్నట్టు మరి కాస్త దూరం జరిగాడు.

అప్పన్న నవ్వి–“సరదాగా అడిగానయ్య!” అన్నాడు.

అహ్మద్ కాస్త ఊపిరి పీల్చుకొని– “ఎవ్వరైనా సరే సచ్చిపోతరు షాబ్! కొంతమంది ఆత్మ హత్య చేసుకోవడానికి చార్మినార్ మీది నుండి కిందకు దుముకుతరు షాబ్! అందుకే ఎప్పుడు ఇక్కడ పోలీసోల్లు ఉంటరు!” అన్నాడు అహ్మద్.


“నవాబుల విందు భోజనానికి ఎప్పుడైనా వెళ్లావా?... ఎలా ఉంటుంది?” అడిగాడు అప్పన్న.

“లేదు షాబ్! మన లాంటి సామాన్యులు ఆడికి పోలేరు షాబ్! షానా కష్టం...దావత్‌ల ఫుల్ చికన్ బిర్యానీ, మటన్ బిర్యానీ, రెండు వందల ఏళ్ల క్రితం వైన్ ఇంకా షానా ఉంటా యంట షాబ్! ప్యాలెస్‌ల గానా బజానా ఉంట దంట షాబ్. వాల్లు వీల్లు చెప్తుంటే విన్నాను షాబ్.”

“మా భీమవరం రాజులు ఐతే, సంక్రాంతికి

**వన్'వేలు**

“మాంగల్యం తంతునానేనా...
చదివిన పంతులుగారు-
“ఆ ఇక మీరు భార్యాభర్తలు
అయ్యారు. మీ మీ ఫేస్‌బుక్ లో
స్టేటస్ మార్చుకోండి.”



పదిరోజుల పాటు వాళ్ళ భవనాలలో సామాన్యులను కూడా పిలిచి భోజనాలు పెడతారు. విజయదశమి ఆయుధపూజకు సామాన్యులను కూడా భవంతులలోకి అనుమతిస్తారు. కార్తీక మాసం వన భోజనాలకు, వాళ్ళ తోటలలోకి సామాన్యులను కూడా పిలిచి భోజనాలు పెడతారు!"అన్నాడు సుబ్బారావు.

అది విని... అహ్మద్ కాస్త ఇబ్బందిగా కదిలాడు.

"అచ్చా! ఠీక్ హై షాబ్, మై చల్తా!" అన్నాడు అహ్మద్.

సుబ్బారావు నాలుగణాలు తీసి అహ్మద్ కు ఇచ్చాడు.

ఇద్దరు, చార్మినార్ మెట్లు దిగి, కిందికి వచ్చి, గాజులమ్మే సన్నని గల్లీలలోకి వెళ్ళారు.

పొట్టి వ్యక్తి వారిని అనుసరించాడు.

కాసేపు వారివారి భార్యలు, తల్లులు, చెల్లెళ్ల కోసం రకరకాల గాజులు బేరం చేసి కొన్నారు.


ఆ తర్వాత, ఓ లస్సీ షాప్‌లో నిలబడి లస్సీ తాగుతుంటే, దాన్ని ఆనుకొని ఉన్న ముత్యాల దుకాణం నుండి ఇద్దరు వ్యాపారులు ఉర్దూలో మాట్లాడుకుంటుంటే... సుబ్బారావు చెవిలో పడింది.

సుబ్బారావు చెవులు రిక్కించి విన్నాడు.

ఆ తర్వాత మరికొన్ని షాపులు తిరిగారు.

ముందు దుకాణాలు...దుకాణం వెనక ఇల్లు... ఇలా ఉంది అక్కడి ఇళ్ల వరస.

ఆ తర్వాత చార్మినార్ దగ్గరికొచ్చి, బాషాను




కలిసి అతని బండి ఎక్కారు.

గుర్రపు బండి, గోల్కొండ వైపు కదిలింది.

ఆ వెనకే, పొట్టి వ్యక్తి అట్లాస్ సైకిల్ కూడా!

సుబ్బారావు, నెమ్మదిగా ఇంగ్లీష్‌లో అప్పన్నకు చెప్పాడు.

"ఆ లస్సీ షాపులో ఉన్నప్పుడు, పక్కనున్న ముత్యాల దుకాణం నుండి, ఉర్దూలో ఇద్దరు మాట్లాడుకుంటుంటే విన్నాను. ఈ రోజు రాత్రి విందుభోజనం ఉంది అని గైడ్ చెప్పాడు కదా. రాజు బంధువులలో ఒకామె మెడలో హారం ఉందట. అందులో 56 వజ్రాలు ఉన్నాయట. షాజహాన్ కాలంలో, ఉత్తరప్రదేశ్‌లోని ఓ కోటను స్వాధీనం చేసుకున్నప్పుడు... అక్కడి ఖజానాలో, ఆ కోట రాణిగారి నగలలో ఒక నగ అట అది. ఔరంగజేబ్ కాలంలో, నమ్మకస్థుడైన సైన్యాధ్యక్షుడు కమరుద్దీన్‌కు బహుమానంగా ఇచ్చిన సంపదలో... అది కూడా ఉందట!" అన్నాడు సుబ్బారావు.

"ఉజ్బెకిస్తాన్‌లో ఉన్న, ఆమె దగ్గరికి ఆ నగ ఎలా వచ్చింది?" ఇంగ్లీష్‌లోనే అడిగాడు అప్పన్న.

"దిగాక చెప్తాను!... అసలు విషయం ఏంటంటే... ఆ నగను దొంగతనం చేయడానికి ఏదో గ్రూప్ ప్రయత్నం చేస్తోందట."


"ఓహ్..." అన్నాడు అప్పన్న.

గుర్రపు బగ్గీ వేగంగా గోల్కొండ వైపు దౌడ్ తీస్తోంది.

పొట్టి వ్యక్తి, మరింత వేగంగా అట్లాస్ సైకిల్ ను తొక్కసాగాడు.


కాలం, వేగంగా పరుగెత్తుతోంది.

**ఆ తర్వాత.....**




## వన్'వేలు


పాత సామెత:
వివాహాత్ విద్యానాశయ....
కొత్త సామెత:
ఫేస్బుక్కుహు కాలనాశయః!





Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P


విభిన్నమైన ప్రచురణలు! విజ్ఞానానికి ప్రతీకలు!!


# అక్షజ్ఞ పబ్లికేషన్స్ ప్రచురణలు






















- చేత వెన్న ముద్ద
- శ్రీరాముని దయచేతను
- జానకి రాముల జీవనయానం
- తెలుగు కార్టూనిస్టుల రూపురేఖలు
- మా బ్నిం
- బ్నిం బ్యాలేలు
- మరపురాని మాణిక్యాలు
- జడ పద్యాలు
- స్ఫూర్తి పథం
- సాధన పథం
- ప్రదక్షిణం
- బాపు బొమ్మల మహాప్రస్థానం
- కవిత ఓ కవిత
- బుడుగ్గాయ్
- నామ రామాయణం
- రమణీయ శ్రీ భాగవతం
- నాట్య రేఖలు (english)
- మనోగతం
- గేయ రామాయణం

**AKSHAGNA PUBLICATIONS**

www.akshagna.com;
email: akshagna.kruthi@gmail.com
facebook.com / akshagna;
ph: 8341450673, 8712729057

Hasyanandam July 2022. RNI No. APTEL 08387/01/1/2003-TC

చవకబారు వస్తువులు విలువైనవి కావు...
విలువైన వస్తువులు చవకగా ఉండవు!!

Jaquar

**Sambamurty Enterprises**
12-10-04, Convent Street, Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548